RNI TELTEL/2024/89620

నేటి
# శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 296, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శుక్రవారం - 30 - జనవరి - 2026 , వెల రూ.5/-



# వైభవంగా మేడారం మహా జాతర..

## భారీ సంఖ్యలో పోటెత్తిన భక్తులు

మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర రెండో రోజు వైభవంగా జరుగుతోంది. ఇప్పటికే భక్తుల జయజయధ్వానాల నడుమ సారలమ్మ పగిడిద్దరాజు, గోవిందరాజులు గద్దెలపైకి విచ్చేశారు. జాతర సందర్భంగా మేడారం భక్తులతో కిటకిటలాడుతోంది. జంపన్నవాగు పరిసరాలు జనసంద్రంగా మారాయి. మిగతా..2లో

- దారిపొడవునా భక్తుల పొర్లుదండాలు..శివసత్తుల పూనకాలు
- జయజయధ్వానాలతో ఉప్పొంగిన భక్తిపారవశ్యం
- సారలమ్మతో పాటు గద్దెలకు చేరిన పగిడిద్దరాజు, గోవిందరాజు

# ఆత్మవిశ్వాస భారత్‌కు ఈయూ ఒప్పందం నిదర్శనం

- ★ భారత్-ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు
- ★ నాణ్యతతో యూరప్ మార్కెట్లను గెలుచుకోవాలని తయారీదారులకు సూచన
- ★ 'వికసిత్ భారత్ 2047' సాధన దిశగా ప్రభుత్వం ముందుకు వెళ్తోందని స్పష్టీకరణ
- ★ తొమ్మిదోసారి బడ్జెట్ ప్రవేశపెట్టడంపై నిర్మలా సీతారామన్‌ను అభినందించిన మోదీ



ఢిల్లీ: బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడారు. భారత్-యూరోపియన్ యూనియన్ మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం , "ఆశావహ, ఆత్మవిశ్వాస, మిగతా..2లో




## మౌలిక సదుపాయాల్లో దూసుకెళుతున్న భారత్.. ఆర్థిక సర్వే 2026లో కీలక విషయాలు

మౌలిక రంగంలో భారత్ దూకుడును వెల్లడించిన ఆర్థిక సర్వే 2025-26

పదేళ్లలో మూడు రెట్లు పెరిగిన పునరుత్పాదక ఇంధన సామర్థ్యం

2014 నుంచి రెట్టింపునకు పైగా పెరిగిన విమానాశ్రయాల సంఖ్య

## రాహుల్ గాంధీ, ఖర్గేలతో సమావేశమైన శశిథరూర్

కొంత కాలంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉంటున్న థరూర్




ఈ ఉదయం రాహుల్, ఖర్గేలతో థరూర్ భేటీ

అరగంట పాటు కొనసాగిన సమావేశం

# ఆర్థిక

- ఏపీలో ఏటా
  - ద్రవ్యోల్బణం తగ్గుతూ వస్తోంది
- తెలంగాణలో సాగు యోగ్య భూ విస్తీర్ణం పెరిగినట్లు ఆర్థిక సర్వే
- ఏపీలో ద్రవ్యోల్బణం 2022-23లో 7.57 శాతం ఉంటే.. 2025-26 నాటికి 1.39 శాతానికి తగ్గిందని ఆర్థిక సర్వే




ఢిల్లీ: పార్లమెంట్‌లో కేంద్రం ప్రవేశపెట్టిన ఆర్థికసర్వేలో తెలుగు రాష్ట్రాల్లోని అభివృద్ధి అంశాలను ప్రస్తావించారు. ఏపీ, తెలంగాణకు చెందిన పలు విషయాలను పేర్కొంది. ఏపీలో ఏటా ద్రవ్యోల్బణం తగ్గుతూ వస్తోందని తెలిపింది. మిగతా..2లో



## కొలంబియాలో ఘోర విమాన ప్రమాదం.. ప్రముఖ నేత సహా 15 మంది మృతి

మృతుల్లో ప్రముఖ మానవ హక్కుల నేత డియోజెనెస్ క్వింటెరో

టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలకే ఎయిర్ కంట్రోల్‌తో సంబంధాలు కట్

ప్రమాదంలో ఎవరూ బతకలేదని అధికారికంగా ప్రకటన

ఢిల్లీ: కొలంబియాలో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. దేశ ఈశాన్య ప్రాంతంలోని నార్టే డి సెంటాండర్ ప్రావిన్స్‌లో ప్రభుత్వ రంగ విమానయాన సంస్థ సటెనాకు చెందిన ఒక చిన్న విమానం బుధవారం కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో విమానంలో ప్రయాణిస్తున్న ఇద్దరు సిబ్బంది, 13 మంది ప్రయాణికులతో సహా మొత్తం 15 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ప్రముఖ మిగతా..2లో

# కేసీఆర్‌ను టచ్ చేస్తే తెలంగాణ ఆత్మగౌరవాన్ని టచ్ చేసినట్టే

- సిట్ నోటీసులపై హరీశ్ రావు ఫైర్
- ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్ కు సిట్ నోటీసులు
- సిట్ నోటీసులు రాజకీయ కక్ష సాధింపు చర్యేనని హరీశ్ రావు ఆగ్రహం
- సింగరేణి కుంభకోణం నుంచి దృష్టి మరల్చేందుకే ప్రభుత్వ కుట్ర అని విమర్శలు



హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను టచ్ చేయడం అంటే తెలంగాణ ఆత్మగౌరవాన్ని టచ్ చేయడమేనని మాజీ మంత్రి, బీఆర్ఎస్ మిగతా..2లో

## యూజీసీ 2026 నిబంధనలపై సుప్రీంకోర్టు స్టే

యూజీసీ 2026 సమానత్వ నిబంధనలను నిలిపివేసిన సుప్రీంకోర్టు




తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు 2012 నిబంధనలే అమల్లో ఉంటాయని ఆదేశం

జనరల్ కేటగిరీకి అన్యాయం చేసేలా ఉన్నాయని దాఖలైన పిటిషన్లపై విచారణ

# హైదరాబాద్‌లో హైడ్రా కొరడా

జూబ్లీహిల్స్ 'నీరూస్'కు తాళాలు

అగ్నిమాపక నిబంధనలపై ఉక్కుపాదం మోపుతున్న హైడ్రా

జూబ్లీహిల్స్‌లోని ప్రముఖ నీరూస్ షోరూంను సీజ్ చేసిన అధికారులు

నాంపల్లిలో మరో ఫర్నిచర్ షోరూంకు కూడా తాళం



నాంపల్లి దుర్ఘటన తర్వాత తనిఖీలు ముమ్మరం

ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయాలని ప్రజలకు కమిషనర్ విజ్ఞప్తి

హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో అగ్నిమాపక భద్రతా నిబంధనల ఉల్లంఘనలపై హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) ఉక్కుపాదం మోపింది. ఇటీవల నాంపల్లిలో జరిగిన ఘోర అగ్నిప్రమాదం నేపథ్యంలో తనిఖీలు ముమ్మరం చేసిన అధికారులు.. మిగతా..2లో

# అమ్మ పుట్టినరోజునాడు రెండు జిరాఫీలను దత్తత తీసుకున్నా

## జంతు సంరక్షణకు కార్పొరేట్ సంస్థలు ముందుకు రావాలి

విశాఖపట్నం: ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాలను ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సందర్శించారు. తన తల్లి అంజనా దేవి జన్మదినం సందర్భంగా జూపార్క్‌లోని రెండు జిరాఫీలను ఏడాదిపాటు దత్తత తీసుకుంటున్నట్లు పవన్ ప్రకటించారు. రెండు జిరాఫీలకు ఏడాదిపాటు అయ్యే



ఖర్చు మొత్తం భరించనున్నట్లు తెలిపారు. జంతు సంరక్షణకు కార్పొరేట్ సంస్థలు ముందుకు రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. జూ పార్కులో నూతనంగా నిర్మించిన ఎలుగుబంట్ల ఎన్‌క్లోజర్‌ను పవన్ ప్రారంభించారు. జూపార్కులోని నీటి ఏనుగులు, నల్ల ఎలుగుబంట్లు, పులులు, సింహాల ఎన్‌క్లోజర్ల



వద్దకు వెళ్లి వాటికి ఆహారం అందించారు. వాటి పేర్లను జూ క్యురేటర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఏనుగులు, జిరాఫీల శాలలను పరిశీలించారు. కంబాలకొండ ఎకో పార్కులో నగరవనాన్ని ప్రారంభించారు. ఎకో పార్కులోని చెక్క వంతెనపై వాక్ చేశారు. అక్కడ పెరుగుతున్న మొక్కల వివరాలను అధికారులను అడిగి పవన్ కల్యాణ్ తెలుసుకున్నారు.




## కేసీఆర్ కు నోటీసులు అందించిన సిట్..

### నేడు విచారణ

- నంది నగర్ లోని నివాసంలో నోటీసులు అందించిన సిట్
- విచారణకు పీఎస్ కు రావాల్సిన అవసరం లేదన్న సిట్ అధికారులు
- ప్లేస్ చెబితే తామే అక్కడకు వస్తామని వెల్లడి

## యూజీసీ 2026 నిబంధనలపై సుప్రీంకోర్టు స్టే

ఢిల్లీ: ఉన్నత విద్యా సంస్థల్లో సమానత్వ ప్రోత్సాహం కోసం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) తీసుకొచ్చిన 2026 నిబంధనల అమలుపై సుప్రీంకోర్టు ఇవాళ మధ్యంతర స్టే విధించింది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంత వరకు 2012 నాటి పాత నిబంధనలే అమల్లో ఉంటాయని స్పష్టం చేసింది. ఈ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వానికి, యూజీసీకి నోటీసులు జారీ చేసింది. యూజీసీ కొత్త నిబంధనలు జనరల్ కేటగిరీ విద్యార్థుల పట్ల వివక్ష చూపించేలా ఉన్నాయని, వారికి ఫిర్యాదు చేసే యంత్రాంగాన్ని నిరాకరిస్తున్నాయని ఆరోపిస్తూ పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై విచారణ చేపట్టిన సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జాయ్ మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఈ ఉత్తర్వులు జారీ చేసింది. "మేము జోక్యం చేసుకోకపోతే, ఇది ప్రమాదకరమైన ప్రభావాన్ని చూపుతుంది. సమాజాన్ని విభజిస్తుంది, తీవ్ర పరిణామాలకు దారితీస్తుంది" అని ధర్మాసనం ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేసింది. కొత్త నిబంధనల ప్రకారం 'కుల ఆధారిత వివక్ష' అనే పదాన్ని కేవలం ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకే పరిమితం చేశారని పిటిషనర్లు ఆరోపించారు. దీనివల్ల జనరల్ కేటగిరీకి చెందిన వారికి ఎలాంటి వివక్ష ఎదురైనా ఫిర్యాదు చేసే అవకాశం లేకుండా పోతుందని, ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 15(1), 21లను ఉల్లంఘించడమేనని వాదించారు. పిటిషనర్ల వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం, 'సంపూర్ణ న్యాయం' కోసం రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద తమకున్న ప్రత్యేక అధికారాలను ఉపయోగించి ఈ నిబంధనలను నిలిపివేస్తున్నట్లు తెలిపింది. అనంతరం తదుపరి విచారణను మార్చి 19వ తేదీకి వాయిదా వేసింది.

## రాహుల్ గాంధీ, ఖర్గేలతో సమావేశమైన శశిథరూర్

ఢిల్లీ: కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల్లో ఆ పార్టీ సీనియర్ నేత, ఎంపీ శశిథరూర్ అంటీముట్టనట్టు వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ అనంతరం ప్రధాని మోదీని ప్రశంసిస్తూ శశిథరూర్ పలుమార్లు స్పందించారు. దీంతో, కాంగ్రెస్ తో ఆయన సంబంధాలు మరింత బలహీనపడ్డాయి. ఆయన బీజేపీలో చేరబోతున్నారనే ప్రచారం కూడా ఇటీవలి కాలంలో ఎక్కువైంది. మరోవైపు పార్టీ కీలక సమావేశాలకు కూడా థరూర్ వరుసగా గైర్హాజరు అవుతుండటంతో... ఈ ప్రచారానికి రెక్కలొచ్చినట్టయింది. ఈ క్రమంలో ఆసక్తకర పరిణామం చోటుచేసుకుంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేలతో శశిథరూర్ భేటీ అయ్యారు. పార్లమెంటు ప్రాంగణంలో దాదాపు 30 నిమిషాల పాటు వీరి సమావేశం కొనసాగింది. డ్యామేజ్ కంట్రోల్ లో భాగంగా ఈ సమావేశం జరిగినట్టు తెలుస్తోంది. తనవైపు నుంచి వివరణ ఇచ్చేందుకు కాంగ్రెస్ హైకమాండ్ తో సమావేశానికి థరూర్ సమయం కోరినట్టు చెబుతున్నారు. ఈ క్రమంలోనే వీరి సమావేశం చోటుచేసుకుంది.

### మౌలిక సదుపాయాల్లో దూసుకెళుతున్న భారత్..
## ఆర్థిక సర్వే 2026లో కీలక విషయాలు

ఢిల్లీ: భారతదేశ వృద్ధి వ్యూహంలో మౌలిక సదుపాయాల రంగం కేంద్ర స్థానంలో ఉందని, ఈ రంగంలో ప్రభుత్వ మూలధన వ్యయం స్థిరంగా పెరుగుతోందని ఆర్థిక సర్వే 2025-26 స్పష్టం చేసింది. ఇవాళ విడుదల చేసిన ఈ సర్వే ప్రకారం, ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించడంలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామి దేశాల్లో ఒకటిగా నిలిచింది. తక్కువ, మధ్య ఆదాయ ఆర్థిక వ్యవస్థలలో మౌలిక సదుపాయాల కల్పనలో ప్రైవేట్ పెట్టుబడుల విషయంలో ప్రపంచ బ్యాంకు ర్యాంకింగ్స్‌లో భారత్ టాప్-5 దేశాల్లో ఒకటిగా నిలిచింది. పీఎం గతిశక్తి, జాతీయ లాజిస్టిక్స్ పాలసీ వంటివి ఈ వృద్ధికి దోహదపడ్డాయని సర్వే పేర్కొంది. దీనివల్ల లావాదేవీల ఖర్చులు, ప్రాజెక్టుల అమలులో రిస్కులు తగ్గాయి. ప్రభుత్వ మూలధన వ్యయం ఎఫ్‌వై18లో రూ. 2.63 లక్షల కోట్ల నుంచి ఎఫ్‌వై26 నాటికి రూ. 11.21 లక్షల కోట్లకు, అంటే దాదాపు 4.2 రెట్లు పెరిగింది. జాతీయ రహదారుల నెట్‌వర్క్ 2014లో 91,287 కిలోమీటర్ల నుంచి 2026 డిసెంబర్ నాటికి 1,46,572 కిలోమీటర్లకు విస్తరించింది. విమానయాన రంగంలో విమానాశ్రయాల సంఖ్య 2014లో 74 నుంచి 2025 నాటికి 164కు పెరిగింది. రైల్వే నెట్‌వర్క్‌లో 99.1 శాతం విద్యుదీకరణ పూర్తయింది. 'మారిటైమ్ ఇండియా విజన్' వంటి పథకాలతో భారత పోర్టుల పనితీరు మెరుగుపడి, 7 పోర్టులు ప్రపంచ బ్యాంకు టాప్ 100 జాబితాలో స్థానం దక్కించుకున్నాయి. విద్యుత్ రంగంలోనూ భారీ విస్తరణ జరిగింది. మొత్తం స్థాపిత సామర్థ్యం 509.74 గిగావాట్లకు చేరగా, ఇందులో పునరుత్పాదక ఇంధన వాటా దాదాపు 49.83 శాతంగా ఉంది. గత దశాబ్ద కాలంలో పునరుత్పాదక ఇంధన సామర్థ్యం మూడు రెట్లకు పైగా పెరిగి 253.96 గిగావాట్లకు చేరుకుందని సర్వే తెలిపింది. పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలో మూడో స్థానంలో ఉంది.

## కేసీఆర్ కు నోటీసులు అందించిన సిట్.. నేడు విచారణ

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు పుట్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కు నోటీసులు అందాయి. హైదరాబాద్ లోని నందినగర్ లో ఉన్న కేసీఆర్ నివాసానికి వెళ్లిన సిట్ అధికారులు నోటీసులు అందించారు. నేడు మధ్యాహ్నం 3 గంటలకు విచారణ జరుపుతామని నోటీసుల్లో సిట్ అధికారులు పేర్కొన్నారు. కేసీఆర్ వయసు దృష్ట్యా విచారణ కోసం పోలీస్ స్టేషన్ కు రావాల్సిన అవసరం లేదని సిట్ తెలిపింది. హైదరాబాద్ నగర పరిధిలోని ఏదైనా ప్రాంతం వివరాలను తెలిపితే... అక్కడకే వచ్చి విచారణ జరుపుతామని పేర్కొంది. ఇప్పటికే ఈ కేసులో కేటీఆర్, హరీశ్ రావు, సంతోష్ కుమార్ లను సిట్ విచారించింది. మళ్లీ అవసరమైతే విచారణకు పిలుస్తామని వారికి తెలియజేసింది. ఇప్పుడు గులాబీ బాస్ ను విచారణకు పిలవడంతో ఆ పార్టీలో ఉత్కంఠ నెలకొంది. రాబోయే రోజుల్లో ఈ కేసులో మరెన్ని మలుపులు చోటుచేసుకుంటాయో అనే ఆసక్తి సర్వత్ర నెలకొంది.

### కొలంబియాలో ఘోర విమాన ప్రమాదం..
## ప్రముఖ నేత సహా 15 మంది మృతి

ఢిల్లీ: కొలంబియాలో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. దేశ ఈశాన్య ప్రాంతంలోని నార్టే డి సెంటాండర్ ప్రావిన్స్‌లో ప్రభుత్వ రంగ విమానయాన సంస్థ సటెనాకు చెందిన ఒక చిన్న విమానం బుధవారం కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో విమానంలో ప్రయాణిస్తున్న ఇద్దరు సిబ్బంది, 13 మంది ప్రయాణికులతో సహా మొత్తం 15 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ప్రముఖ రాజకీయ నాయకుడు, మానవ హక్కుల కార్యకర్త డియోజెనెస్ క్వింటెరో కూడా ఉండటంతో దేశవ్యాప్తంగా విషాద ఛాయలు అలుముకున్నాయి. ఎఖ4709 రిజిస్ట్రేషన్ నంబర్ గల ఈ విమానం, స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 11:42 గంటలకు కుకుటా విమానాశ్రయం నుంచి ఒకాన్యాకు బయలుదేరింది. 40 నిమిషాల ఈ ప్రయాణం ప్రారంభమైన కొద్దిసేపటికే ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌తో విమానానికి సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి. అప్రమత్తమైన అధికారులు కురాసికా అనే మారుమూల గ్రామీణ ప్రాంతంలో విమానం కూలిపోయినట్లు గుర్తించారు. వెంటనే రెస్క్యూ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. విమానం ఉన్న ప్రదేశాన్ని గుర్తించిన తర్వాత అందులో ఎవరూ ప్రాణాలతో మిగిలిలేరని అధికారులు ధ్రువీకరించినట్లు కొలంబియా రవాణా మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ విషాద ఘటనపై కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "ఈ మరణాలు నన్ను తీవ్రంగా కలచివేశాయి. వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను" అని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ప్రస్తుతం అధికారులు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

## ఆత్మవిశ్వాస భారత్‌కు ఈయూ ఒప్పందం నిదర్శనం

మొదటి పేజి తరువాయి

"ఆశావహ, ఆత్మవిశ్వాస, ఆత్మనిర్భర్ భారత్" స్ఫూర్తిని ప్రతిబింబిస్తోందని అన్నారు. 21వ శతాబ్దపు ఈ త్రైమాసికంలో భారతదేశం ప్రపంచానికి ఒక ఆశాకిరణంగా, ఆకర్షణ కేంద్రంగా మారిందని పేర్కొన్నారు. దేశ ఆర్థిక, ప్రజాస్వామ్య బలంపై ప్రపంచానికి పెరుగుతున్న విశ్వాసానికి ఇదే నిదర్శనమని తెలిపారు. ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ద్వారా భారతదేశానికి, ముఖ్యంగా యువతకు ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. "భారత్, యూరప్ మధ్య ఈ చారిత్రాత్మక ఒప్పందం కుదిరినప్పుడు మన పారిశ్రామికవేత్తలు, తయారీదారులు కేవలం పన్నుల తగ్గింపు గురించే ఆలోచించకూడదు. ఇది నాణ్యతను చాటుకోవాల్సిన గొప్ప అవకాశం. ఇప్పుడు మార్కెట్ మన కోసం తెరుచుకుంది. అత్యుత్తమ నాణ్యతతో యూరప్‌లోని 27 దేశాల హృదయాలను మనం గెలుచుకోవాలి. ఇది దీర్ఘకాలంలో మనకు ఎంతో మేలు చేస్తుంది" అని ప్రధాని వివరించారు. ఈ ఒప్పందం ద్వారా భారత రైతులు, యువత, సేవల రంగంలోని నిపుణులకు ప్రపంచ మార్కెట్లలో గణనీయమైన అవకాశాలు లభిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

### వికసిత్ భారత్ లక్ష్య సాధనలో బడ్జెట్ సమావేశాలు కీలకం: ప్రధాని

2047 నాటికి 'వికసిత్ భారత్' సాధించాలనే సంకల్పంలో ఈ బడ్జెట్ సమావేశాలు ఒక ముఖ్యమైన అడుగు అని ప్రధాని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం 'రిఫార్మ్ ఎక్స్‌ప్రెస్'పై వేగంగా ముందుకు సాగుతోందని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపుతోందని తెలిపారు. తమ ప్రభుత్వ పనితీరు "సంస్కరణ, పనితీరు, పరివర్తన" అనే సూత్రంపై ఆధారపడి ఉంటుందని స్పష్టం చేశారు. టెక్నాలజీని అందిపుచ్చుకుంటూనే, మానవతా దృక్పథాన్ని విస్మరించబోమని, చిట్టచివరి వ్యక్తి వరకు లబ్ధి చేకూరేలా చూస్తామని హామీ ఇచ్చారు.

### వరుసగా 9వ బడ్జెట్.. నిర్మలా సీతారామన్‌పై మోదీ ప్రశంసలు

అలాగే, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్ ప్రవేశపెట్టడం దేశ పార్లమెంటరీ చరిత్రలో ఒక గర్వకారణమైన క్షణమని అభివర్ణించారు. అంతకుముందు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పార్లమెంటులో చేసిన ప్రసంగం 140 కోట్ల మంది భారతీయుల ఆత్మవిశ్వాసాన్ని, ఆకాంక్షలను ప్రతిబింబించిందని కొనియాడారు. దేశాభివృద్ధిని వేగవంతం చేసేందుకు ఎంపీలందరూ నిర్మాణాత్మక చర్చల్లో పాల్గొనాలని ప్రధాని కోరారు.

### వైభవంగా మేడారం మహా జాతర..
## భారీ సంఖ్యలో పోటెత్తిన భక్తులు

మేడారం: కోట్లాది భక్తుల కొంగుబంగారం.. కోరిన కోర్కెలు తీర్చే వన దేవతలు..సబ్బండ జనాల ఆరాధ్యదైవాలు..సమ్మక్కసారలమ్మల మహాజాతర అంగరంగవైభవంగా ప్రారంభమైంది. అశేష భక్తజన సందోహం నడుమ ములుగు జిల్లా మేడారంలో జయజయధ్వానాల భక్తినినాద హోరులో ఆధ్యాత్మిక ఘనసంరంభం మొదలైంది. సారలమ్మ ఆగమనం క్షణక్షణం అత్యంత ఉద్విగ్నభరితంగా సాగింది. భక్తుల పొర్లుదండాలు..శివసత్తుల పూనకాలు..కొమ్ము, బూర, డోలు వాయిద్యాల మధ్య సారలమ్మ తల్లి గద్దెను చేరడంతో భక్తజనం పులకించిపోయారు. కన్నెపల్లిలోని సారలమ్మ గుడి వద్ద ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం పూజారులు సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుడి నుంచి మొంటె (వెదురు బుట్ట)లో అమ్మవారి ప్రతిరూపమైన పసుపు, కుంకుమలు తీసుకుని మేడారానికి బయలుదేరారు. జంపన్నవాగులో నీటితో కాళ్లు కడుక్కుని అక్కడి నుంచి సమ్మక్క గుడికి చేరుకున్నారు. అప్పటికే అక్కడికి చేరుకున్న పగిడిద్దరాజు, గోవిందరాజులతో కలిసి పూజారులు ముగ్గురి రూపాలను రాత్రి మేడారం గద్దెలపై చేర్చారు. కన్నెపల్లి నుంచి నాలుగు కిలోమీటర్ల దూరంలోని మేడారం గద్దెల వద్దకు సారలమ్మ వస్తున్న వేడుకను చూసేందుకు లక్షలాది మంది భక్తులు పోటీపడ్డారు. కోరిన కోరికలు నెరవేర్చే వనదేవత సారలమ్మ మేడారం గద్దెపై కొలువుదీరారు. పగిడిద్దరాజు, గోవిందరాజులు సారలమ్మతోనే గద్దెలపైకి చేరారు. జాతర తొలిరోజు ఆచారాల ప్రకారం కన్నెపల్లి నుంచి సారలమ్మ దేవత గద్దెపైకి రాకతో మహాజాతర అంకురార్పణ జరిగింది.

ఆచారాల నడుమ ఆగమనం.. ఎదురేగిన భక్తజనం..

ఆదివాసీ ఆచార సంప్రదాయాల ప్రకారం సారలమ్మ యేతెంచగా... అడుగడుగునా అశేషంగా తరలివచ్చిన భక్తజనం ఎదురేగారు. బుధవారం ఉదయం 11:00 నుంచి 12:00 గంటల మధ్య సమ్మక్క, సారలమ్మ పూజారులు గద్దెల వద్దకు చేరుకుని పుట్టమన్నుతో గద్దెలను అలికి శుద్ధి చేశారు. గొట్టు గోత్రాల ప్రకారం, ఆదివాసీ సంప్రదాయ పద్ధతుల్లో పీఠ ముగ్గులు వేసి అమ్మవార్లకు పసుపు, కుంకుమ, చీర సారెలను సమర్పించి ధూపదీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం 5.45 గంటల సమయంలో సోలం వెంకటేశ్వర్లు పట్టిన హనుమాన్ జెండా నీడలో కన్నెపల్లి వెన్నెలమ్మగా పేరున్న సారలమ్మ మేడారంలోని సమ్మక్క గుడికి బయలుదేరారు. అప్పటికే అక్కడికి చేరుకున్న గోవిందరాజు, పగిడిద్దరాజులు సారలమ్మతో కలిసి గుడికి వెళ్లారు. సారలమ్మ పూజారులు గుడిలో సారలమ్మ పీఠం పసుపు కుంకుమలతో అలంకరించి పూజలు నిర్వహించారు. సమ్మక్క పూజారులు కూడా కట్టడి పూజలు చేశారు. అనంతరం మాఘ శుద్ధ పౌర్ణమి వెన్నెలలో సమ్మక్క అమ్మవారు, పగిడిద్దరాజులకు ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం కల్యాణ మహోత్సవం నిర్వహించారు. తదనంతరం తల్లి అనుమతి తీసుకున్న సారలమ్మతో పాటు గద్దెలకు చేరిన గోవిందరాజు, పగిడిద్దరాజులను పూజారులు గద్దెలపై ప్రతిష్టించారు. ఈ సమయంలో దేవాదాయశాఖ అధికారులు పూజా కార్యక్రమాల సమయంలో విద్యుత్ దీపాలను ఆర్పివేయడంతో పూజారులు పూజా, ప్రతిష్ట క్రతువును పూర్తి చేశారు.

వరంబట్టిన మహిళలు..

కన్నెపల్లి నుంచి హనుమంతుడి రక్షా కవచం (నీడ)లో సారలమ్మ దేవత బయలుదేరి, రాత్రి మేడారం గద్దెలకు చేరుకున్నారు. కాగా సారలమ్మ గద్దె పైకి వస్తున్న సమయంలో ఎదురెళ్లి వరం పడితే సంతానభాగ్యం కలుగుతుందని, కోర్కెలు నెరవేరతాయని మహిళల నమ్మకం. ఈ సందర్భంగా సారలమ్మ ప్రధాన పూజారి కాక సారయ్య అమ్మవారి ప్రతిమను మొంటెలో తీసుకొస్తుండగా ఆలయం మెట్ల నుంచి వంద మీటర్ల పొడవునా భక్తులు కింద పడుకుని వరం పట్టారు. కాగా, సారలమ్మను తీసుకొస్తున్న పూజారులు వీరిపై దాటివెళ్లారు. సారలమ్మ గద్దెలకు రాకను సూచిస్తూ ఆదివాసీ పూజారులు కొమ్ముబూరలు ఊదారు. ప్రత్యేక డోలు వాయి ద్యాలు, శివసత్తుల పూనకాలు, హిజ్రాల శివాలుతో కన్నెపల్లిలోని సారలమ్మ ఆలయం భక్తిభావంతో ఉప్పొంగింది. కాగా ప్రభుత్వం తరపున రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ధనసరి సీతక్క, ములుగు కలెక్టర్ దివాకర టీఎస్, ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

నృత్యం చేసిన మంత్రులు

రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ధనసరి సీతక్క, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ కన్నెపల్లి నుంచి మేడారం గద్దెల వరకు ఆద్యంతం ఊరేగింపులో పాల్గొన్నారు. మేడారం గద్దెల వద్ద మంత్రులు, అధికారులు కలిసి నృత్యం చేశారు. కాగా, రాత్రి రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అమ్మ వారిని దర్శించుకున్నారు.

## ఆర్థిక సర్వేలో తెలుగు రాష్ట్రాల ప్రస్తావన..

మొదటి పేజి తరువాయి

తెలంగాణలో సాగు యోగ్య భూ విస్తీర్ణం పెరిగినట్లు ఆర్థిక సర్వే వెల్లడించింది. మిషన్ కాకతీయ, కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల సాగు విస్తీర్ణం మెరుగుపడినట్లు పేర్కొంది.

ఏపీలో ఇలా..


ఏపీలో ద్రవ్యోల్బణం 2022-23లో 7.57 శాతం ఉంటే.. 2025-26 నాటికి 1.39 శాతానికి తగ్గిందని ఆర్థిక సర్వే వెల్లడించింది. తెలంగాణలో 8.61 శాతం నుంచి 0.20 శాతానికి దిగిందని పేర్కొంది. తెలుగు రాష్ట్రాల్లో జాతీయ సగటు ద్రవ్యోల్బణం 1.72 శాతం కంటే.. తక్కువగా నమోదైందని తెలిపింది. అకాల వర్షాలు, ప్రకృతి ప్రకోపాల కారణంగా వ్యవసాయ దిగుబడి తగ్గుతోందని పేర్కొంది. కొత్త నగరాల విస్తరణ, అభివృద్ధి వ్యవహారాల్లో ఏపీ రాజధాని అమరావతి గురించి ప్రస్తావించింది. అమరావతి హరిత నగర నిర్మాణాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించింది. నగర నిర్మాణంలో అరుదైన అవకాశాలు అమరావతికి లభించాయని తెలిపింది. వాణిజ్య సంస్కరణల కార్యాచరణలో ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉందని.. దీని కారణంగా రాష్ట్రంలో వ్యాపార వాతావరణం మెరుగుపడుతోందని తెలిపింది. సింగిల్ విండో ద్వారా పారిశ్రామిక అనుమతులు మంజూరు చేయడాన్ని ఈ సందర్భంగా ఆర్థిక సర్వే పేర్కొంది. రాష్ట్రంలో 6,900 గ్రామాల్లో 81 లక్షల భూకమతాల రీ సర్వే, 86 వేల సరిహద్దు వివాదాలు పరిష్కారం అయ్యాయని తెలిపింది. ఏపీలో ప్రపంచ స్థాయి బల్క్‌డ్రగ్ పార్క్ ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొంది. పంజాబ్, ఏపీ, గుజరాత్‌కు విదేశీ విద్యార్థుల సంఖ్య పెరుగుతోందని సర్వే వెల్లడించింది. దేశంలో జీవనయోగ్య నగరాల్లో టాప్ 10లో విజయవాడ, తిరుపతి నిలిచాయి.

తెలంగాణలో..

తెలంగాణలో సాగు యోగ్య భూ విస్తీర్ణం 2014-23 మధ్య 1.31 కోట్ల ఎకరాలు ఉందని.. అది 2.21 కోట్లకు పెరిగినట్లు ఆర్థిక సర్వే వెల్లడించింది. తయారీ రంగంలో తెలంగాణ 5 శాతం వాటా నమోదు చేసినట్లు పేర్కొంది. ఏఐ స్టార్టప్‌ల్లో తెలంగాణ వాటా 7 శాతం కాగా.. 30 శాతంతో కర్ణాటక అగ్రస్థానంలో నిలిచింది. ఐటీ, ఫైనాన్స్, ప్రొఫెషనల్ సర్వీసుల్లో కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల వాటా 40 శాతంగా ఉంది. భూభారతి పోర్టల్ ద్వారా.. రెవెన్యూ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ల విభాగాలను తెలంగాణ ఏకీకృతం చేసినట్లు తెలిపింది. అత్యధిక పట్టణ జనాభాలో ముంబయి, దిల్లీ, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ ఉన్నట్లు ఆర్థిక సర్వే వెల్లడించింది. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో హైదరాబాద్ నాలుగో స్థానం, విజయవాడ 10వ స్థానంలో నిలిచాయి. 2035 నాటికి హైదరాబాద్ జీడీపీ 201.4 బిలియన్ డాలర్లు, విజయవాడ 21.3 బిలియన్ డాలర్ల స్థాయికి పెరిగే అవకాశం ఉందని ఆర్థిక సర్వే అంచనా వేసింది. మున్సిపల్ బాండ్స్ జారీలో భాగ్యనగరం అగ్రస్థానంలో నిలిచింది.

## కేసీఆర్‌ను టచ్ చేస్తే తెలంగాణ ఆత్మగౌరవాన్ని టచ్ చేసినట్టే

మొదటి పేజి తరువాయి



మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌కు సిట్ నోటీసులు జారీ చేయడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది పూర్తిగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగిస్తున్న రాజకీయ కక్ష సాధింపు చర్యేనని, ఈ కుతంత్రాలను తీవ్రంగా ఖండిస్తున్నామని స్పష్టం చేశారు. కేసీఆర్ తెలంగాణ జాతి పిత అని, కోట్లాది మంది ప్రజల ఆరాధ్య దైవమని, అలాంటి నాయకుడిపై బురద చల్లాలని చూడటం సూర్యుడిపై ఉమ్మి వేయడమేనని వ్యాఖ్యానించారు. పాలనలో తమ చేతకానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికే కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని హరీశ్ రావు ఆరోపించారు. రాష్ట్రంలో పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని, ముఖ్యంగా సింగరేణి బొగ్గు కుంభకోణం మరకల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే సిట్ పేరుతో నోటీసుల డ్రామా ఆడుతున్నారని విమర్శించారు. ఇది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న చిల్లర, చౌకబారు రాజకీయాలకు పరాకాష్ఠ అని దుయ్యబట్టారు. ఇలాంటి రాజకీయ వేధింపులతో రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూడటం రేవంత్ రెడ్డి రాజకీయ దివాలాకోరుతనానికి నిదర్శనమని అన్నారు. తెలంగాణ స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసి, దశాబ్ద కాలంలో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపిన మహానేత కేసీఆర్ అని హరీశ్ రావు కొనియాడారు. కేసీఆర్ చరిత్రను సృష్టిస్తే, ఆ చరిత్రను మలినం చేసేందుకు రేవంత్ రెడ్డి చరిత్రహీనుడిగా ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. అధికారం శాశ్వతం కాదని, అహంకారం అంతకంటే కాదని గుర్తుంచుకోవాలన్నారు. తెలంగాణ సమాజం మొత్తం కేసీఆర్ వెంటే ఉందని, ప్రభుత్వ రాజకీయ వేధింపులకు భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హరీశ్ రావు హెచ్చరించారు.

## హైదరాబాద్‌లో హైడ్రా కొరడా

మొదటి పేజి తరువాయి

జూబ్లీహిల్స్‌లోని ప్రముఖ వస్త్ర దుకాణం 'నీరూస్' తో పాటు నాంపల్లిలోని మరో ఫర్నిచర్ షోరూంను సీజ్ చేశారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ నేతృత్వంలో హైడ్రా, జీహెచ్ఎంసీ, ఫైర్, విద్యుత్ శాఖల అధికారులు సంయుక్తంగా ఈ తనిఖీలు చేపట్టారు. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 36లోని నీరూస్ షోరూంలో తనిఖీ చేయగా తీవ్రమైన ఉల్లంఘనలు బయటపడ్డాయి. మూడు సెల్లార్లు, నాలుగు అంతస్తులతో పాటు, అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన రూఫ్ షెడ్‌లో కూడా భారీగా వస్త్రాలను నిల్వ ఉంచడాన్ని అధికారులు గుర్తించారు. ఫైర్ సేఫ్టీ ఎన్వోసీ లేకపోవడం, మంటలను ఆర్పే పరికరాలు సరిగా లేకపోవడంతో కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. భవనం పై అంతస్తులను గోదాముగా, వస్త్రాల తయారీ కేంద్రంగా మార్చడంపై తీవ్ర అభ్యంతరం తెలిపారు. వెంటనే షోరూంను సీజ్ చేయాలని ఆదేశించారు. అనంతరం అధికారులు నాంపల్లి స్టేషన్ రోడ్డులోని రహీమ్, మన్నన్ ఎస్టేట్స్ స్టాండర్డ్ ఫర్నిచర్ దుకాణాన్ని తనిఖీ చేశారు. ఇటీవల ఐదుగురి మృతికి కారణమైన ప్రమాదం జరిగిన రోడ్డులోనే ఉన్నప్పటికీ ఈ షోరూంలో ఎలాంటి భద్రతా చర్యలు తీసుకోకపోవడాన్ని కమిషనర్ తీవ్రంగా పరిగణించారు. ఆరు అంతస్తుల భవనంలో మెట్ల మార్గాన్ని కూడా మూసివేసి ఫర్నిచర్ నిల్వ ఉంచడం, కనీసం ఫైర్ ఎక్స్టింగ్విషర్లు కూడా లేకపోవడంతో ఈ షోరూంను కూడా సీజ్ చేయాలని ఆదేశించారు. ఈ రెండు షోరూంల వద్ద 'ఫైర్ అన్ సేఫ్' బోర్డులను ఏర్పాటు చేసి, హైడ్రా ఫెన్సింగ్ వేశారు. విద్యుత్ శాఖ అధికారులు వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. నగరంలో ఎక్కడైనా ఫైర్ సేఫ్టీ నిబంధనలను ఉల్లంఘిస్తే, తమ దృష్టికి తీసుకురావాలని కమిషనర్ ఏవీ రంగనాథ్ ప్రజలను కోరారు. హైడ్రా కంట్రోల్ రూమ్ నంబర్ 9000113667 లేదా తన వాట్సాప్ నంబర్ 7207923085కు ఫొటోలు, వీడియోలతో సహా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.

### మేడారంలో కేంద్రమంత్రుల పూజలు..
## రాష్ట్ర మంత్రుల వినతి ఇదే..

మేడారం: మేడారం మహాజాతరలో నేడు కీలక ఘట్టం చోటు చేసుకోనుంది. సమక్క నేడు వనం నుండి జనం మధ్యకు రానుంది. తల్లి రాక సందర్భంగా నిర్వహించే పూజా కార్యక్రమాలు మరికొద్దిసేపట్లో ప్రారంభం కానున్నాయి. మరోవైపు.. మేడారానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. కేంద్రమంత్రులు కూడా మేడారం జాతరలో పాల్గొన్నారు.

మేడారం మహా జాతరలో కేంద్ర మంత్రులు జుయల్ ఓరమ్, కిషన్ రెడ్డి, బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సారలమ్మని దర్శించుకుని నిలువెత్తు బంగారం సమర్పించారు. మరోవైపు.. రాష్ట్ర మంత్రులు రాష్ట్ర మంత్రులు పొంగులేటి, సీతక్క, లక్ష్మణ్ కూడా మేడారంలో అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని కేంద్ర మంత్రులు జుయల్ ఓరమ్, కిషన్ రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రులు వినతిపత్రం సమర్పించారు.

ఇదిలాఉండగా.. మేడారం జాతరలో అతి ముఖ్యమైన ఘట్టం ఈరోజు ఆవిష్కృతం కానుంది.. చిలకలగుట్ట నుంచి సమ్మక్కను గద్దెలపైకి తీసుకొచ్చి ప్రతిష్టిస్తారు. ఆదివాసీ ఆచార సాంప్రదాయాల ప్రకారం చిలకలగుట్టపై పూజలు నిర్వహించి అక్కడినుండి గద్దెల పైకి తీసుకొచ్చి ప్రతిష్టిస్తారు. సారలమ్మను కాక వంశీయుల చేతుల మీదుగా తీసుకురాగా.. సమ్మక్కను సిద్దబోయిన వంశీయుల చేతుల మీదుగా గద్దెల పైకి తీసుకొస్తారని తెలిసిందే. ఈ కార్యక్రమంలో చందా వంశీయులు, ఐదు వంశస్తులు, మేడారం గ్రామస్తులతో పాటు ఆదివాసీలు అంతా పాల్గొని డోలి వాయిద్యాలు, ఆదివాసి ఆచార సంప్రదాయాలతో సమ్మక్కను ఉత్సాహంగా, ఊరేగింపుగా తీసుకువచ్చి గద్దెలపై ప్రతిష్టిస్తారు. సమ్మక్క రాక సందర్భంగా ములుగు జిల్లా ఎస్పీ 10 రౌండ్లు గాలిలోకి కాల్పులు జరిపి అధికారిక లాంచనాలతో స్వాగతం పలకడం ఇక్కడ ఆనవాయితీ. జిల్లా కలెక్టర్ ఎదురెళ్లి సమ్మక్క పూజారులకు పట్టు వస్త్రాలు సమర్పించి వారికి స్వాగతం పలుకుతారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున జిల్లా డిప్యుటీ సీఎం భట్టి మంత్రి సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ పూజారులకు స్వాగతం పలుకుతారు. సమ్మక్క ఆగమనం సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. స్థానిక మంత్రి సీతక్క అన్నీ తానై జాతర ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

## కేసీఆర్‌కు నోటీసులు.. ఇది విచారణ కాదు.. ప్రతీకారం

హైదరాబాద్: భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్‌కు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు ఇవ్వడంపై ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. కక్ష సాధింపు రాజకీయాలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇది విచారణ కాదని, ప్రతీకారమని, రాజకీయ దురుద్దేశమని విమర్శించారు. సుదీర్ఘ ఉద్యమం చేసి తెలంగాణను సాధించిన మహానాయకుడు కేసీఆర్ అని అన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. "సాధించిన తెలంగాణను పదేళ్ల తన పాలనతో ప్రపంచానికి చాటి చెప్పిన నాయకుడు కేసీఆర్. వివిధ పథకాలతో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిన గొప్ప విజనరీ. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం.. అడ్డగోలు హామీలు ఇచ్చి, అబద్ధాల పునాదుల మీద అధికారంలోకి వచ్చి.. ఏడాదిలోనే ప్రజల నోట్లో మట్టి కొట్టి, ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైంది. వారి వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు, పాలనా లోపాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు.. ఇప్పుడు విచారణల పేరుతో కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడం అత్యంత దుర్మార్గమైన కక్షసాధింపు రాజకీయానికి నిదర్శనం. కేసీఆర్ తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడు. నోటీసులతో, బెదిరింపులతో తెలంగాణ చరిత్రను చెరిపేయలేరు. తెలంగాణ ఉద్యమాన్ని, తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానిస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు. ప్రజల పక్షాన నిలబడి, ప్రజల గొంతుకగా ఈ అన్యాయ పాలనపై పోరాటం కొనసాగిస్తాం"అని కేటీఆర్ తెలిపారు.

### ఎన్నికల నేపథ్యంలోనే కేసీఆర్‌కు నోటీసులు: కవిత

ఎన్నికలు జరుగుతున్నాయనే కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇచ్చిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ బాధాకరమన్న ఆమె.. సిట్ విచారణ సీరియస్‌గా జరగట్లేదని ఆక్షేపించారు. ఈ కేసులో విచారణ ఎక్కడో ఒక దగ్గర పూర్తికావాలని పేర్కొన్నారు. విచారణను పూర్తి చేసే ఉద్దేశం ఉందా లేదా అనేది ఎవరికీ అర్థం కావడంలేదన్నారు. ఫోన్ ట్యాపింగ్ నేరస్థులకు శిక్షపడాల్సిందేనని స్పష్టం చేశారు.

### మేడారంలో మొక్కులు చెల్లించుకున్న
## కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, జువల్ ఓరం

హైదరాబాద్: ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగగా ప్రసిద్ధి చెందిన మేడారం సమ్మక్క - సారలమ్మ జాతరను కేంద్ర మంత్రులు గురువారం సందర్శించారు. కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జువల్ ఓరం, బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి వనదేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రవేశ ద్వారం వద్ద వారికి రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ సాదర స్వాగతం పలికారు. గిరిజన డప్పు వాయిద్యాల మధ్య ఆలయంలోకి ప్రవేశించిన కేంద్ర మంత్రులు, గద్దెలపై 'నిలువెత్తు బంగారం' సమర్పించి తమ మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం జువల్ ఓరం మీడియాతో మాట్లాడుతూ, సమ్మక్క - సారలమ్మ జాతర గిరిజనుల మహా కుంభమేళా అని అభివర్ణించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు, 20 ఏళ్ల తర్వాత మళ్లీ ఇక్కడికి రావడం సంతోషంగా ఉందన్నారు. గిరిజన సంక్షేమానికి కేంద్రం కట్టుబడి ఉందని, పీఎం జన్‌మన్ పథకం కింద రూ. 24,000 కోట్లు, తెలంగాణకు 23 ఏకలవ్య పాఠశాలలు కేటాయించినట్లు తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, జాతర అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తున్నాయని చెప్పారు. ఈ ప్రాంత పర్యాటక అభివృద్ధికి రూ. 80 కోట్లు, రామప్ప ఆలయానికి రూ. 40 కోట్లు, జాతర ఏర్పాట్లకు ఈ ఏడాది రూ. 3.70 కోట్లు కేటాయించినట్లు వివరించారు. మేడారంలో సమ్మక్క - సారలమ్మ పేరుతో రూ. 890 కోట్ల వ్యయంతో సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పటికే పనులు ప్రారంభమయ్యాయని వెల్లడించారు. త్వరలోనే ప్రధాని ఈ ప్రాజెక్టును లాంఛనంగా ప్రారంభిస్తారని ఆయన స్పష్టం చేశారు.

## చిన్నారులను సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉంచాల్సిందే

అమరావతి: నిర్ణీత వయసుకు లోబడిన మైనర్లను సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉంచే విషయమై విధివిధానాలను రూపొందించాలని మంత్రి నారా లోకేశ్ అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. సామాజిక మాధ్యమ జవాబుదారీతనాన్ని బలోపేతం చేయడంపై మంత్రి లోకేశ్ అధ్యక్షతన సచివాలయంలో బుధవారం మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి, హోం మంత్రి అనిత, పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, అధికారులు పాల్గొన్నారు. లోకేశ్ మాట్లాడుతూ... చిన్నారులకు సంబంధించి సామాజిక మాధ్యమాల వాడకాన్ని నిషేధం విధించే అంశంపై సింగపూర్, ఆస్ట్రేలియా, మలేసియా, ఫ్రాన్స్‌లలో అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని, సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పరిగణనలోకి తీసుకుని మార్గదర్శకాలు రూపొందించాలని సూచించారు. మంత్రి మనోహర్ మాట్లాడుతూ... మలేసియాలో మై డిజిటల్ ఐడీ, పాస్‌పోర్ట్ వివరాలతో ఈ-కేవైసీ అనుసంధానం ద్వారా 16 సంవత్సరాల పైబడిన వారికి మాత్రమే సోషల్ మీడియా యాక్సెస్ ఉందని తెలిపారు. చిన్నారులను సోషల్ మీడియాకు దూరంగా ఉంచాలన్న విషయమై మంత్రుల బృంద సమావేశంలో ఏకాభిప్రాయం వ్యక్తమైంది. అయితే ఎంత వయోపరిమితి విధించాలనే విషయమై వివిధ దేశాల్లో చట్టాలను పరిశీలించాలని మంత్రుల బృందం అధికారులకు సూచించింది.

కులం, మతం, ప్రాంతం అంటూ విద్వేషం చిమ్మితే కఠిన చర్యలు

సామాజిక మాధ్యమాల్లో ఫేక్ వార్తలు పోస్టు చేసే వారితో పాటు కులం, మతం, ప్రాంతం పేరుతో విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసే హ్యాబిచ్యువల్ అఫెండర్స్‌ను కట్టడి చేసేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. దీనిపై చర్చించేందుకు గూగుల్, మెటా, ఎక్స్ వంటి సామాజిక మాధ్యమ ప్లాట్‌ఫాం కంప్లయన్స్ ఆఫీసర్లను కూడా వచ్చే సమావేశానికి హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసేవారిపై చర్యలు తీసుకునేందుకు సెక్షన్-46 ఐటీ యాక్ట్ ప్రకారం రాష్ట్రస్థాయి ఎడ్జుడికేటింగ్ ఆఫీసర్ నియామకంపై నోటిఫికేషన్ విడుదల చేయాలని సమావేశంలో నిర్ణయించారు. కేంద్ర ప్రభుత్వ అధీనంలోని సహయోగ్ పోర్టల్ ద్వారా కొన్ని కేసుల విషయంలో చర్యలకు ఉపక్రమిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# జాతర కీలక ఘట్టం ఆవిష్కృతం

### కన్నెపల్లి నుంచి గద్దెపైకి కొలువు తీరిన సారలమ్మ
### కన్నెపల్లి లో మంత్రులు సీతక్క, అడ్లూరి లక్ష్మణ్,
### జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ప్రత్యేక పూజలు



మేడారం, నేటి శుభోదయ ::: తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధిగాంచిన మేడారం సమ్మక్క--సారలమ్మ మహా జాతరలో అత్యంత కీలక ఘట్టం బుధవారం భక్తి పరవశ్య వాతావరణంలో ఆవిష్కృతమైంది. కోట్లాది భక్తులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ



ఘడియ సాయంత్రం ప్రారంభమవగా, కన్నెపల్లి నుంచి గద్దెపైకి శ్రీ సారలమ్మ కొలువు తీరడం జాతరలో తొలి ప్రధాన ఘట్టంగా నిలిచింది. ఈ ఘట్టానికి ముందుగా పూజారులు, జిల్లా యంత్రాంగం కన్నెపల్లి ఆలయానికి చేరుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమ్మక్క దేవతల పూజారులు సిద్ధబోయిన వారి ఇంటికి చేరి సంప్రదాయ కార్యక్రమాలు చేపట్టగా, కొండాయి గ్రామం నుంచి గోవిందరాజుల దేవతను కన్నెపల్లికి తీసుకువచ్చారు. అనంతరం శ్రీ సారలమ్మ ప్రధాన పూజారి కాక సారయ్య,పూజారులు కాక వెంకటేశ్వర్లు, కాక కిరణ్ కుమార్, కాక కనకమ్మ, కాక భుజంగరావు, కాక లక్ష్మీబాయి లతో పాటు గోవిందరాజుల పూజారి దుబ్బకట్ల గోవర్ధన్‌లు కలిసి ఆదివాసీ ఆచారాల ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాదాపు రెండు గంటల పాటు కన్నెపల్లి సారలమ్మ ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం సుమారు సాయంత్రం 7, గంటలకు సారలమ్మ అమ్మవారు కన్నెపల్లి నుంచి బయలుదేరారు. జంపన్న వాగు మీదుగా మేడారం గ్రామానికి చేరుకున్న సందర్భంగా పూనకాలతో తన్మయత్వానికి లోనైన భక్తులు, డప్పు వాయిద్యాల నడుమ దారి పొడవునా అమ్మవారికి ఘన స్వాగతం పలికారు. ఈ ఘట్టంతో మేడారం పరిసరాలు భక్తి పరవశ్యంతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. రాత్రి 12.30 గంటలకు గద్దెల ప్రాంతానికి చేరుకున్న సారలమ్మ అమ్మవారికి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోవిందరాజులు, పగిడిద్దారాజులతో కలిసి అర్ధరాత్రి గద్దెపైకి అమ్మవారు చేరుకున్నారు. ప్రధాన పూజారి సారయ్య అమ్మవారిని గద్దెలపైకి తీసుకొచ్చి కొలువు తీర్చారు. ఈ ఘట్టానికి ముందు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర్‌లు శ్రీ సారలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కన్నెపల్లి గ్రామస్తులతో కలిసి ఆదివాసీ గిరిజన సంప్రదాయా నృత్యాల్లో పాల్గొని జాతర ఆధ్యాత్మికతను మరింత పెంచారు. దీంతో మేడారం సమ్మక్క--సారలమ్మ మహా జాతరలో తొలి కీలక ఘట్టం విజయవంతంగా పూర్తికాగా, కొంగుబంగారు తల్లి శ్రీ సారలమ్మ గద్దెపై కొలువు తీరుతూ భక్తులకు దీవెనలు ఇస్తోంది. ఇక జాతరలోని తదుపరి ఘట్టాల కోసం భక్తజనం ఉత్కంఠతో ఎదురుచూస్తోంది.

## విద్యార్థులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు



మోయినాబాద్, జనవరి 29 (నేటి శుభోదయ): మోయినాబాద్ మున్సిపల్ పరిధిలోని మృగవాణి పార్క్ వద్ద పాఠశాల బస్సు బోల్తా పడిన ఘటనలో విద్యార్థులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఘటన వివరాల్లోకి వెళ్తే... బండ్లగూడ జాగీర్‌లోని హైదరాబాద్ స్కూల్ ఆఫ్ ఎక్స్టెన్షన్‌కు చెందిన ం+ 07 ఎ 2935 నంబర్ గల బస్సు, పాఠశాల వార్షికోత్సవ వేడుకల సందర్భంగా అజీజ్‌నగర్‌లోని చాంద్నీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్న స్టేజ్ ప్రాక్టీస్ కార్యక్రమానికి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. మృగవాణి పార్క్ వద్దకు చేరుకున్న సమయంలో డ్రైవర్ అకస్మాత్తుగా బ్రేకులు వేయడంతో బస్సు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న సుమారు 25 మంది విద్యార్థులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్, మోయినాబాద్ తహసీల్దార్ గౌతమ్ కుమార్, సీఐ పవన్ కుమార్ రెడ్డి, ఎస్సై తదితరులు సంఘటనా స్థలానికి చేరుకుని, గాయపడిన విద్యార్థులను అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. ఈ రోడ్డు ప్రమాదం కారణంగా హైదరాబాద్--బీజాపూర్ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

## అశేష జనవాహిని మధ్య అజిత్ 'దాదా' అంతిమయాత్ర

### అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు
### తరలివచ్చిన రాజకీయ దిగ్గజాలు



హైదరాబాద్, మహారాష్ట్ర, నేటి శుభోదయ ::: బారామతి విమాన ప్రమాదంలో మహారాష్ట్ర రాజకీయ ధ్రువతార, ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ (66) ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. గురువారం ఆయన అంత్యక్రియలు బారామతిలోని విద్యా ప్రతిష్ఠాన్ మైదానంలో పూర్తి అధికారిక లాంఛనాలతో జరిగాయి. ఈ నేపథ్యంలో ఈ ఉదయం అశేష జనవాహిని మధ్య ఆయన అంతిమయాత్ర సాగింది. పూలతో అలంకరించిన ప్రత్యేక రథంపై 'అజిత్ దాదా అమర్ రహే' అనే నినాదాల మధ్య బారామతి పురవీధుల్లో ఆయన భౌతికకాయాన్ని ఊరేగించారు. తమ ప్రియతమ నేతను చివరిసారిగా చూసుకునేందుకు వేలాదిగా తరలివచ్చిన అభిమానులు, కార్యకర్తల కన్నీటి వీడ్కోలు తో బారామతి నగరం శోకసంద్రమైంది.

### తరలివచ్చిన రాజకీయ దిగ్గజాలు

ఈ అంత్యక్రియలకు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఉప ముఖ్యమంత్రి ఏకనాథ్ షిండే సహా పలువురు ప్రముఖులు హాజరై నివాళులర్పించారు. అజిత్ పవార్ చిన్నాన్న, ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్, ఎంఎన్ఎస్ చీఫ్ రాజ్ ఠాకరే, సుప్రియా సూలే, ఇతర కుటుంబ సభ్యులు అత్యంత భావోద్వేగంతో ఆయనకు తుది వీడ్కోలు పలికారు. మహారాష్ట్ర అభివృద్ధిలో అజిత్ పవార్ పోషించిన పాత్ర అద్వితీయమని, ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటని నేతలు కొనియాడారు. అంతిమ సంస్కారాల సమయంలో త్రివర్ణ పతాకాన్ని అజిత్ పవార్ కుమారుడు జయ్ పవార్‌కు అధికారులు అందజేశారు. ఆయనకు భార్య సునేత్ర పవార్, కుమారులు జయ్, పార్థ్ ఉన్నారు.


## నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన
### అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా వెంకటగిరిలోని నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను గురువారం అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు సందర్శించి పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియ బందోబస్త్ పకడ్బందీగా నిర్వహించాలని, ఎన్నికల విధుల పట్ల పోలీస్ అధికారులు పూర్తి అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా కార్యాలయాల్లో నామినేషన్ స్వీకరణ ప్రక్రియను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.



## మున్సిపల్ ఎన్నికలకు పోలీస్ శాఖ హెచ్చరిక




నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ మున్సిపాలిటీ(నేటిశుభోదయం)జనవరి 29.: మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చిందని భీంగల్ ఎస్సై తిరుపతి తెలిపారు. రసీదు లేకుండా 50వేల రూపాయల కంటే మించి నగదును తరలిస్తే ఎలక్షన్ కమిషన్ పట్టుకొని సీజ్ చేస్తుందన్నారు. నగదు, మద్యం, బహుమతులు పంపిణీ నిషేధమన్నారు. అనుమతి లేకుండా ర్యాలీలు, సభలు నిర్వహించరాదన్నారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారం, కులమతాలను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ముగిసిన ఎస్జిటిల కాంప్లెక్స్ సమావేశాలు



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ మున్సిపాలిటీ (నేటిశుభోదయ)జనవరి 29.: భీంగల్ మండలం ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు(ఎస్జిటి) కాంప్లెక్స్ సమావేశాలు బుధవారంతో ముగిసాయి. రెండు రోజులపాటు జరిగిన ఈ భేటీలో ప్రధానంగా మూడవ తరగతి విద్యార్థుల అభ్యాసన, స్థాయిల పెంపు, ఫౌండేషన్ లెర్నింగ్ స్టడీ(ఖీూా) పై చర్చించారు. ఎంఈఓ స్వామి కాంప్లెక్స్ కార్యదర్శి సత్య రమేష్, ఆర్పి ఎడ్ల శేఖర్ పాల్గొని ఉపాధ్యాయులకు దిశనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గీతా కాన్వెంట్ హై స్కూల్ విద్యార్థిని
## 35వ జాతీయస్థాయి సబ్ జూనియర్ పోటీలకు ఎంపిక



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ నందిపేట్ జనవరి 29 నేటి శుభోదయ: జనవరి 21 నుండి ఫిబ్రవరి 4వ తేదీ వరకు హర్యానా రాష్ట్రం" కురుక్షేత్ర "లో జరగనున్న 35వ జాతీయస్థాయి సబ్ జూనియర్ ఖో ఖో పోటీలకు నందిపేట్ మండల కేంద్రంలోని శ్రీ గీతా కాన్వెంట్ హై స్కూల్లో 9వ తరగతి చదువుతున్న వన్నెల్-కె గ్రామానికి చెందిన రాజారపు స్పందన తెలంగాణ జట్టుకు ఎంపిక అయినట్టు స్కూల్ కరస్పాండెంట్ సాగర్ తెలిపారు. జనవరి18,19,20వ తేదీలలో మహబూబ్ నగర్ జిల్లా నారాయణపేటలో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ ఖో ఖో పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచినందున ఎంపిక కావడం జరిగింది. ఎంపికైన స్పందనను మండల విద్యాశాఖ అధికారి అవధూత గంగాధర్, పాఠశాల కరస్పాండెంట్ కానూరి గంగా సాగర్, పాఠశాల డైరెక్టర్ కానూరి శోభ, ప్రధానోపాధ్యాయులు చెలిమెల గంగా భూషణ్, వ్యాయామ ఉపాధ్యాయులు గాండ్ల ముత్యం, మగ్రిపల్లి సుమలత అధ్యాపక బృందం స్పందనను అభినందించారు.

## మండల కేంద్రంలో సీఎం కప్ క్రీడలు ప్రారంభం




నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ధర్పల్లి మండలం(నేటిశుభోదయ) జనవరి 29. : ధర్పల్లి మండలకేంద్రంలో గురువారం సీఎం కప్ మండల స్థాయి క్రీడ పోటీలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఎంపీడీవో లక్ష్మారెడ్డి, సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్, జ్యోతి ప్రజ్వలన చేసి పో పోటీలను ప్రారంభించారు. ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని మారుమూల క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి వారిని ఉన్నత స్థాయికి చేర్చడమే ఈ పోటీల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ మండలస్థాయి పోటీలు మూడు రోజుల పాటు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి మండల వివిధ పార్టీల నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడులో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుంది: వైసీపీ నేతలు



నేటి శుభోదయ జనవరి 29 పల్నాడు జిల్లా కారంపూడి : పల్నాడులో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని వైసీపీ పట్టణ అధ్యక్షులు బొమ్మిన ఆల్లయ్య అన్నారు. గురువారం కారంపూడి పట్టణంలోని పల్నాటి వీర్లల అంకాలమ్మ తల్లి దేవాలయం లో పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, తమ సోదరుడు వెంకటరామిరెడ్డి కి బెయిల్ మంజూరు కావాలంటూ వైసిపి నేతలు ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గంలోని వెల్దుర్తి మండలం, గుండ్లపాడులో ఇటీవల జరిగిన జంట హత్య కేసులో ఎలాంటి సంబంధం లేకపోయినా.. కక్ష సాధింపులతోనే.. కూటమి ప్రభుత్వం పకడ్బందీగా కేసులు పెట్టి జైలు పాలు చేశారంటూ ఆరోపించారు. ఈరోజుకి అక్రమంగా కేసు బనాయించి 50 రోజులు జైలు లో ఉంచారన్నారు. కేవలం అక్రమంగా కేసు బనాయించి తమ నాయకులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. తమ నాయకులు పైన ఎన్ని కేసు పెడితే అంత ఉత్సాహంగా కార్యకర్తలు పనిచేస్తారని గుర్తుపెట్టుకోవాలి అన్నారు. 2029లో ఆంధ్రప్రదేశ్ లో వైసిపి పార్టీ జెండా ఎగరవేయటం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమం చిలుకూరు చంద్రశేఖర్ రెడ్డి, జడ్పిటిసి షేక్ షఫీ, బొగ్గవరపు నాగరాజు, సయ్యద్ జిలాని, మరి శేషయ్య, గుండెబోయిన శివ,, కిల్లా రత్నకుమారి నేతలు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాలుగోన్నారు.

## పరిశ సీతారత్నం ట్రస్ట్ క్యాలెండరు ఆవిష్కరణ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా విద్యారంగంలో ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు చేయూత అందిస్తున్న పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ క్యాలెండర్ ను జిల్లా గ్రంధాలయ కార్యదర్శి కాళంగి కరుణ కుమారి, ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్యతో కలసి గురువారం ఆవిష్కరించారు. జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యాలయంలో జరిగిన ఆవిష్కరణ కార్యక్రమం లో ఎస్జిపిఏటి జిల్లా సంయుక్త అధ్యక్షులు కనపర్తి వెంకటేశ్వర్లు, గ్రంధాలయ సంస్థ సిబ్బంది భాస్కర్, అఖిల్, శ్రీనివాసరావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం చీఫ్ విప్ జీవీ గారిని కలిసిన
## పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు షేక్ జాన్ సైదా



నేటి శుభోదయ29 జనవరి పలనాడు జిల్లా వినుకొండ : పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన షేక్ జాన్ సైదా మంగళవారం వినుకొండ పట్టణంలోని ప్రభుత్వ చీఫ్ విప్ గారి కార్యాలయంలో ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ జీవీ ఆంజనేయులు గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 29వ తేదీన జరగనున్న తన ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేయవలసిందిగా జీవీ గారికి జాన్ సైదా ఆహ్వానించారు. షేక్ జాన్ సైదాని జీవీ గారు సన్మానించారు .డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడలను ప్రారంభించిన
### నగర మేయర్ పునుకొల్లు నీరజ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియం నందు మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడలను ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ఫ్రం రూరల్ గ్లోబల్ కేర్ పింటింగ్ ఛాంపియన్స్" అనే నినాదంతో నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడలు, క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు దోహదపడతాయని క్రీడాకారులు,రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తోందని, భవిష్యత్‌లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులను తయారు చేయడమే లక్ష్యమని వెల్లడించారు. జనవరి 29, 30, 31 తేదీలలో సర్దార్ పటేల్ స్టేడియంలో వివిధ క్రీడా విభాగాల్లో పోటీలు అర్బన్ పాఠశాల బాలబాలికలకు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని కోరారు. నగర స్థాయి నుంచి జాతీయ స్థాయిలో యువతను క్రీడలలో ప్రోత్సహించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడలను ఏర్పాటు చేసిందని ఆమె తెలిపారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, స్నేహభావం పెంపొందుతాయని అన్నారు. సీఎం కప్‌ను ప్రతి ఒక్కరూ కైవసం చేసుకునేలా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప మేయర్ ఫాతిమా జోహార, ఎం ఈ ఓ శైలజ, డిస్టిక్ స్పోర్ట్స్ ఆఫీసర్ సునీల్ రెడ్డి, ఉప కమిషనర్ శ్రీనివాస్, సహాయ కమిషనర్ అనిల్ కుమార్, పి ఈ టి లు క్రీడాకారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## గ్రామంలో దోమల నివారణకు చర్యలు చేపట్టిన నూతన సర్పంచ్



నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (నేటిశుభోదయ)జనవరి 29.: సిరికొండ మండలం కుర్దుల్ పేట్ గ్రామంలో దోమల నివారణకు గ్రామ పంచాయతీ పాలకవర్గం చర్యలు చేపట్టింది. గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు బుధవారం రాత్రి నుండి గ్రామంలోని వీధులలో మలాథియాన్ మందును పొగ రూపంలో గ్రామసర్పంచ్ పిచికారి చేయించారు. సర్పంచ్ నవనీత, ఉపసర్పంచ్ సతీష్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండ దోమల నివారణకు అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. వార్డు సభ్యులు మమత, సుమన్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క--సారలమ్మ గద్దల వద్ద మేయర్ ప్రత్యేక పూజలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ శ్రీనివాసనగర్‌లో ఉన్న సమ్మక్క--సారలమ్మ గద్దల వద్ద ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు పుష్పహారాలు సమర్పించి, బోనాలు అర్పిస్తూ భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. నగర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, ఖమ్మం నగరం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని మేయర్ అమ్మవార్లను ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఉపమేయర్ ఫాతిమా జోహార, స్థానిక కార్పొరేటర్ ధనాల రాధ, మహిళలు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజల్లో పాల్గొన్నారు. పూజల అనంతరం మేయర్‌ను స్థానికులు అభిమానంతో అభినందించారు.





## పేరూరుపాడు తిరుణాల మహోత్సవంలో పాల్గొన్న
### ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ



నేటి శుభోదయ 29 జనవరి పల్నాడు జిల్లా వినుకొండ **(నేటి శుభోదయ):** వినుకొండ నియోజకవర్గం, బొల్లపల్లి మండలం పేరూరుపాడు గ్రామంలో గురువారం జరిగిన శ్రీ నాగ మునీంద్ర స్వామి తిరుణాల మహోత్సవంలో ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ జీవీ ఆంజనేయులు గారు పాల్గొన్నారు. నాగ మునీశ్ర్ర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో గుడి ఆధునికీకరణ పనులను ఆయన ప్రారంభించారు. జీవీ గారు మాట్లాడుతూ గ్రామాల్లో ఆధ్యాత్మిక చింతన పెరగాలని, పురాతన ఆలయాల పునరుద్ధరణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు పూర్తి సహకారం ఉంటుందని భక్తులకు మరియు గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మండలకేంద్రంలో ఇరుకు రోడ్లతో ఇబ్బందులు తప్పవ...



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ధర్పల్లి మండలం (నేటిశుభోదయ)జనవరి 29.: ధర్పల్లి మండలకేంద్రంలో గల అంగడి బజార్ ప్రాంతంలో ప్రధాన రహదారి ఇరుకుగా ఉండడంతో వాహనదారులు నరకయాతన పడుతున్నారు. ఎదురెదురుగా వచ్చే భారీ వాహనాలు పక్కకు వెళ్లేందుకు కనీస స్థలం లేకపోవడంతో ట్రాఫిక్ స్తంభిస్తుంది. తెలంగాణ తల్లి విగ్రహం నుండి బైపాస్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ పనులు నత్తనడకన సాగుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఇకనైనా అధికారులు నాయకులు చొరవ తీసుకొని బైపాస్ రోడ్డు పనులను వీలైనంత తొందరగా పూర్తి చేయించగలరని మండల ప్రజలు విన్నవిస్తున్నారు.

# పకడ్బందీ ఏర్పాట్లతో మున్సిపాలిటీల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ

**ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**జిల్లాలో ప్రశాంతమైన వాతావరణంలో నామినేషన్ల ఘటం**
**ఎన్నికల విధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి**
**ఖమ్మం రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏదులాపురం మున్సిపాలిటీ వార్డుల ఎన్నికల నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఎన్నికల నియమ, నిబంధనల ప్రకారం అప్రమత్తంగా ఉంటూ విధులు సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గురువారం ఖమ్మం రూరల్ మండల ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఏదులాపురం మున్సిపాలిటీ వార్డుల నామినేషన్ స్వీకరణ కేంద్రాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తనిఖీ చేశారు. అభ్యర్థులు సమర్పించిన నామినేషన్ పత్రాలను పరిశీలించారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చిన అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, హెల్ప్ డెస్క్ లో అన్నిరకాల ఫామ్స్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికల నియమ, నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో నామినేషన్లు కీలక ఘట్టమని, నామినేషన్ పత్రాలలో ప్రతి అంశాలు సరిగా ఉన్నాయో, లేవో జాగ్రత్తగా నిబంధనల ప్రకారం చూడాలని తెలిపారు. జిల్లాలోని ఏదులాపురం, వైరా, కల్లూరు, మధిర, సత్తుపల్లి ఐదు మున్సిపాలిటీ లలో నామినేషన్లు దాఖలు ప్రక్రియ సజావుగా నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ కు విధిగా కొత్త బ్యాంక్ ఖాతా తీసుకునే విధంగా వారికి తెలియజేయాలని సూచించారు. వార్డు సభ్యుడు పోటీ కోసం అదే వార్డు సభ్యుడు ప్రపోజర్ గా ఉండాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అప్పీళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటీ చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల్లో పోటీచేయు అభ్యర్థులకు సంబంధించిన కరపత్రాలు, గోడ పత్రాలు, ప్రచార వాహనాల అనుమతులను తీసుకోవాలంటే సంబంధిత అధికారులను సంప్రదించాలని తెలిపారు. వార్డు సభ్యుల నామినేషన్ దాఖలును రోజు వారిగా నమోదు చేయాలని అన్నారు. అభ్యర్థుల యొక్క అన్ని వివరాలు నామినేషన్ పత్రాలలో నమోదు చేసేందుకు అవగాహనకు హెల్ప్ డెస్క్ లో నివృత్తి చేసుకోవచ్చని, ప్రతి చిన్న అంశాన్ని, అనుమానాలకు తావులేకుండా పూర్తి స్థాయిలో తెలుసుకోవాలని వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పగడ్బందీగా ఎన్నికలు నిర్వహించుటకు అధికారులు సమన్వయంతో క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఖమ్మం రూరల్ మండల తహసీల్దారు రాంప్రసాద్, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ మున్వర్ అలీ, ఎంపిడీవో, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ముండ్ల విజయ కి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల 53వ డివిజన్ ద్వారకా నగర్ ముండ్ల ప్రసాద్ సతీమణి ముండ్ల విజయ గురువారం ఉదయం గుండెపోటుతో మరణించారు. వారి పార్థివాదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి విజయ ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య,ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ,మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళీ, నంబూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




## బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కి నోటీలివ్వడం శోచనీయం

**– ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**



హైదరాబాద్, నేటి శుభోదయ ::: ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణకు రావలసిందిగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని పిలవడం తీవ్ర శోచనీయం.ఇది రాజకీయ కక్ష సాధింపునకు పరాకాష్ట,సిట్ విచారణ టీవీ సీరియల్స్ ను తలపిస్తున్నది. ప్రజలు ఎదుర్కొంటున్న తక్షణ సమస్యల పరిష్కారంలో పాలకులు ఘోరంగా విఫలమై డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు అని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పేర్కొన్నారు. అవినీతిలో కూరుకుపోయి, కుంభకోణాల మయం అయిన రేవంత్ సర్కార్ దిక్కుతోచని స్థితిలో ఉంది. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాక పదేళ్ల తన సుపరిపాలనలో గొప్పగా అభివృద్ధి చేసిన కేసీఆర్ పై చేస్తున్న దుర్మార్గ ప్రచారంలో భాగమే ఈ నోటీసులు. తెలంగాణ యావత్ ప్రజల గుండె చప్పుడు కేసీఆర్ ను టార్గెట్ చేసి ఎలాంటి సంబంధం లేని కేసులో విచారించాలనే కుట్ర దుర్మార్గం.ప్రభుత్వంలోని అన్ని వ్యవస్థలను దుర్వినియోగం చేసి తమ పార్టీ నాయకులపై విచారణల పేరిట దాడులకు దిగడం తీవ్ర ఆక్షేపణీయం.నాలుగు కోట్ల ప్రజల అభిమాన నాయకులు కేసీఆర్ పై చేస్తున్న నిందారోపణలకు ప్రజలే సరైన సమయంలో సమాధానం చెబుతారు, నోటీసులు,విచారణల పేరుతో ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఇచ్చిన హామీలు అమలయ్యే వరకు బీఆర్ఎస్ శ్రేణుల పోరాటం ఆగదు. ఎన్ని కుట్రలు, డైవర్షన్లు చేసినా ప్రభుత్వ అవినీతి, కుంభకోణాలపై తమ ఉద్యమం కొనసాగుతూనే ఉంటుంది.విచారణ జరిగే వరకు ఉద్యమం కొనసాగుతుంది అని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పేర్కొన్నారు.

## ఎంపీ వద్దిరాజు, మాజీ ప్రభుత్వ విప్ రేగా సమక్షంలో
# బీఆర్ఎస్ లో చేరిన బీజేపీ కార్యకర్తలు






కొత్తగూడెం, నేటి శుభోదయ ::: రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ప్రభుత్వ విప్ రేగా కాంతారావుల సమక్షంలో బీజేపీకి చెందిన సుమారు 300 మంది ఆ పార్టీని వీడి బీఆర్ఎస్ లో చేరారు.బీజేపీ కొత్తగూడెం పట్టణ శాఖ మాజీ అధ్యక్షులు ఏమునూరి శివకృష్ణ ఆధ్వర్యంలో గాజుల రాజమ్ బస్తీకి చెందిన కార్యకర్తలు ఎంపీ రవిచంద్ర, పార్టీ జిల్లా శాఖ అధ్యక్షులు కాంతారావుల సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు.కొత్తగూడెం తెలంగాణ భవన్ లో గురువారం మధ్యాహ్నం రవిచంద్ర, కాంతారావులు శివకృష్ణ,ఆయన తల్లిదండ్రులు లక్ష్మయ్య, లక్ష్మీబాయి, వారి అనుచరులు నర్సింహా,కాళి మోహన్,నర్సమ్మ, ఫర్జానా,వంశీ, నారాయణ తదితరులకు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కాపు సీతామహాలక్ష్మీ, బండారు రుక్మేందర్,నవతన్,మిట్టపల్లి కిరణ్,అనుదీప్,తురక రాంకోటి తదితరులు పాల్గొన్నారు.అలాగే,బీజేపీని వీడి బీఆర్ఎస్ లో చేరిన వారిలో నవీన్,బిట్టు, ప్రవీణ్,ప్రమోద్ తదితరులతో పాటు పలువురు మైనారిటీ మహిళలు ఉన్నారు.ఈ సందర్భంగా "జై తెలంగాణ జైజై తెలంగాణ","వర్ధిల్లాలి వర్ధిల్లాలి బీఆర్ఎస్ వర్ధిల్లాలి","జిందాబాద్ జిందాబాద్ కేసీఆర్ నాయకత్వం జిందాబాద్","కారు గుర్తుకే మన ఓటు"అనే నినాదాలతో తెలంగాణ భవన్ పరిసరాలు హోరెత్తాయి.

# ఎదురుగుండ వెంకటేశ్వర స్వామి జాతరకు బస్సు సర్వీసు ఏర్పాటు



నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (నేటిశుభోదయ)జనవరి 29.: సిరికొండ మండలంలోని తూంపల్లి అటవీ ప్రాంతంలో వెలిసిన ఎదురుగుండ శ్రీ వెంకటేశ్వర స్వామి(కొత్త తిరుపతి) దేవస్థానంలో 28వ తేదీ బుధవారం రోజు నుండి 30వ తేదీ శనివారంవరకు మూడు రోజుల పాటు జాతర ఉత్సవాలు పురస్కరించుకుంటాయి అని భక్తుల సౌకర్యార్థం నిజామాబాద్-1డిపో వారు ప్రత్యేక బస్సు సర్వీసును ప్రారంభించారు. గురువారం నుంచి ఈ బస్సు భక్తులకు అందుబాటులోకి వచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. సర్వీస్ కొండాపూర్, తూంపల్లి గ్రామాల మీదుగా దేవస్థానం వద్దకు వెళుతుందని జాతరకు వచ్చే భక్తులు గమనించి ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## పురపాలక ఎన్నికల మీడియా కేంద్రాన్ని ప్రారంభించిన

**కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనుదీప్ దురిశెట్టి**



ఖమ్మం, నేటి శుభోదయ ::: కలెక్టరేట్ మొదటి అంతస్తు, ఎఫ్-3లో గల జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా కేంద్రాన్ని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనుదీప్ దురిశెట్టి గురువారం ప్రారంభించారు. పురపాలక ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో భాగంగా మీడియా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల పత్రికా ప్రకటనలు, సోషల్ మీడియా ప్రచారం పై మీడియా కేంద్రం ద్వారా నిఘా పెట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల సంబంధ సమాచారం మీడియా కు ఎప్పటికప్పుడు అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు. ప్రింట్ మీడియాలో ప్రచార ఖర్చుపై నిఘా, ఎలక్ట్రానిక్ మీడియా లో ప్రచార అనుమతులకు జిల్లా మీడియా సర్టిఫికేషన్ అండ్ మీడియా మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం.ఏ. గౌస్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మీడియా మానిటరింగ్ కమిటీ సభ్యులు, కార్యాలయ టైపిస్ట్ కె. ప్రవల్లిక, కంప్యూటర్ ఆపరేటర్లు నవీన్, హరీష్, సిబ్బంది తదితరులు ఉన్నారు.





# బీఆర్ఎస్, సీపీఎం పొత్తులో పోటీ చేసే అభ్యర్థులను ఆశీర్వదించండి

**మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు**
**అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది : మాజీ ఎంపీ నామ**
**పదేళ్ల కేసీఆర్ పాలనలోనే పట్టణాలు, పల్లెలు అభివృద్ధి జరిగాయి : మాజీ ఎంపీ నామ**
**రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం లో జరిగిన అభివృద్ధి శూన్యం : మాజీ ఎంపీ నామ**



ఖమ్మం, వైరా, నేటి శుభోదయ ::: ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలోని వైరా పట్టణ మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ల కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్, వైరా మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జి, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌తో కలిసి బీఆర్ఎస్ అభ్యర్థుల నామినేషన్ల కార్యక్రమంలో గురువారం బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ బీఆర్ఎస్,సీపీఎం పార్టీల పొత్తుతో పోటీ చేస్తున్న అభ్యర్థులను ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆయన విమర్శించారు. 420 హామీలు, ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందు ఉంచేందుకు 'బాకీ కార్డు'తో ప్రజల్లోకి వెళ్తున్నామని తెలిపారు. ఎన్నికల ప్రచారానికి వచ్చే కాంగ్రెస్ నాయకులను బాకీ కార్డుతో నిలదీయాలని ప్రజలకు సూచించారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో పట్టణాల్లో అభివృద్ధి శూన్యమని, కేసీఆర్ పాలనలోనే పట్టణాలు, పల్లెలు సమగ్రంగా అభివృద్ధి చెందాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ పట్ల ప్రజల్లో ఉన్న వ్యతిరేకతే బీఆర్ఎస్ పార్టీ విజయానికి కారణమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో వైరా పట్టణం గణనీయంగా అభివృద్ధి చెందిందని తెలిపారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో విద్యుత్ కోతలతో దుకాణాల ముందు జనరేటర్లు ఉండేవని, కేసీఆర్ పాలనలో కరెంట్ కోతలు లేకుండా 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించామని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో విద్య, వైద్యం, తాగునీరు, సాగునీటి రంగాల్లో విస్తృత అభివృద్ధి జరిగిందని నామ తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ శాసనసభ్యులు బానోత్ చంద్రావతి, సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సీపీఎం పార్టీ డివిజన్ సెక్రటరీ వీరభద్రం, నియోజకవర్గ నాయకురాలు బానోత్ మంజుల, బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు, వైరా రూరల్, పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మద్దెల రవి, మాజీ ఎంపీపీ కట్టా కృష్ణార్జునరావు, వనమా విశ్వేశ్వరరావు , బీఆర్ఎస్ ఖమ్మం కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, రఘునాథపాలెం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వీరునాయక్, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి, ముత్యాల వెంకట అప్పారావు, వైరా జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యులు షేక్ లాల్ మొహమ్మద్ పట్టణ మహిళా అధ్యక్షురాలు బానోత్ సక్కుబాయి, మాజీ కౌన్సిలర్లు, వైరా పట్టణ, రూరల్ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## డిబిటి తండాలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ధర్పల్లి మండలం (నేటిశుభోదయ)జనవరి 29.: ధర్పల్లి మండలం డిబిటి తండాలో కాంగ్రెస్ యువజన విభాగం అధ్యక్షుడు సురేందర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆదేశాల మేరకు ఒక్క లక్ష ఇరవై వేల రూపాయల విలువగల రెండు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే భూపతిరెడ్డిలను కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిబిటి తండా వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వీరపల్లి శంకరన్న చొరవతో రూ.5 కోట్ల బీటీ రోడ్డు

**కాంగ్రెస్ నేతల పర్యవేక్షణలో అభివృద్ధి పనుల పరిశీలన**



కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట మండల పరిధిలోని కాకునూరు నుంచి తొమ్మిది రేకుల వరకు రూ.5 కోట్ల వ్యయంతో చకచకా కొనసాగుతున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులను ఈరోజు మండల కాంగ్రెస్ నాయకులు కాంట్రాక్టర్ గోపాల్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మండల సమన్వయ కమిటీ సభ్యుడు బీసా కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనంతరం గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు వేగవంతమయ్యాయని తెలిపారు. ముఖ్యంగా నాణ్యమైన రోడ్డు నిర్మాణం వల్ల ప్రజల రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు ప్రమాదాలు గణనీయంగా తగ్గుతున్నాయని పేర్కొన్నారు. కాకునూరు నుంచి తొమ్మిది రేకుల రోడ్డు పూర్తయితే గ్రామాల మధ్య అనుసంధానం మరింత బలోపేతమవుతుందని అన్నారు. ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీరపల్లి శంకర్ కు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్ కు కేశంపేట మండల ప్రజలు, నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బొదనంపల్లి సర్పంచ్ ఎదిరే నాగేశ్వర్, మంగళ గూడ సర్పంచ్ కొట్టం నరేందర్ రెడ్డి, కాకునూరు మాజీ డిప్యూటీ సర్పంచ్ తైద పర్వతాలు, నాయకులు విజయ రెడ్డి, ఐలాపురం హరీశ్వర్ రెడ్డి, కోడూరు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## 'కొంతమూరు శ్రీ వారాహి దేవి ఆలయ ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమశీలో పాల్గొన్న రామసేన అధ్యక్షులు 'కంబాల శ్రీనివాసరావు'

**అన్న సమారాధన కార్యక్రమానికి లక్ష రూపాయలు విరాళం..**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);: తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం కొంతమూరు గ్రామంలో వెలసిన శ్రీ వారహిదేవి ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి పూలమాలలతో సత్కరించారు. శ్రీనివాసరావు ఆలయంలో శ్రీ వారాహి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన మహా అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని, అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి, భక్తులకు వడ్డించారు. ఈ అన్నసమారాధన కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు ఒక లక్ష రూపాయలు విరాళం కమిటీ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, రామసేన సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# సీఎం కప్ కార్పొరేషన్ స్థాయి క్రీడలు ప్రారంభం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ స్థాయి సీఎం కప్ క్రీడలు జనవరి 29 2026న సర్దార్ పటేల్ స్టేడియంలో అట్టహాసంగా డివైఎస్ఓ సునీల్ రెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార్, డిప్యూటీ కమిషనర్ కే. శ్రీనివాస్ రావు, మండల విద్యాశాఖ అధికారిణి శైలజలక్ష్మి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించినట్లు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ బియ్యని కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. మొదటిరోజు కబడ్డీ కోకో వాలీబాల్ క్రీడలు ప్రారంభమయ్యాయని 125 మంది బాలికలు, 327 మంది బాలురు మొత్తం 452 మంది పాల్గొన్నారన్నారని, ఈరోజు కబడ్డీ కోకో వాలీబాల్ సెమీఫైనల్స్ ఫైనల్స్ కు చేరుకున్నాయని , జనవరి 30న కబడ్డీ కోకో వాలీబాల్ సెమీఫైనల్స్ మరియు ఫైనల్స్ తో పాటు చెస్ మరియు కరాటే ఈవెంట్స్ జరగనున్నాయని, 31న అథ్లెటిక్స్ మరియు ఫుట్బాల్ క్రీడలు జరుగుతాయని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని అఫీషియల్స్ పారిజాత, లాలయ్య, నాగుల మీద, రాము, రోజా, విజయకుమారి, సంపత్, నాగప్రసాద్, మల్లయ్య నాగరాజు, రజిత, సిఎం కప్ ఇంచార్జ్ ఆదర్శ్ కుమార్, అసిస్టెంట్ కమిషనర్ అనిల్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారని వారు తెలియజేశారు.



## శ్రీ దక్షిణముఖ దాసాంజనేయ స్వామి ఆలయంలో సీతారామచంద్ర స్వామి వారి కల్యాణ మహోత్సవం

వైరా, నేటి శుభోదయ ::: వైరాలోని చెరువుగట్టు అలుకుల వద్ద ఉన్న శ్రీ దక్షిణముఖ దాసాంజనేయ స్వామి ఆలయంలో స్వస్తి శ్రీ చాంద్రమానైన శ్రీ విశ్వ వసు నామ సంవత్సర మాఘ మాస శుద్ధ పౌర్ణమి రోజున ది 1.2 26 ఆదివారం రోజున స్వామి ఆలయంలో హనుమాన్ చాలీసా శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలియజేశారు ఉదయం ఏడు గంటల 15 నిమిషాలకు పంచామృత సహిత పలరా సాభిషేకాలు అష్టోత్తర పూజా కార్యక్రమాలు 9 గంటలకు హ నుమాన చాలి సా భజన కార్యక్రమం ఉదయం 10:30 గంటలకు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం బ్రహ్మశ్రీ తాటికొండాల ఆదిత్య అనంతరామశర్మచే నిర్వహిస్తున్నామని వారు తెలిపారు అనంతరం మధ్యాహ్నం 12:30 గంటలకు అన్న ప్రసాద్ వి తరణ కార్యక్రమం ఉంటుందని కమిటీ తెలియజేసింది వైరా ప్రాజెక్టు పరిసర గ్రామాల భక్తులు ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాల్సిందిగా శ్రీ దక్షిణముఖ దాస్ ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ తెలియజేసింది స్వామి వారి కళ్యాణం హనుమాన్ చాలీసా అన్నప్రసాద వితరణ కార్యక్రమాలకు భక్తులు విరాళాలు అందించవలసిందిగా కమిటీ తెలిపింది.

## అమరావతి సెక్రటరేట్లోలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ్ నారాయణ రెడ్డిని కలిసి, పలు వినతులు సమర్పించిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ..

### ఎమ్మెల్యే బలరామకృష్ణ విజ్ఞాపణలపై సానుకూలంగా స్పందించిన మంత్రి రామనారాయణ రెడ్డి..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం లోని వివిధ దేవాలయాలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి అనం రామనారాయణ రెడ్డి, ఎండోమెంట్ కమీషనర్ రామచంద్ర మోహన్ ను రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ బుధవారం కలిసి పలు వినతులు అందించారు. త్వరితగతిన వీటిని పూర్తి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే వారికి విజ్ఞప్తి చేసారు.

వాటిలో ప్రధాన మైనవికి ; పుష్కరాలు-2027 క్రింద నియోజకవర్గం లోని దేవాలయాల అభివృద్ధికి ప్రస్తుతం ప్రతిపాదించిన రూ.98 లక్షలు గాకుండా మరో రూ.6.34 కోట్లు మంజూరు చేయాలని వినతిపత్రం అందచేశారు. 'ప్రసాద్' పథకం ద్వారా కోరుకొండ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయ అభివృద్ధికి రూ 36 కోట్లు మంజూరు చేయాలని వినతిపత్రం అందచేశారు. శ్రీ రంగనాథ స్వామి దేవాలయ పునర్నిర్మాణానికి రూ.60.00 లక్షలు మంజూరు చేయాలని వినతిపత్రం అందచేశారు. కనుపూరు మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధికి రూ 20.00 కోట్లు మంజూరు చేయాలని వినతిపత్రం అందచేశారు. 63 దేవాలయాలకు ధూప దీప నైవేద్యం పథకం (డీ.డీ.ఎన్.ఎస్) క్రింద మంజూరు కోసం విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు 'బత్తుల' వినతులకు మంత్రి వర్యులు, కమిషనర్ సానుకూలంగా స్పందించారు..



## కూలీలతో వెళుతున్న ఆటోను వెనకనుండి ఢీ కొట్టిన లారీ

### మహిళలకు తీవ్ర గాయాలు
### పలువురు కూలీలకు స్వల్ప గాయాలు



వైరా, నేటి శుభోదయ ::: వైరా మండలం స్టేజీ పినపాక బ్రిడ్జిపై కూలీలతో వెళుతున్న ఆటోను వెనకనుంచి లారీ ఢీకొట్టంతో ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురు మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. పలువురు కూలీలు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. కొణిజర్ల మండలం గోపవరం గ్రామానికి చెందిన కూలీలు తల్లాడ మండలం మంగాపురం గ్రామంలో మొక్కజొన్న పీకలు తొలగించేందుకు 15 మంది కూలీలతో ఆటో వెళుతుండగా బ్రిడ్జిపై గుంట ఉండటంతో ఆటోను స్లో చేస్తుండగా వెనక నుంచి అతివేగంగా వస్తున్న లారీ ఆటో ఢీ కొట్టింది, ఆటోలో వెనుక కూర్చున్న ముగ్గురు మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. ఆటోలు ప్రయాణిస్తున్న పలువురికి స్వల్ప గాయాలు అయ్యాయి. ప్రమాద సంఘటనపై స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో స్థలానికి ఎస్సై రామారావు బ్లూ కోట్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ డ్రైవర్ కిషోర్ గాయపడ్డ మహిళలను 108 ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పిందని కూలీలు ఊపిరి పీల్చుకున్నారు.



## పేదింటి నుండి పిహెచ్ డి దాకా

### యాడికికి చెందిన నాగేంద్రకు వెల్స్ యునివర్సిటీ నుండి పిహెచ్ డి




యాడికి జనవరి 29 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక: పేదింటి నుండి కష్టపడి చదువుకుంటూ పీహెచ్ డి పట్టా పొందాడు యాడికిలోని అంబేద్కర్ కాలనికి చెందిన యువకుడి నాగేంద్ర. చెన్నైలోని ప్రముఖ వెల్స్ విశ్వ విద్యాలయం నుండి పీహెచ్డీ చేశారు. క్రమశిక్షణ, సంకల్పం, సాదా,సీదా జీవనవిధానం, పేద కుటుంబనేపథ్యంలో ఆయన పి హెచ్ డి పొందడం అభినందనీయం.పట్టుదలే ఆయుధంగా సమస్యలకు తలోగ్గక లక్ష్య సాధన, తెలివితేటలతో ప్రముఖ వెల్స్ విశ్వ విద్యాలాయం నుండి డాక్టరేట్ అందుకునే ఎత్తుకు ఎదిగాడు నాగేంద్ర. నాగేంద్ర తన స్కూల్ విద్యని యాడికి జిల్లా పరిషత్ హైస్కూల్ లో, డిప్లొమాను గవర్నమెంట్ పాలిటెక్నిక్ ప్రొద్దటూరులో, బి.టెక్ ను ప్రొద్దుటూరు లో వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజీలో, ఎం.టెక్.ను జెఎన్టియు అనంత పురం లో చేశాడు."గ్రిడ్ ఇంటరఫేస్డ్ హైబ్రిడ్ వాటర్ పంపింగ్ సిస్టమ్ విత్ ఇంటిలెజెంట్ కంట్రోల్లర్స్" అనే అంశం పైన నాగేంద్ర చేసిన పరిశోధనలకు గాను వెల్స్ ప్రముఖ విశ్వావిద్యాలయం నుండి డాక్టరేట్ ప్రదానం చేసింది. గురువారం చెన్నైలో వెల్స్ విశ్వ విద్యాలయంలో నాగేంద్ర డాక్టరేట్ పట్టా అందుకున్నాడు.యాడికికి చెందిన నాగేంద్ర డాక్టరేట్ పట్టా అందుకోవడంపై పలువురు స్థానికులు హర్షం చేశారు..

## కోదాడ మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ దూరం



కోదాడ, నేటి శుభోదయ ::: కోదాడలో త్వరలో జరగబోవు మున్సిపాలిటీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పాల్గొనటానికి పార్టీ అధిష్టానం నుండి ఎలాంటి అనుమతి లేదని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు తెలిపారు. తాను గత మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ నుండి కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసానని, ఈసారి కూడా పోటీ చేయాలనే ఆలోచనతో అన్నింటా తయారైనప్పటికీ పార్టీ అధిష్టానం అనుమతి రాక పోవటంతో క్రమశిక్షణ గల కార్యకర్తగా ఆలోచనను విరమించుకొన్నట్లు తెలిపారు. అలాగే ఏ పార్టీకి అధికారికంగా మద్దతు పార్టీ అధిష్టానం మద్దతు తెలుపట్లేదని, కాంగ్రెస్ కు మద్దతు అనే ప్రచారంలో ఎలాంటి నిజం లేదని, అదంతా అబద్ధం, అవాస్తవమని తెలిపారు.

## ఏపీ హోంగార్డు ఆస్తులు రూ.20 కోట్లు



విజయనగరం, నేటి శుభోదయ ::: ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారన్న ఆరోపణలతో విజయనగరం హోంగార్డు ఎన్. శ్రీనివాసరావు నివాసాల్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. సుమారు రూ.20 కోట్ల విలువైన నగదు, బంగారం, భూముల పత్రాలను అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది. విజయనగరం, విశాఖలోని నాలుగు ప్రాంతాల్లో ఏకకాలంలో ఈ తనిఖీలు చేపట్టారు. ఒక సామాన్య ఉద్యోగి ఇంత భారీ మొత్తంలో ఆస్తులు ఎలా సంపాదించారనే కోణంలో ఏసీబీ లోతుగా విచారణ జరుపుతోంది.

# ఇప్పటివరకు 80 లక్షల మంది దర్శనం

### సమ్మక్క గద్దె చేరుకునే సమయానికి కోటికి మించే అవకాశం
### - మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



మేడారం, నేటి శుభోదయ ::: (మాధవరావు యెగినాటి, "నేటి శుభోదయ" తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: మేడారం సమ్మక్క--సారక్క మహా జాతరలో భక్తుల తాకిడి గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మేడారంలో మీడియాతో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గురువారం నాటికి దాదాపు 80 లక్షల మంది భక్తులు దర్శనం చేసుకున్నారని, సమ్మక్క గద్దెపైకి వచ్చే సమయానికి ఈ సంఖ్య కోటికి మించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ తదితర పొరుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు మేడారానికి తరలివస్తున్నారని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తోందని మంత్రి స్పష్టం చేశారు. మేడారం జాతర శాశ్వత అభివృద్ధి కోసం ఇప్పటికే 29 ఎకరాల భూమిని సేకరించామని, మరో 41 ఎకరాల భూసేకరణ ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి తెలిపారు. మొత్తంగా సుమారు 70 ఎకరాల విస్తీర్ణంలో శాశ్వత మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ ప్రాంతంలో శాశ్వతంగా కాటేజీలు, ఫంక్షన్ హాళ్లు, మరిన్ని మరుగుదొడ్లు, స్నానపు గదులు నిర్మించనున్నట్లు వివరించారు. దక్షిణ భారత కుంభమేళాగా పేరొందిన మేడారం జాతర ప్రాధాన్యతను మరింత పెంచేందుకు బాసర నుంచి భద్రాచలం వరకు రూ.2,500 కోట్ల వ్యయంతో టెంపుల్ సర్క్యూట్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మంత్రి తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని ప్రముఖ ఆలయాల అభివృద్ధిలో మేడారం ఆలయాన్ని కూడా భాగంగా చేర్చనున్నట్లు ఆయన ప్రకటించారు. జంపన్న వాగులో ఏడాది పొడవునా నీరు ఉండేలా చర్యలు తీసు కుంటున్నామని మంత్రి తెలిపారు. ఇందుకోసం రామప్ప--లక్నవరం--జంపన్న వాగు వరకు పైప్‌లైన్ ద్వారా నీటిని తరలించే ప్రాజెక్టును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని, వాగుపై చెక్‌డ్యామ్‌లు నిర్మించి శాశ్వత నీటి నిల్వకు ప్రణాళిక రూపొందిస్తున్నామని చెప్పారు. మేడారం ప్రాంతానికి ఇప్పటికే ఒక సమగ్ర మాస్టర్ ప్లాన్ సిద్ధమైందని, దాని ప్రకారం అంతర్గత రోడ్ల అభివృద్ధి, ఎకో పార్కుల ఏర్పాటు, పర్యాటక సౌకర్యాల విస్తరణ చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు. సోషల్ మీడియాలో వస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని భక్తులకు మంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ ఈసారి గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ రెండు రోజుల్లోనే 70 నుంచి 80 లక్షల మంది భక్తులు ఇప్పటికే దర్శనం చేసుకున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పంతో, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పర్యవేక్షణలో అత్యంత తక్కువ సమయంలో ఆలయ అభివృద్ధి పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. గతంలో ఇరుకైన రోడ్ల కారణంగా ఇబ్బందులు ఉండేవని, ఈసారి ఫోర్-లేన్ రోడ్లతో రాకపోకలు చాలా సులభమయ్యాయని తెలిపారు. భవిష్యత్తులో శాశ్వత తాగునీటి వ్యవస్థతో పాటు భారీ సంఖ్యలో శాశ్వత మరుగుదొడ్ల నిర్మాణం అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని విస్తృతంగా చెట్ల పెంపకం చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. జాతర విజయవంతానికి సహకరించిన రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికార యంత్రాంగం, మీడియా మిత్రులకు సీతక్క అభినందనలు తెలిపారు. శనివారం సాయంత్రం 4 గంటలకు తల్లులు గద్దెల నుంచి తిరిగి వనప్రవేశం చేయనున్నారని, అప్పటివరకు భక్తులు ఓపికతో దర్శనాలు చేసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

## ప్రియదర్శిని కళాశాలలో సాయుధ దళాల పతాక దినోత్సవ నిధి సేకరణ




ఖమ్మం, నేటి శుభోదయ ::: దేశ రక్షణలో తమ ప్రాణాలను అర్పించిన అమర జవాన్ల త్యాగాలను స్మరించుకుంటూ, సైనిక సంక్షేమానికి తోడ్పాటుగా ప్రియదర్శిని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ కళాశాలలో సాయుధ దళాల పతాక దినోత్సవ నిధి సేకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ దేశ సరిహద్దులను కాపాడుతున్న సైనికుల సేవలు ప్రతి భారతీయునికి గర్వకారణమని పేర్కొన్నారు. సైనికులు, మాజీ సైనికులు మరియు వారి కుటుంబాల సంక్షేమార్థం నిర్వహించే పతాక దినోత్సవ నిధి సేకరణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పతాక దినోత్సవ నిధి ద్వారా సాయుధ దళాలకు అవసరమైన సహాయం అందించడంతో పాటు, వీర జవాన్ల కుటుంబాలకు భరోసా కలుగుతుందని ఆయన తెలిపారు. ప్రిన్సిపల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ ఈ పతాక దినోత్సవం ద్వారా మన దేశ రక్షణలో ప్రాణాలను అర్పించిన అమర జవాన్లను స్మరించుకుంటూ, ప్రస్తుతం సేవలందిస్తున్న సైనికులకు మరియు మాజీ సైనికులకు, వారి కుటుంబాలకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు పతాక దినోత్సవ నిధి సేకరణ చేయడం జరుగుతుందని, విద్యార్థులు యువతగా దేశ భవిష్యత్తును నిర్మించే శక్తి ఉందని, ఈ తరుణంలో విద్యార్థుల్లో దేశభక్తి భావం, బాధ్యత, సేవా దృక్పథం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని, మనం అందించే చిన్న సహాయం కూడా జవాన్ల కుటుంబాలకు పెద్ద భరోసాగా మారుతుందని తెలిపారు. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ పతాక దినోత్సవ నిధి సేకరణ ద్వారా అమర జవాన్ల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు, మాజీ సైనికులు మరియు వారి ఆధారితులకు అవసరమైన సంక్షేమ కార్యక్రమాలకు మద్దతు లభిస్తుందని, ఇది కేవలం విరాళం మాత్రమే కాకుండా, దేశ రక్షకుల పట్ల మన కృతజ్ఞతాభావానికి ప్రతీక అని, విద్యార్థులు సమాజానికి సేవ చేయాల్సిన బాధ్యతను గుర్తించి, దేశభక్తి భావాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని , ఇలాంటి కార్యక్రమాల్లో యువత చురుకుగా పాల్గొనడం ద్వారా వారిలో నాయకత్వ లక్షణాలు, సేవా మనస్కత, జాతీయ ఐక్యత బలపడతాయని తెలిపారు. కార్యక్రమంలో కళాశాలకు చెందిన వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శివరామకృష్ణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.






## 301 బార్ లైసెన్స్లలకు రీ-నోటిఫికేషన్

### 2025-28 బార్ పాలసీ కింద తాజా డ్రా ఆఫ్ లాట్స్‌కు షెడ్యూల్ విడుదల

అమరావతి, నేటి శుభోదయ ::: 2025--28 నూతన బార్ పాలసీ కింద రాష్ట్రవ్యాప్తంగా 301 ఓపెన్ కేటగిరీ బార్ లైసెన్సులను మళ్లీ నోటిఫై చేయాలని నిర్ణయించినట్లు ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ శ్రీధర్ చామకూరి ప్రకటించారు. డ్రా ఆఫ్ లాట్స్ విధానంలో ఇప్పటికే ఓపెన్ కేటగిరీలో 541 బార్లు, రిజర్వ్ కేటగిరీలో 84 బార్లు కేటాయించబడినప్పటికీ, 299 బార్లు ఇంకా కేటాయింపు పూర్తి కాలేదని చెప్పారు. గుంటూరు, ఎన్‌టీఆర్ జిల్లాల్లో ఒక్కొక్కటి చొప్పున రెండు బార్లకు రీ-నోటిఫికేషన్‌కు అనుమతి ఇవ్వడంతో, మొత్తం 301 బార్లను మళ్లీ నోటిఫై చేయనున్నట్లు డైరెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. జిల్లాల వారీగా రీ-నోటిఫికేషన్ చేయనున్న బార్లలో ఎన్‌టీఆర్ (55), విశాఖపట్నం (52), గుంటూరు (42), ఎస్పీఎస్ నెల్లూరు (27), పల్నాడు (22), విజయనగరం (11), కృష్ణా (11), శ్రీకాకుళం (10), బాపట్ల (8), కాకినాడ (8), అనంతపురం (7), ఏలూరు (7), కడప (6), తూర్పు గోదావరి (5), కోనసీమ (5), చిత్తూరు (4), పీవీపీ మణ్యం (4), తిరుపతి (4), ప్రకాశం (3), అనకాపల్లి (2), కర్నూలు (2), శ్రీ సత్యసాయి (2), నంద్యాల (1), అన్నమయ్య (1) జిల్లాలు ఉన్నాయి. ఏఎస్‌ఆర్ పాడేరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఈ దశలో రీ-నోటిఫికేషన్ లేదు. డైరెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ అప్లికేషన్ ప్రక్రియను అనుసరించి జిల్లా గెజెట్లలో బార్ల జాబితా ఇప్పటికే ప్రచురించామని, తదనుగుణంగా దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమవుతుందని తెలిపారు. ఆన్‌లైన్ / హైబ్రిడ్ / ఆఫ్‌లైన్ విధానాల్లో ఫిబ్రవరి 4, 2026 సాయంత్రం 6 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 5, 2026 ఉదయం 8 గంటలకు జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో డ్రా ఆఫ్ లాట్స్ నిర్వహించ బడతాయని, అదే రోజు ఎంపికైన వారికి తాత్కాలిక లైసెన్సుల మంజూరుపై సమాచారం అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత జిల్లా ఎక్సైజ్ అధికారులు నిబంధనలను కచ్చితంగా పాటించాలని డైరెక్టర్ శ్రీధర్ ఆదేశించారు.

## సమస్యలు పరిష్కరిస్తా అభివృద్ధి చూపిస్తా

### కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అర్ద సుధాకర్ రెడ్డి



నేటి శుభోదయ వికారాబాద్ 29 జనవరి : వికారాబాద్ 10వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అర్థ సుధాకర్ రెడ్డి నిర్వహించిన ఇంటింటి ప్రచారం ప్రజలలో మంచి స్పందనను పొందింది. ఈ ప్రచారంలో, ఆయన పర్యటించిన అనంతగిరిపల్లి వార్డులో ప్రజలతో నేరుగా సంబంధం పెంచి, ప్రస్తుత ప్రభుత్వ పథకాలను వివరించి, ప్రజల సమస్యలను అంగీకరించి వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని హామీ ఇచ్చారు. సుధాకర్ రెడ్డి తన అభ్యర్థిత్వంపై మాట్లాడుతూ, "వికారాబాద్ 10వ వార్డులో నాకు అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించాలి," అన్నారు. ఆయన అభిప్రాయం ప్రకారం, ప్రజల సమస్యలు పరిష్కరించడం మాత్రమే తన ప్రథమ లక్ష్యం. ఈ సందర్భంగా, సుధాకర్ రెడ్డి తన అభ్యర్థిత్వం మీద గట్టి నమ్మకాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్యంగా వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అర్థ సుధాకర్ రెడ్డి మరియు రెడ్యానాయక్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సుదీర్ఘమైన చర్చలు, సమస్యల పరిష్కారానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో కొనసాగించబడతాయని ఆయన తెలిపారు. ఈ ప్రచారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో ప్రజల మధ్య అవగాహనను పెంచడానికి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం చేస్తున్నారు



## ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ చేసిన డి.ఎం.హెచ్.ఓ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం పట్టణంలోని ల్యాబ్--5 డయాగ్నోస్టిక్ సెంటర్, శ్రీ రామ కిడ్నీ, వంధ్యత్వం, ల్యాపరోస్కోపీ హాస్పిటల్ లతో పాటు మామిళ్లగూడెంలోని ప్రవీణ ఫెర్టిలిటీ సెంటర్ లను జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ డి. రామారావు సందర్శించి స్కానింగ్ మెషీన్లను, రికార్డులను పరిశీలించారు. ప్రైవేట్ వైద్య సంస్థలు తప్పనిసరిగా క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం (సిఈఏ) మరియు పి.సి.పి.ఎన్.డి.టి. చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్ నమోదు చేసుకోవాలని, నిబంధనల ఉల్లంఘనలను తీవ్రంగా పరిగణించి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హాస్పిటల్ మేనేజ్‌మెంట్ డాక్టర్ ప్రవీణ, డాక్టర్ శ్రీకళ తమ హాస్పటల్ లలో నిర్వహిస్తున్న రికార్డులు, రిజిస్టర్లు డీ.ఎం.హెచ్.ఓ. కు చూపించారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అరుణ, హెచ్.ఈ.ఈ.ఓ. రవికుమార్, డీ.పీ.ఓ. దుర్గ తదితరులు డి.ఎం.హెచ్.ఓ.తో పాల్గొన్నారు.



## ఆర్.బి.ఎస్.కె సిబ్బందికి సమీక్షా సమావేశం నిర్వహించిన

### - డా చందు నాయక్




ఖమ్మం , నేటి శుభోదయ ::: ఖమ్మం కలెక్టర్ స్ఫూర్తి సమావేశ మందిరంలో జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖలో ఆర్.బి.ఎస్.కె (రాష్ట్రీయ బాల్ స్వస్థ్య కార్యక్రమం) విభాగంలో డి.ఈ.ఐ.సి. (డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్) లలో పనిచేస్తున్న మెడికల్ ఆఫీసర్లు, నర్సింగ్ ఆఫీసర్లు, ఫార్మాసిస్టులు, ఎ.ఎన్.ఎం. లకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చందు నాయక్, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డాక్టర్ ప్రదీప్ కుమార్ లు సమీక్షా సమావేశం నిర్వహించారు. విధుల్లో సమయపాలన పాటించాలని, ఉదయం 9.00 గంటల నుండి సాయింత్రం 4.00 గంటల వరకు విధులు నిర్వర్తించాలని, చాలామంది నిఘా ఆఫీసర్లు మీ విధుల్ని పర్యవేక్షణ చేస్తున్నారని, ఆధార్ బేస్డ్ అటెండెన్స్ ఆప్ ద్వారా తప్పక ప్రతీరోజు అటెండెన్స్ వేసి రిజిస్టర్ లో సంతకం చేసి కేటాయించిన క్షేత్రస్థాయి విధులలకు వెళ్లాలని, సి.ఎల్. కోసం ముందస్తు అనుమతి తీసుకోవాలని, విధుల్లో క్రమశిక్షణ చాలా అవసరమని, ఆన్లైన్, ఆఫ్లైన్ రికార్డులు, రిజిస్టర్లు తప్పక మెయింటైన్ చేయాలనీ, ప్రోగ్రాం ఆఫీసర్లు మీ విధుల్ని పర్యవేక్షణ చేస్తారని అడిషనల్ డి.ఎం.హెచ్.ఓ. డాక్టర్ చందు నాయక్ తెలిపారు. సమావేశంలో ఆర్.బి.ఎస్.కె. మెడికల్ ఆఫీసర్లు, నర్సింగ్ ఆఫీసర్లు, ఫార్మసీ ఆఫీసర్లు, ఎ. ఎన్. ఎం.లు పాల్గొన్నారు.

## బోయినపల్లి వినోద్ రావుకు శుభాకాంక్షలు తెలిపిన

### శ్రీ సాయి కృప వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల

నేటి శుభోదయ జనవరి 29 శేరి లింగంపల్లి : తెలంగాణ రాష్ట్ర ఓసి జేఏసీ ఈడబ్ల్యుసి కొనసాగుతుండగా అలాగే శేరి లింగంపల్లి అధ్యక్షులుగా బోయినపల్లి వినోద్ రావు నియమితులైన సందర్భంగా గురువారం మదీనాగూడ లోని ఆయన నివాసంలో శ్రీ సాయి కృప వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీ సాయి కృప వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నాగేశ్వరరావు, సురేష్ బాబు, రవి చందర్, బలవంత రెడ్డి, సంజీవరావు, అజయ్, కృష్ణారెడ్డి, కాంతారావు, రాము, సత్యనారాయణ, కాంతి రాజు, లక్ష్మీనారాయణ, సాదిక్, బినయ్ కొల్లి, మురళీకృష్ణ, రమేష్ దండే పలువురు పాల్గొన్నారు

## సజావుగా సాగుతున్న నామినేషన్ల ప్రక్రియ.....

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్



మంథని / రామగుండం, జనవరి- 29, నేటిశుభోదయ : పురపాలక ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ జిల్లాలో సజావుగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముబారక్ నగర్, సప్తగిరి కాలనీలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న 60 డివిజన్ లకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ కోసం రామగుండంలో 8 కేంద్రాలను ఏర్పాటు చేశామని, పురపాలక ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా జరుగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. జనవరి 30 వరకు నామినేషన్లను స్వీకరిస్తామని, జనవరి 31న నామినేషన్ల పరిశీలన పూర్తి చేసి సరిగ్గా నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తామని తెలిపారు. నామినేషన్ తిరస్కరించిన అభ్యర్థులు ఫిబ్రవరి 1న సాయంత్రం 5 గంటల వరకు అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, సదరు అప్పీల్స్ ను ఫిబ్రవరి 2న పరిష్కరిస్తామని, ఫిబ్రవరి 3 మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 3 సాయంత్రం పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రకటిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### శంషాబాద్ ఇన్ఫాంట్ జీసస్ ఇంటర్నేషనల్ స్కూల్ లో ఘనంగా 'చీఫ్ మినిస్టర్ కప్ - 2025-26 క్రీడలు:ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





రాజేంద్రనగర్,జనవరి 29 (నేటిశుభోదయ):రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో శంషాబాద్ మున్సిపల్ ఇన్ఫాంట్ జీసస్ ఇంటర్నేషనల్ స్కూల్ లో క్రీడా ఉత్తేజిత కార్యక్రమాలు ఉత్సాహంగా జరిగాయి..క్రీడా స్ఫూర్తితో ముందుకు..తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ రంగారెడ్డి జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్ కప్-2025-26లో భాగంగా శంషాబాద్ మున్సిపల్ ఇన్ఫాంట్ జీసస్ ఇంటర్నేషనల్ స్కూల్ లో క్రీడాపోటీలు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు.గ్రామీణ స్థాయి నుండి ప్రపంచ స్థాయి విజేతల వరకు అనే నినాదంతో జరుగుతున్న క్రీడాలలో భాగంగా స్థానిక నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ..యువత క్రీడల్లో రాణించి రాష్ట్రానికి,దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, క్రీడాకారులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మంథని 9వ వార్డులో బొబ్బిలి కవితశ్రీధర్ నామినేషన్



మంథని,జనవరి-29 నేటి శుభోదయ: మంథని మున్సిపల్ ఎన్నికల్లో 9వ వార్డు సభ్యులుగా బొబ్బిలి కవిత-శ్రీధర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గురువారం నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు, శ్రీను బాబు సహకారంతో తొమ్మిదో వార్డులో బరిలో నిలిచామని, వార్డు ప్రజలు ఆశీర్వదిస్తే మంత్రి సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

### త్రివేణి టాలెంట్ స్కూల్స్ డైరెక్టర్ డాక్టర్ జి. వీరేంద్ర చౌదరి కి ప్రతిష్టాత్మక 'రవీంద్రనాథ్ ఠాగూర్ నేషనల్ డైరెక్టర్స్ అవార్డు-2026' ప్రదానం




ఖమ్మం, నేటి శుభోదయ ::: విద్యా రంగంలో విశేష కృషి చేస్తున్న త్రివేణి టాలెంట్ స్కూల్స్ డైరెక్టర్ డాక్టర్ జి. వీరేంద్ర చౌదరి ని అత్యున్నత పురస్కారం వరించింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ధృవీకరించిన,ఈయూ మీడియా ఆధ్వర్యంలో బెంగళూరు లో నిర్వహించిన 'ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ కాంక్లేవ్'లో ఆయనకు "రవీంద్రనాథ్ ఠాగూర్ నేషనల్ డైరెక్టర్స్ అవార్డు-2026" అందజేసారు. విద్యాబోధనలో వినూత్న పంథాను అనుసరిస్తూ, విద్యార్థుల సమగ్ర వికాసానికి త్రివేణి విద్యా సంస్థలు చేస్తున్న కృషిని గుర్తిస్తూ ఈ అవార్డును ప్రదానం చేశారు. త్రివేణి టాలెంట్ స్కూల్స్ ద్వారా ఐఐటి, నీట్ ఫౌండేషన్ కోర్సులలో నాణ్యమైన విద్యను అందిస్తూ, వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నారు. "యువతను కేవలం చదువులో మాత్రమే కాకుండా, క్రమశిక్షణ, నైపుణ్యాలతో కూడిన పౌరులుగా తీర్చిదిద్దడమే త్రివేణి విద్యా సంస్థల లక్ష్యం" అని ఈ అవార్డు అందుకున్న సందర్భంగా డాక్టర్ వీరేంద్ర చౌదరి తెలియచేశారు. ఈ గౌరవ ప్రదమైన అవార్డు దక్కడం పట్ల త్రివేణి పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ డైరెక్టర్ డాక్టర్ జి. వీరేంద్ర చౌదరి కి అభినందనలు తెలియజేశారు.

## మహిళా నాయకత్వానికి బలంగా గుండె రాణి జన్మదిన వేడుకలు



కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట మండలం పాపిరెడ్డి గూడ గ్రామంలో గురువారం కేశంపేట మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు గుండె రాణి స్వగృహంలో ఆమె పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు గుండె రాణి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని హృదయపూర్వకంగా ఆశీర్వదించారు. ప్రజాసేవ పట్ల ఆమె చూపుతున్న నిబద్ధత, మహిళల సాధికారతకు అందిస్తున్న సేవలు ప్రశంసనీయం అని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యుడు బీస కరుణాకర్ రెడ్డి, బొదునంపల్లి సర్పంచ్ ఎదిరె నాగేశ్వర్, నాయకులు చేవెళ్ల నరసింహులు, రావుల పెంటయ్య, కోడూరు రాములు, హరీశ్వర్ రెడ్డి, పంది లింగం, భీమయ్య, చిర్ర శీను, కోడూరు నర్సింలు, మధునాల శివనందు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంబరాలు జరిపారు

# వంద శాతం పిల్లల పఠనా సామర్థ్యం పెంచాలి

### ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ప్రతి రోజు మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు ఎవ్రీ చైల్డ్ రీడ్స్ క్లాసులు నిర్వహించాలి

### ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంపై భక్తరామదాసు కళాక్షేత్రంలో విద్యాశాఖ అధికారులు, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్




ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు వంద శాతం ఇంగ్లీష్ పఠనా సామర్థ్యం ఉండాలనే ఉద్దేశ్యంతో రూపొందించిన ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని



పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం స్థానిక శ్రీ భక్తరామదాసు కళాక్షేత్రం లో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీజ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి విద్యాశాఖ అధికారులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయు లతో ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలాల్లో స్కూల్స్ వారిగా విద్యార్థుల పఠనా సామర్థ్యం ఫలితాలపై సమీక్షిస్తూ, ప్రధానోపాధ్యాయులు, మండల విద్యశాఖ అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని ప్రతి రోజు గంట సమయం ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థుల రీడింగ్ స్కిల్స్ పెంచేందుకు ఉపాధ్యాయులు పట్టుదలతో కృషి చేయాలని అన్నారు. ప్రతి రోజు మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు గంట సేపు ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 5వ తరగతి చదివే పిల్లలకు ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలు చేస్తూ, ప్రతి ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని సూచించారు. ఈసిఆర్ ప్రారంభించిన మొదటి వారం నుండి విద్యార్థుల హాజరు శాతం పెరిగిందని, ఇది పిల్లలకు జీవిత కాలం ఉపయోగపడే సామర్థ్యాన్ని మనం అందిస్తున్నామని తెలిపారు. రెండవ దశ ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలులో పదాలు చదివే సామర్థ్యం ఉన్న పిల్లలు వ్యాఖ్యలు చదివేలా, అక్షరాలను చదివే పిల్లలు పదాలు చదివేలా సామర్థ్య పెంపుకు కృషి చేస్తూ మంచి ఫలితాలను అందిస్తున్న ఉపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు. రాబోయే నెల రోజుల వ్యవధిలో 75 శాతం విద్యార్థులకు వ్యాఖ్యలు చదివే సామర్థ్యం రావాలని కలెక్టర్ అన్నారు. ఆంగ్ల భాష ఫోనెటిక్స్ బేసిక్ గా ప్రతి ఆంగ్ల అక్షరం ఎటువంటి సౌండ్ చేస్తుంది అనేది విద్యార్థులకు తెలిసేలా ఉపాధ్యాయుల బోధన ఉండాలని అన్నారు. ప్రతిరోజు టీచర్ ఆక్టివిటీ, స్టూడెంట్ ఆక్టివిటీ, ఒక స్టోరీ చెబుతూ పిల్లలను ఇంట్రాక్ట్ చేస్తూ మెటీరియల్ లో పిల్లలకు నేర్పే పదాలను ఉపయోగిస్తూ పదాలు నేర్పిన తర్వాత మెల్లగా పిల్లలతో ఆ స్టోరీలు చదివించాలని అన్నారు. పిల్లలకు పదాలు చదవడం నేర్పే సమయంలో ప్రతి అక్షరం ఏ సౌండ్ చేస్తుందో తెలియజేయాలని అన్నారు. విద్యార్థులకు రెగ్యులర్ గా నేర్చుకున్నది సాధన చేసే విధంగా పిల్లలకు ఫోనోటిక్ సౌండ్ తప్పనిసరిగా తెలిసేలా చదివించాలని అన్నారు. జిల్లాలో ఉత్తమ టీచర్స్ ఉన్నారని, కొంచెం దృష్టి సారిస్తే అద్భుతమైన ఫలితాలను సాధిస్తామని, విద్యార్థులకు ముందుగా చదవడం, చదివింది అర్థం చేసుకోవడం అనే నైపుణ్యాలు రావడం చాలా కీలకమని అన్నారు. ఒక విద్యార్థికి చదివే సామర్థ్యం అందిస్తే జీవితాంతం ఉపయోగపడుతుందని, కార్యక్రమ పర్యవేక్షణకు ఒక యాప్ లో యూ.డి.ఐ.ఎస్. తో అనుసంధానం చేయడం వల్ల ప్రతి బుధవారం విద్యార్థి రీడింగ్ స్కిల్స్ అక్షరాలు, పదాలు, వ్యాఖ్యలు ఏ స్థాయిలో ఉన్నయో అప్ డేట్ చేయాలని అన్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పాఠశాల హాజరు శాతం పెంచాలని, పూర్తి హాజరు శాతంతో విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెరుగుతాయని అన్నారు. ఉపాధ్యాయుల హాజరు అధికారులు పర్యవేక్షణ చేయాలని, అనుమతి లేని గైర్హాజరును ఉపేక్షించేది లేదని కలెక్టర్ అన్నారు. వంద శాతం పాఠశాలల అసెస్మెంట్ పూర్తి చేయాలన్నారు. ప్రత్యేక అధికారులు కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తారని తెలిపారు. ఫిబ్రవరి నెల చాలా కీలకమని కలెక్టర్ అన్నారు. లక్ష్య సాధనకు ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు చొరవ చూపాలన్నారు. వెనుకబడ్డ పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎఫ్ఎల్ఎం అమలుపై దృష్టి పెట్టాలన్నారు. ఎఫ్ఎల్ఎస్ సర్వే పూర్తి చేయాలన్నారు. 3వ తరగతిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మీరు చేసే కృషితో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతారన్నారు.సమావేశ అనంతరం ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలు మంచి ప్రతిభ కనబరిచిన ప్రధానోపాధ్యాయులు, మండల విద్యా అధికారులను కలెక్టర్ సన్మానించారు.ఈ సమావేశంలో జడ్పీ



సీఇవో దీక్షారైనా, జిల్లా విద్యాధికారి చైతన్య జైనీ, విద్యా శాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, సిఎంఓ ప్రవీణ్, ఆర్ఎంఓ ప్రభాకర్ రెడ్డి, మండల విద్యా శాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకులాల ప్రవేశాల కోసం దరఖాస్తులు



హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో ప్రవేశాల కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకో వాలని, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్ తెలిపారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో చేరా లనుకునే వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర మంత్రి అజహరుద్దీన్ ఒక ప్రకటనలో కోరారు. ఇంటర్మీడియట్ తో పాటు 6, 7, 8 తరగతుల్లో ఉన్న బ్యాక్ లాగ్ ఖాళీలను కూడా భర్తీ చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మొత్తం 205 గురుకులాల్లో 107 బాలురకు 98 బాలికల కోసం ఉన్నాయని వీటిలో 70 శాతం సీట్లు మైనార్టీ విద్యార్థులకు రిజర్వ్ చేశామని వివరించారు. ఈ అడ్మిషన్లకు సంబంధించి దరఖాస్తు చేసుకోవడానికి ఫిబ్రవరి 28తో ముగుస్తుందని వెల్లడించారు. మొదట దరఖాస్తు చేసుకున్న మైనార్టీ విద్యార్థులకు ప్రాధాన్యం ఉంటుందని, మైనార్టీ యేతర విద్యార్థులకు లక్కీ డిప్ ద్వారా సీట్లు కేటాయిస్తామని అన్నారు. ఈ గడువును మరోసారి పొడిగించే అవకాశం ఉండబోదని, మంత్రి స్పష్టంగా తెలియజేశారు. కాబట్టి గడువు ముగిసేలోపే విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. మైనార్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో ప్రభుత్వం ఈ గురుకులాలను నడుపు తోందని, ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత పాఠశాలల్లో సంప్రదించాలని సూచించారు.

## మానసిక ఉల్లాసానికి శారీరక ధృడత్వానికి క్రీడలు దోహదం

### మంచాల సీఐ మధు.

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి

### ఆరుట్లలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు ప్రారంభం.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి జనవరి 29: మానసిక ఉల్లాసానికి శారీరక ధ్రుడత్వానికి క్రీడలు దోహదం చేస్తాయని మంచాల సీఐ మధు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు గురువారం రోజున ఆరుట్ల గ్రామంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు బుడిగల పరమేష్ చీమర్ల గణేష్ ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామస్థాయి క్రికెట్ పోటీలను వారు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ - క్రీడలతో శారీరక ఆరోగ్యం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని యువత చెడు మార్గాల్లో వెళ్లకుండా క్రీడల్లో విద్యలో రాణించి తల్లిదండ్రులకు గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ వార్డు మెంబర్లు ఎండీ ఇమ్రాన్ అనంగల్ల జగన్నాధం మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి సలాం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్ష కార్యదర్శులు నూకం బాలరాజు చిందం శ్రీశైలం యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి నాయకులు చీమల జంగయ్య మంద రవీందర్ రెడ్డి గుడిమల్ల చంద్రయ్య మార సురేష్ అంతటి రాజు గౌడ్ వెదిరే రమణారెడ్డి రావుల భాషయ్య ఎన్నిదుల సురేష్ మానిపాటి వెంకటేష్ రావుల మహేష్ రావుల రాఘవ బుట్టి కృష్ణ కంబాలపల్లి





బుగ్గరాములు మార లక్ష్మణ్ వస్పరి కుమార్ దాసరమోని అశోక్ ఆమంచ జగన్ భాస్కర్ రైనా జిలమోని శ్రీనివాస్ చెనమోని శంకర్ పాండాల శ్రీనివాస్ మాణిపాటి బుగ్గరాములు పూజరి ప్రభాకర్ ఆర్ల శ్రీకాంత్ ఎండి అశ్రఫ్ నూకం మల్లేష్ ఆర్ల బీరుమల్లేష్ ఆడెపు మధు దండ వెంకన్న అంతటి కృష్ణ ఎన్నిదుల మధు మారగోని శివ గౌరిగే కృష్ణ గుడ్డిమల్ల గిరిప్రసాద్ తవిటి యాదగిరి దూసరి రాజు పంబాల శివ కుమార్ సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీరన్న బాబు సంబర మహోత్సవం



పి. గన్నవరం, జనవరి 29 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) గ్రామ దేవుడు వీరన్నబాబు సంబర మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి.గురువారం అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం మండలం గొల్లల వీధి లో గుండు బోగుల దేవుడమ్మ, సూర్యనారాయణ దంపతుల ఆధ్వర్యంలో వీరన్న బాబు సంబర మహోత్సవం ఘనంగా నిర్వహించారు. వీరబాబు 7వ వార్షికోత్సవ వేడుకలను గ్రామపెద్దలు భక్తులతో భారీ సంఖ్యలో పాల్గొని గ్రామ పురవీదుల లో మేళాతాళాలతో వీరన్న బాబు దేవుడు ను ఊరేగించారు. వీరన్న బాబు స్వామి కి జై అంటూ నినాదాలు చేస్తూ వీధులలో కలియ తిరిగారు.ప్రతి ఏటా వీరబాబు సంబరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ వీరన్న బాబు సంబర కార్యక్రమంలో గోదావరి రాష్ట్రసమితి పార్టీ అధినేత, రిపబ్లిక్ పార్టీ పి గన్నవరం రాజోలు అసెంబ్లీ కార్యదర్శి, సంఘ సేవకుడు డాక్టర్ నేలపూడి రామకృష్ణ కవి, జనసేన గోదావరి కార్యదర్శి వాసం శెట్టి కుమార్, గ్రామపెద్దలు నల్లా పెద్ద కాపుకొండభాస్కరావు, వార్డు సభ్యుడు కర్రి వెంకట రత్నం, డీలర్ తానాంకి అది నారాయణ, రుద్ర బాబు రావు ,పి ఏ సి యస్ సభ్యుడు కుడి పూడి సూర్యనారాయణ, మాజీ వార్డు సభ్యుడు పితాని రాంబాబు, గోదావరి పార్టీ నేతలు కడలి సారధి, కడలి సత్యనారాయణ, దాసరి కాశీయ్య, కర్రివెంకట రత్నం తదితరులు పాల్కొన్నారు అనంతరం భారీ అన్న దాన కార్యక్రమం జరిగిందన్నారు.

### శ్రీశ్రీశ్రీ చీకటి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి మంత్రి కొండా సురేఖను ఆహ్వానించిన పులిమామిడి గ్రామస్తులు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 29:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని పులిమామిడి గ్రామంలో శ్రీశ్రీశ్రీ చీకటి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం 31-01-26 శనివారం నుండి 02-02-26 సోమవారం వరకు వేడుకలు గ్రామంలో ఘనంగా జరగనున్న సందర్భంగా.. దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖను మరియు కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చెల్లా నరసింహారెడ్డిని పులిమామిడి గ్రామంలో జరిగే వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకకు ఆహ్వానించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు గ్రామ పెద్దలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొని నాయకులను ఆహ్వానించడం జరిగింది

## వికారాబాద్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం లో మోమిన్పేట్ కాంగ్రెస్ నాయకులు



నేటి శుభోదయ వికారాబాద్ 29 జనవరి : మోమిన్ పేట్ మండల కేంద్రంలో గౌరవ శాసనసభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాలపై ముఖ్యమైన సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి మండల అధ్యక్షులు మన్య శంకర్ యాదవ్ మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి , సర్పంచుల సంఘం అధ్యక్షులు కోస్గి సురేందర్ , వివిధ గ్రామ సర్పంచులు మరియు మోమిన్ పేట్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా, మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి సంబంధించి ప్రణాళికలు రూపొందించడం జరిగింది. రేపటి నుండి మోమిన్ పేట్ మండలంలోని 100 మందికి పైగా కార్యకర్తలు ప్రచారంలో పాల్గొనడం జరుగుతుంది. ఈ కార్యక్రమం మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ప్రజలకు ఎన్నికల సమాచారం చేరువ చేయడం, ప్రజల సమస్యలపై అవగాహన కల్పించడం లక్ష్యంగా చేపట్టబడింది.

## స్థానిక సమస్యలపై గ్రామాలలో రిలే నిరాహార దీక్షలు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 29:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో బిజెపి మహేశ్వర మండల పద అధికారుల సమావేశంలో బిజెపి అనుబంధం మోర్చా అధ్యక్షులు నియామకం జరిగింది అనంతరం నాయకులు మాట్లాడుతూ స్థానిక సమస్యలపై గ్రామాలలో రిలే నిరాహార దీక్షలో చేరినట్లుగా పేర్కొన్నారు ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దే సుదర్శన్ రెడ్డి తో పాటు మహేశ్వరం మండల్ బిజెపి పార్టీ అధ్యక్షులు యదీశ్, జిల్లా కార్యదర్శి యాదయ్య గౌడ్ మండల ప్రధాన కార్యదర్శిలు వి శ్రావణ్ కుమార్ బి ఉపేందర్ ఉపాధ్యక్షులు రూప సింగ్ నాయక్ కంది శ్రీనివాస్ బోర్ర మహేష్ లు తదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## ఆర్టీసీ ఉద్యోగులకు ఆశ్రయం కల్పిస్తున్న పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్



మంథని, జనవరి-29 నేటి శుభోదయ: మేడారం మహాజాతరలో వారం రోజుల పాటు విధి నిర్వాహణకు వచ్చిన వివిధ జిల్లాలు, డిపోలకు చెందిన ఆర్టీసీ ఉద్యోగులకు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ప్రత్యేక చొరవతో పుట్ట లింగమ్మ చారిట్రబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్మించిన ముక్తి ఆశ్రమ్ (విశ్రాంతి భవనం) షెల్టర్గా మారింది. గత సోమవారం నుంచి మంథని బస్టాండ్ నుంచి మేడారం జాతరకు ప్రయాణికులను చేరవేయడానికి రాత్రింభవళ్లు వందల సంఖ్యలో విధులు నిర్వహిస్తున్న ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌లు, సూపర్‌వైజర్లతో పాటు ఇతర ఉద్యోగులు తమ విరామ సమయంలో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ముక్తి ఆశ్రమం (విశ్రాంతి భవనం)లో సేద తీరుతున్నారు. స్థానిక బస్సు డిపోలో సమీపంలో ఉన్న ఈ విశ్రాంతి భవనంలో ఉద్యోగులు సేద తీరేందుకు వీలు కల్పించారు. దీంతో దాదాపు వారం రోజులుగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు తమ సొంత ఇంటిలో ఉన్నట్లు సేద తీరుతూ ప్రయాణిలను సురక్షితంగా చేరవేస్తూ తీసుకు వస్తున్నారు. గతంలో జరిగిన మహా జాతర సందర్భంగా పుట్ట లింగమ్మ చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికులకు ఆశ్రయం కల్పించి అవసరమైన వసతులు కల్పించారు. అయితే మంథనిలాంటి చిన్న పట్టణంలో మహాజాతర సమయంలో తమకు షెల్టర్ సరిగ్గా దొరుకుతుందో లేదోనని



తొలుత ఆందోళన చెందినప్పటికీ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ చొరవతో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు విశ్రాంతి భవనం లభించడంతో హాయిగా సేద తీరుతూ అలసట లేకుండా విధులు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని పలువురు ఆర్టీసీ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా గునుపూరు రవితేజ నాయుడు పుట్టినరోజు వేడుకలు..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి.. : మియాపూర్ డివిజన్ సభ్యులు ఎం.ఏ నగర్ వాస్తవ్యులు గునుపూరు రవితేజ నాయుడు పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ లయన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ వారిని కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, ఎం ఆర్ కె చౌదరి, దోప్పలపూడి వినోద్ చౌదరి, శ్రీను, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్, రాము లు గునుపూరు రవితేజ నాయుడు పుట్టినరోజు సందర్భంగా డి ఎస్ ఆర్ కె ప్రసాద్ తో కలిసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియ చేయడం జరిగింది. ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ కేక్ కట్ చేయించి సాంప్రదాయ శాలువాతో ఆయనను సత్కరించడం గౌరవం సద్భావనకు చిహ్నం గా నిలచింది.

# మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ దే విజయం

### కేసీఆర్ కి సిట్ నోటీసులు ఇవ్వడం హేయమైన చర్య : మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
### బీఆర్ఎస్ అభ్యర్థులకు సిపిఎం అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించండి కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చేలా పోరాడుతాం : పువ్వాడ అజయ్ కుమార్
### మధిర మీడియా సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



ఖమ్మం, మధిర, నేటి శుభోదయ ::: కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిందని వాటిని ఎండకట్టడానికి బిఆర్ఎస్, సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర మాజీ రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కోరారు. సిట్ విచారణ పేరుతో నోటీసులు జారీ చేసి విచారణకు పిలిచి కాంగ్రెస్ ప్రభుత్వం శునకానందం పొందుతుందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యాఖ్యనించారు. గురువారం మధిర లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమం చేసి సాధించిన తెలంగాణాకు తొలి ముఖ్యమంత్రిగా చేసిన కేసీఆర్ కు సిట్ నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచి ప్రజలను మభ్యపెట్టడానికి రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. ప్రజల్లో బిఆర్ఎస్ కు పెరుగుతున్న మద్దతు చూసి ఓర్చుకోలేక అక్రమ కేసులు బనాయించి సిట్ విచారణలను పేరుతో కాలం కడుపుతున్నారని దుయ్యభట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి విషయంలో ఎన్నడూ రాజకీయం చేయలేదు.నేను మంత్రిగా సమయంలో ఖమ్మం తరహాలో మధిరను అభివృద్ధి చేసాం అని చెప్పారు. మనం చేసిన అభివృద్ధి పనులకు ఇప్పుడు ప్రభుత్వం వారు చేసినట్టుగా ప్రారంభోత్సవాలు చేసుకుంటున్నారు. నాట్లకు నాట్లకు వేసే రైతు భరోసా ఓట్లకు ఓట్లకు మధ్యలో వేస్తున్నారు. రైతు బంధు రైతు రుణమాఫీకి శుభం పలికి తులం బంగారానికి తూట్లు పొడిచి పథకాలన్ని అటకేక్కించారని తెలిపారు.

## గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించండి
### - దమ్మపేట మండల బి.ఆర్.ఎస్ సర్పంచ్‌లు



దమ్మపేట ప్రతి నిది నేటి శుభోదయ: గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వ అధికారులు పూర్తి సహకారం అందించాలని దమ్మపేట మండల బి.ఆర్.ఎస్ పార్టీ సర్పంచ్‌లు విజ్ఞప్తి చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి.ఆర్.ఎస్ నాయకులు సోయం వీరభద్రం ఆధ్వర్యంలో సర్పంచ్‌లు దమ్మపేట మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం (ఎం.పీ.డీ.ఓ) మరియు మండల రెవెన్యూ కార్యాలయం (ఎం.ఆర్.ఓ)లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎం.పీ.డీ.ఓ శ్రీ రవీందర్ రెడ్డి, నూతన ఎం.ఆర్.ఓ రామ్ నరేష్ యాదవ్‌లను వారి ఛాంబర్లలో కలిసి పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాలతో సత్కరించారు.



అనంతరం, నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయితీలకు సంబంధించిన పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం వంటి అవసరాల నిమిత్తం వెంటనే పంచాయతీ రాజ్ నిధులు మంజూరు చేయాలని సర్పంచ్‌లు కోరారు. గ్రామాభివృద్ధికి అధికారులు సమన్వయంతో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కొమ్ముగూడెం సర్పంచ్ సోయం సత్యవతి, పార్కెలగండి సర్పంచ్ కొమరం సుశీల, తాటిసుబ్బన్నగూడెం సర్పంచ్ సవలం స్వాతి, గున్నేపల్లి సర్పంచ్ తొగత్త అనిత, పెద్ద గొల్లగూడెం సర్పంచ్ యట్ల రామ్‌దాస్ పాల్గొన్నారు.

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద
# వితంతువులకు చేయూత...
### ఎంఆర్ఓకు 15 దరఖాస్తుల సమర్పణ



నేరేడ్ మెట్, జనవరి 29:**(నేటి శుభోదయ):** కుటుంబ పెద్దను కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద వితంతు కుటుంబాలకు భరోసా కల్పించే ఉద్దేశంతో జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద మల్కాజిగిరిలో 15 మంది బాధితుల దరఖాస్తులను బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉపేందర్, నీలం సతీష్ గురువారం మల్కాజిగిరి మండల తహసీల్దార్‌కు అందజేశారు. ఈ పథకం ద్వారా మంజూరయ్యే రూ.20,000 తక్షణ ఆర్థిక సహాయం బాధిత కుటుంబాలకు కీలక ఆసరాగా నిలుస్తుందని వారు తెలిపారు. అర్హులైన ప్రతి వితంతు కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందేలా అధికారులు వేగంగా దరఖాస్తులను పరిశీలించి నిధులు మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన అవసరమున్న వారికి చేరేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## 9 వ వార్డ్ బీజేపీ అభ్యర్థి గా సామల లక్ష్మి - రమేష్ నామినేషన్



మంథని, జనవరి-29 నేటి శుభోదయ: మంథని మున్సిపల్ పరిధి 9 వ వార్డ్ అభ్యర్థి గా బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి ఆశీస్సులతో మన వార్డ్ అభివృద్ధి హే ధ్యేయం గా మీ ముందుకు వస్తున్నా మీ సామల లక్ష్మి -రమేష్ ను వార్డ్ ప్రజలు ఆశీర్వాధించి మీ అమూల్య మైన ఓటును మాకు వేసి గెలిపిస్తే వార్డ్ అభివృద్ధి కీ కృషి చేస్తాను. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకం లను పేదలకు అందజేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

## ఈ నెల 30న ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నాను జయప్రదం
### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య.
### రక్షిత కౌలు రైతుల భూములకు పట్టాలు పాస్ బుక్కులు ఇవ్వాలి.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి జనవరి 29: యాచారం మండల పరిధిలోనిది, సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య మాట్లాడుతు సింగారం రెవెన్యూ పరిధిలో తాటిపర్తి కుర్మి ద్ద నంది వనపర్తి గ్రామాల రక్షిత కౌలు రైతులు 1400ఎకరాలభూమి 4తరాలుగా సాగుచేస్తున్న విషయం తెలిసిందే రైతులకు టెనెంట్ సర్టిఫికెట్ 37ఎ ప్రభుత్వం ఇచ్చింది అందులో భావులు తవ్వి భోర్లు వేసి కరంటు రైతుల పేర మంజూరైంది భూములు అభివృద్ధి చేసి ఆ భూములనే నమ్ముకొని జీవిస్తున్నారు వీరికి ఈ భూములు తప్ప మరే భూములు లేవు. బ్రాహ్మణులు ప్రభుత్వం కలిసి వారికీ అన్నిరకాల హక్కులు వున్నా 38ఇ టెనెంట్ సర్టిఫికెట్ ఇవ్వకుండా మోసం చేసి రక్షిత కౌలుదార్ చట్టాన్ని ధిక్కరించి భూములు కాపాడుకోవడం కోసం ఒంకారేశ్వరా దేవాలయం పేరు రాసి రైతులను నిలువునా ముంచినారు. చట్ట ప్రకారంగా రైతులకు పట్టాలు చేయాలనీ ఎర్ర జండా వారికీ అండగా వుండి కొన్ని సంవత్సరాల నుండి పోరాటాలు చేస్తున్నారు ఐన ప్రభుత్వలు పట్టించుకోకుండా ఫార్మ కంపని పేరుతో ఫ్యూచర్ సిటీ పేరుతో రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు. ఫ్యూచర్ సిటికి భూములు తీసుకుంటున్నారని తెలుసుకొని కుర్మి ద్ద తాటి పర్తి మద్యల రైతుల భూముల్లో 27-01-2026న జరిగిన భూ సదస్సులో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వస్లీ గారు జిల్లా కార్యదర్శి పి యాదయ్య గారు జిల్లా మండల నాయకత్వం వారికీ అండగా ఎర్రజండా ఉంటుందని సదస్సులో మాట్లాడిన సంగతి తెలిసిందే, భూముల పట్టాలు సాధన కోసం 30-01-2026 శుక్రవారం రోజున ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడిని పెద్ద ఎత్తున రైతులు పాల్గొని జయప్రదం చేయాలనీ పిలుపు ఇవ్వడం జరిగింది అన్నారు.

## బిజెపి పార్టీకి చెందిన 50 మంది కార్యకర్తలు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిక



రాజేంద్రనగర్,జనవరి29(నేటిశుభోదయ): తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న అక్రమాలను చూసి విసిగి చెంది బిజెపి,కాంగ్రెస్ పార్టీల నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందని మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడు మంచర్ల మ్మోహన్ రావు,ముచింతల గ్రామ కమిటీ అధ్యక్షుడు శివశంకర్,ముచ్చంతల్ గ్రామ కాంటెస్ట్ సర్పంచ్ అభ్యర్థి జొన్నాడ రాఘవేందర్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీకి చెందిన సుమారు 50 మంది కార్యకర్తలు రాష్ట్ర మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ కార్తీక్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరావడం జరిగింది,సబితా రెడ్డి మాట్లాడుతూ..ప్రతి ఊరు వాడవాడలా ప్రతి ఒక్కరూ బిఆర్ఎస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తేవాలని ఆకాంక్షిస్తున్నారు.ఆనాడు కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మళ్లీ సారే రావాలి కారే రావాలి అని ముందుకు రావడం జరిగింది అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మాజీ ఎంపీపీ దిద్యాల శ్రీనివాస్,డిసిసిబి డైరెక్టర్ బుర్కుంట సతీష్,యువ నాయకులు వీర చారి,ఎం కృష్ణ,ఎమ్మెస్ రెడ్డి,చాకలి వెంకటేష్,కడలశేఖర్,వడ్ల రాజుచారి,అల్లంరవిగౌడ్,రాయుడు, పార్టీలో చేరిన వారు బిర్లా క్రాంతి,భానురి రాజకుమారి,కత్తుల ప్రవీణ్,బి నరసింహ,ప్రవీణ్ గౌడ్,సుధాకర్ చారి,కి.చిన్న,కి, చంద్రశేఖర్,జె శ్రీను,మహేందర్,బి.మనోహర్,బి.శేఖర్,

## చిన్న మేడారం లో ప్రత్యేక పూజలు చేసిన
### ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 29 (నేటి శుభోదయ)రాజపేట మండలం కుర్రారం గ్రామం చిన్న మేడారం గ్రామంలో నిర్వహించిన సమ్మక్క సారాలమ్మ జాతరలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య పాల్గొన్నారు.



ఈ సందర్భంగా సమ్మక్క సారాలమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తుల సంక్షేమం, గ్రామాభివృద్ధి కోసం ప్రార్థించారు. జాతరకు భారీగా తరలివచ్చిన భక్తులతో ఆలయం పరిసరాలు భక్తి శ్రద్ధలతో మార్మోగాయి. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## త్రివేణి టాలెంట్ స్కూల్స్ డైరెక్టర్ డాక్టర్ వీరేంద్ర చౌదరి కి ‘రవీంద్రనాథ్ ఠాగూర్ నేషనల్ డైరెక్టర్స్ 2026 అవార్డు..




శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి.. : విద్యా రంగంలో విశేష కృషి చేస్తున్న త్రివేణి టాలెంట్ స్కూల్స్ డైరెక్టర్ డాక్టర్ జి. వీరేంద్ర చౌదరి ని అత్యున్నత పురస్కారం వరించింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ధృవీకరించిన,ఈయూ మీడియా ఆధ్వర్యంలో బెంగళూరు లో నిర్వహించిన ‘ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ కాంక్లేవ్’లో ఆయనకు రవీంద్రనాథ్ ఠాగూర్ నేషనల్ డైరెక్టర్స్ అవార్డు-2026” అందజేసారు. విద్యాబోధనలో వినూత్న పంథాను అనుసరిస్తూ, విద్యార్థుల సమగ్ర వికాసానికి త్రివేణి విద్యా సంస్థలు చేస్తున్న కృషిని గుర్తిస్తూ ఈ అవార్డును ప్రదానం చేశారు. త్రివేణి టాలెంట్ స్కూల్స్ ద్వారా ఐ ఐ టి , నీట్ ఫౌండేషన్ కోర్సులలో నాణ్యమైన విద్యను అందిస్తూ, వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నారు. “యువతను కేవలం చదువులో మాత్రమే కాకుండా, క్రమశిక్షణ , నైపుణ్యాలతో కూడిన పౌరులుగా తీర్చిదిద్దడమే త్రివేణి విద్యా సంస్థల లక్ష్యం” అని ఈ అవార్డు అందుకున్న సందర్భంగా డాక్టర్ వీరేంద్ర చౌదరి తెలిపారు. ఈ అవార్డు దక్కడం పట్ల త్రివేణి పాఠశాల సిబ్బంది, విద్యార్థులు , తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ డైరెక్టర్ డాక్టర్ జి. వీరేంద్ర చౌదరి కు అభినందనలు , శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్
### సిట్ నోటీసులు ఇవ్వడంపై ఖండించిన
### మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే,




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 29 (నేటి శుభోదయ) బిఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర సాధకుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి ఫోన్ టాపింగ్ కేసులో నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం, మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ సర్కార్ డైవర్ట్ చేస్తోంది, అబద్ధపు మాటలతో అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను నెరవేర్చడం చేతకాక ప్రజలను మభ్యపెడుతూ కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ సర్కార్. రాష్ట్రా పాలన వదిలి ప్రజలను సమస్యల దృష్టి మళ్లించడానికి కక్ష సాధింపు రాజకీయాలు చేస్తున్నారు, ముఖ్యమంత్రి విదేశీ పర్యటనలు చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో మాత్రం సిట్ విచారణలో అక్రమ అరెస్టులు చేస్తున్నారు. ఫోన్ టాపింగ్ కేసులో బిఆర్ఎస్ నేతలకు నోటీసులు ఇవ్వడం హాస్యస్పదంగా మారింది, రెండేళ్లుగ దర్యాప్తు బృందం కొండను తవ్వి ఎలుకను కూడ పట్టలేదు అధికారులు మారుతున్నారుగాని ఆధారాలు చూపించడం లేదు ఎన్ని కేసులు పెట్టిన ఎన్ని నోటీసులు ఇచ్చిన న్యాయపరంగా ఎదుర్కొంటాం..

## ఐదేళ్ల పాలనలో సనాతన ధర్మానికి తూట్లు..!
### జగన్ 2.0 తో శ్రీవారి మాయం ఖాయం..!
### ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి



వెల్దుర్తి : ఆర్ సి ఇన్చార్జి జనవరి 29; నేటి శుభోదయ: జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో సనాతన హైందవ ధర్మానికి తూట్లు పొడిచారని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో తిరుమల లడ్డు ప్రసాదం కల్తీపై ఆయన మీడియాతో మాట్లాడారు. కల్తీ, నకిలీల సృష్టిలో ప్రపంచ స్థాయి పేటెంట్ రైట్ జగన్మోహన్ రెడ్డి సొంతమని ఎద్దేవా చేశారు. నెయ్యికి బదులు 60 లక్షలు లీటర్ల కెమికల్స్ వాడి 20 కోట్ల లడ్డూ ప్రసాదాలను తయారుచేసి కోట్లాదిమంది భక్తుల మనోభావాలతో ఆటలాడారని విమర్శించారు. తిరుమల కొండపై విస్తృతంగా అన్యమత ప్రచారం చేసి, హిందూ సాంప్రదాయాలను కించపరిచేలా ప్రవర్తించారని మండిపడ్డారు. రామతీర్థంలో రాములు వారి విగ్రహం ధ్వంసం, అంతర్వేదిలో స్వామి వారి రథం దగ్ధం చేసి, భక్తుల సెంటిమెంట్ పై దెబ్బ కొట్టారని ఆరోపించారు. నకిలీ మద్యంతో 30 లక్షల మంది ప్రాణాలను బలికొన్న దుర్మార్గుడు జగన్ రెడ్డిని అన్నారు. గత ఐదేళ్ల పాలనలో జగన్ జగన్ చేసిన దోపిడీ, దౌర్జన్యం, అవినీతిపై కూటమి ప్రభుత్వం తప్పనిసరిగా విచారణ చేస్తుందని వివరించారు. కల్తీ, నకిలీ లపై విచారణ చేస్తుంటే.., వైసీపీ బ్యాచ్ కు నరాల్లో వణుకుపుట్టి, ముందస్తు బెయిల్ కోసం పరుగులు తీస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉన్నా.., రూ 23 లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకొచ్చి.., సీఎం చంద్రబాబు మార్కును మరోసారి చూపించారని కొనియాడారు. ఇప్పటికైనా జగన్ రెడ్డి శవ రాజకీయాలు మానుకుని, చేసిన తప్పులను బేషరుతుగా ఒప్పుకోవాలని చట్టం ముందు లొంగిపోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## నాగిరెడ్డి ఆశయ సాధనకు అడుగులు..!
### ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి





వెల్దుర్తి : ఆర్ సి ఇన్చార్జి జనవరి 29 ;నేటి శుభోదయ: పల్నాటి ప్రజా నాయకుడు, దార్శనికులు, మాజీ శాసన సభ్యులు స్వర్గీయ జూలకంటి నాగిరెడ్డి ఆశయాల సాధనకు అడుగులు పడుతున్నాయని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన దివంగత నాగిరెడ్డి వర్ధంతి కార్యక్రమాల్లో ఆయన పాల్గొని, విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు పాటుబడిన వ్యక్తి తన తండ్రి నాగిరెడ్డిని అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వార్డు ప్రజల ఆశీర్వాదం...సమస్యలపై పోరాటం
### 28వ వార్డు కౌన్సిలర్ పోటీలో బీసీ జనసేన మహిళా అధ్యక్షురాలు నామినేషన్ వేయనున్న కాటం భాగ్యలక్ష్మి గౌడ్.




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 29: షాద్నగర్ మున్సిపాలిటీ 28 వార్డు ప్రజల ఆశీర్వాదం...సమస్యలపై పోరాటం అనే నినాదంతో మున్సిపాలిటీ ఎన్నికల్లో మేము సైతం ఉన్నామంటూన్నారు బీసీ జనసేన మహిళా నాయకురాలు. ఈ మున్సిపాలిటీ ఎన్నికల్లో బీసీ జనసేన నుండి 28వ వార్డు కౌన్సిలర్ గా బీసీ జనసేన రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు,టౌన్ ఇంచార్జి కాటం భాగ్యలక్ష్మి గౌడ్ నామినేషన్ వేస్తున్నట్లు మీడియా కు తెలిపారు. వార్డు ప్రజల కోరిక మేరకు నామినేషన్ వేయడమె కాదు పోటిలో ఉండి గెలుస్తానని అన్నారు. వార్డు ప్రజల ఆశీర్వాదం వల్ల సమస్యలపై పోరాటం చేస్తానంటూ భరోసా కల్పిస్తున్నారు కౌన్సిలర్ గా పోటి చేయనున్న భాగ్యలక్ష్మి గౌడ్...28వ వార్డు కౌన్సిలర్ పోటి చేయనున్న నాకు కాలనీలో ఉన్న ప్రతి ఒక్కరు సహకరించి,గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తూన్నారు. నామినేషన్ వేయనున్న బీసీ ముద్దు బిడ్డ భాగ్యలక్ష్మి గౌడ్ కు 28వ వాడు ప్రజల యొక్క ఆశీర్వాదం ఉంటుందని బిసి ముద్దుబిడ్డ భాగ్యలక్ష్మి గౌడ్ తెలిపారు ..

## రాంపూర్ లో నర్సరీ పనులు ప్రారంభం
### నాణ్యమైన విత్తనాలు నాటి,లక్ష్యానికి అనుగుణంగా పూలు,పండ్ల మొక్కలను పెంచాలి
### సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్



నేటిశుభోదయ: తలకొండపల్లి: తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో నర్సరీ పనులను గురువారం సర్పంచ్ వట్టెల నిర్మల, శ్రీశైలం యాదవ్ ప్రారంభించారు. నాణ్యమైన విత్తనాలు నాటి,లక్ష్యానికి అనుగుణంగా పూలు, పండ్ల మొక్కలను పెంచాలని..సర్పంచ్ వట్టల నిర్మల శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాలు నాటి, లక్ష్యానికి అనుగుణంగా పూలు,పండ్ల మొక్కలను పెంచాలని సిబ్బందికి సూచించారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించడం అందరి బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సప్పిడి ఆంజనేయులు, వార్డ్ సభ్యులు లాలమ్మ, గ్రామ కార్యదర్శి రమేష్ నాయక్,ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహ, ఉపాధి కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## మేడారం జాతరలో బందో బస్తు నిర్వహించిన నిజామాబాద్ సిపి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 29 నేటి శుభోదయ: గత రెండు రోజుల నుండి మేడారంలోని సమ్మక్క సారళమ్మ జాతరలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య

## కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 29 నేటి శుభోదయ: జిల్లాలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులు స్వీకరించేందుకు వీలుగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 08462 220183 కు కార్యాలయ పని వేళల్లో కాల్ చేసి ఫిర్యాదులు చేయవచ్చని సూచించారు.కంట్రోల్ రూమ్ కు వచ్చే ఫిర్యాదులను వెంటదివెంట పరిశీలిస్తూ,పరిష్కరించేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు.

## పేకాట రాయుళ్లను పట్టుకున్న ఎస్ఐ



నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (నేటిశుభోదయ)జనవరి29.: సిరికొండ మండలంలోని మైలారం గ్రామ శివారులో గురువారం రోజున పేకట ఆడుచున్నరుని సమాచారం అందినందున వెంటనే పేకట ఆడుచున్న ప్రదేశానికి వెళ్లి అక్కడ పేకాట అడుచున్న నలుగురు వ్యక్తులను చాక చక్యంగా పట్టుకొని వారి వద్ద నుండి 1810 రూపాయల నగదును, పేకా ముక్కలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై జె. రామకృష్ణ తెలిపారు.

## ప్రజాసేవలో పత్రికల పాత్ర కీలకం:సీఐ వెంకటేశ్వర్లు



(నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 29:): జాతీయ పత్రిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మహేశ్వరం మండలంలోని పత్రికా విలేకరులు ఘనంగా కార్యక్రమం నిర్వహించారు.మహేశ్వరం విలేకరుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పత్రికా సంస్థలకు చెందిన విలేకరులు,ఫొటోగ్రాఫర్లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహేశ్వరం సీఐ వెంకటేశ్వర్లు కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రజలకు సకాలంలో నిజమైన సమాచారం అందించడం ద్వారా పత్రికా విలేకరులు ప్రజాసేవ చేస్తున్నారని ప్రశంసించారు.మహేశ్వరం మండల ప్రజల సమస్యలు,అభివృద్ధి అంశాలను వెలుగులోకి తీసుకువచ్చే విషయంలో మీడియా పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.ప్రజలకు గాని,అభివృద్ధి పనుల్లో గాని ఎలాంటి సమస్యలు ఎదురైనా పత్రికా విలేకరులు ముందుండి నిర్భయంగా తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పత్రికా విలేకరుల సంఘం అధ్యక్షుడు తడకల నర్సింహా,ఉపాధ్యక్షుడు మిద్దింటి ప్రభాకర్‌తో పాటు పలువురు విలేకరులు ప్రసంగించారు.పత్రికా వృత్తిలో ఉన్నంతకాలం నీతి,నిజాయితీ,సమాజ సేవ ముఖ్యమని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం సీఐ వెంకటేశ్వర్లు,ఎస్సైలు ప్రసాద్,రాఘవేందర్,ధనుంజయ్,మీడియా మిత్రులు స్వర్ణగంటి శేఖర్,కొండని శేఖర్,నాగేశ్,బోల్లేపాక విజేందర్,ఈ పద్మారావు కాపు,చిక్కిరి శ్రీకాంత్,యాదగిరి,రాజేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## పాలు "బాల్యానికి పుష్టి, వృద్ధాప్యానికి తుష్టి"



పులిచెర్ల, జనవరి 29,(నేటి శుభోదయ) :పాలు "బాల్యానికి పుష్టి, వృద్ధాప్యానికి తుష్టి" అని శ్రీజ డెయిరీ పి ఐ బి ఎగ్జిక్యూటివ్ నిరోష అన్నారు. చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం ఎల్లంకి వారి పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం శ్రీజ డెయిరీ ఆధ్వర్యంలో విద్యార్థులకు పాలపై అవగాహన కల్పించారు. పాలు త్రాగడం వల్ల కలిగే ప్రయోజనాలు ఆరోగ్యం వివరించారు. అనంతరం శ్రీజ, జైకా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీజ డెయిరీ మేనేజర్ ప్రకాష్, ఎఫ్ ఏ రాజేష్, హెచ్ఎం హరి శంకర్, విద్యార్థులు పాల్గొన్నారు.



## తెలంగాణను సాధించిన జాతిపితకు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము

### - ఎస్ వెంకటేష్.



రాజేంద్రనగర్, జనవరి 29(నేటి శుభోదయ): రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దెవపల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ తెలంగాణ జాతిపిత కేసిఆర్ కు సిట్ నోటీసులు ఇవ్వటాన్ని ఖండిస్తూ కేసీఆర్ ను టచ్ చేయడం అంటే తెలంగాణ ఆత్మగౌరవాన్ని టచ్ చేయడమే అని ఆగ్రహం వ్యక్తం చేశారు.స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసి, దశాబ్దకాలం పాటు తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపిన మహానేత కేసీఆర్ అని తెలిపారు.పాలన చేతకాక, చెప్పుకునే అర్హత ఒక్కటీ లేక,ప్రజల అసలు సమస్యల నుంచి దృష్టి మళ్లించడానికి మున్సిపల్ ఎన్నికల వేళ కాంగ్రెస్ చేస్తున్న చిల్లర డ్రామాలో కెసిఆర్ కు ఇచ్చిన సిట్ నోటీసులు మరో అధ్యాయం మాత్రమే అని ఏద్దేవా చేశారు.రాష్ట్రాన్ని నిలబెట్టిన నాయకుడిని నోటీసులతో భయపెడతామనుకోవడం రేవంత్ రెడ్డి రాజకీయ అజ్ఞానానికి పరాకాష్టఅని అన్నారు.ఇది చిలిపి ప్రయత్నం కాదు,ఇది ప్రజల ముందు మీరు తానే మీ రాజకీయ చావుకు మీరు వేసుకున్న సంతకం అని వెంకటేష్ నిప్పులు చెరిగారు.ఎన్ని ట్రిక్కులు ఆడినా,చివరికి కర్రు కాల్చేది ప్రజలే..వాత పెట్టేది ప్రజలే.స్వరాష్ట్ర సాధన కోసం ఎన్నో ఉద్యమాలు చేసి,తెలంగాణను సాధించి,తెలంగాణ ప్రజలు గర్వించేలా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన తొలి ముఖ్యమంత్రి "కేసీఆర్"కు నోటీసులు పంపడం ప్రజాస్వామ్యానికి మచ్చ తేవడమే అని వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు!.ప్రజలు మీకు అధికారం ఇచ్చింది కేసీఆర్ కంటే మెరుగైన పాలన అందిస్తారని ఆశతో గానీ,అధికారాన్ని అడ్డుపెట్టుకుని,ప్రతిపక్ష నాయకులను వేధించడానికి,నోటీసులు--విచారణల పేరుతో రాజకీయ కక్ష సాధింపులకు కాదు అని వెంకటేష్ గారు హితవు పలికారు!.ఇది గురు శిష్యులు కలిసి ఆడుతున్న డ్రామా రేపు మధ్యాన్నం 3 గంటలకు కేంద్ర జలసంఘం చైర్మన్ నేతృత్వంలో రేపు ఢిల్లీలో తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కమిటీల సమావేశం..మన నీళ్లకు ద్రోహం చేస్తూ ఆంధ్రప్రదేశ్ ఎజెండాలో ప్రధానంగా పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టు కోసం అనుమతులు..రేపు మధ్యాన్నం 3 గంటలకు కేసీఆర్ పై సిట్ పేరిట విచారణలు..పరాన్న జీవుల కుట్రలు పరాకాష్టకు చేరినయ్.అధికారం ఎవరికీ శాశ్వతం కాదు!.చరిత్ర మాత్రం తప్పును ఎప్పటికీ క్షమించదు.తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ ఉంటారు!.కేసీఆర్ గుండెల్లో తెలంగాణ ప్రజలే ఉంటారు అని భావోద్వేగంగా పత్రికా ముఖంగా మాట్లాడుతూ సిట్ నోటీసులు ఇవ్వడాన్ని వెంకటేష్ తీవ్రముగా ఖండించారు.

# వేముల నర్వ లో అక్రమ మట్టి మాఫియా గుట్టురట్టు

### స్థానికుల ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు
### పోలీసుల అదుపులో వాహనాలు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 29 : షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని కేశంపేట,మండలము వేములనర్వ గ్రామశివారులో ని సర్వేనెంబర్ 134 ,138, 139, లో అనుమతులులేవు.నిబంధనలు అసలే లేవు.కళ్లముందే ప్రకృతి సంపద దోపిడీకి గురవుతున్నా అడిగే వారే లేరన్న ధీమాతో రెచ్చిపోతున్న మట్టి మాఫియాపై కేశంపేట పోలీసులు కొరడా ఝులిపించారు. మండల పరిధిలోని వేముల నర్వ గ్రామ శివారులో సాగుతున్న అక్రమ మట్టి రవాణా గుట్టును రట్టు చేశారు.వేములనర్వ గ్రామ శివారులోని మట్టి మాఫియా గుట్టుచప్పుడు కాకుండా తవ్వకాలు జరుపుతోంది. జెసిబి యంత్రాలతో భూమాతను తవ్వి పోస్తూ,భారీ వాహనాలతో మట్టిని




తరలిస్తున్నారు.ఈ విషయంపై పక్కా సమాచారం అందుకున్న కేశంపేట పోలీసులు తక్షణమే రంగంలోకి దిగారు.ఘటనా స్థలంలోనే వాహనాలు స్వాధీనం పోలీసులు వెళ్లే సమయానికి వేముల నర్వ శివారులో యధేచ్ఛగా తవ్వకాలు సాగుతున్నాయి.పోలీసులను చూడగానే అక్కడ పని చేస్తున్న వారు పారిపోయే ప్రయత్నం చేసినప్పటికీ, అప్రమత్తమైన పోలీసులు రంగంలోకి దిగి..

#### అక్రమంగా మట్టిని తరలిస్తున్న (యజదీ) టిప్పర్ లు

తవ్వకాలకు ఉపయోగిస్తున్న ఒక జేసీబీ (జేజదీ)ని తమ అదుపులోకి తీసుకున్నారు.ఈ వాహనాలను స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు మాఫియాపై ఉక్కుపాదం తప్పదుప్రభుత్వ అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా భూగర్భ సంపదను దోచుకుంటే సహించేది లేదని పోలీసులు ఈ సందర్భంగా హెచ్చరించారు.జరుగుతున్న ఈ దందా వెనుక ఎవరెవరు ఉన్నారనే కోణంలోవిచారణజరుపుతున్నారుఅక్రమ తవ్వకాలపై మా నిఘా ఎప్పుడూ ఉంటుంది. ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి మట్టి దోపిడీకి పాల్పడితే వాహనాలను సీజ్ చేయడమే కాకుండా, కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం.కేశంపేట పోలీసు విభాగం.ఈ చర్యతో మండలంలోని మట్టి మాఫియా గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.ఇకనైనా అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## యలమంచి ఉదయ్ కిరణ్ పై స్ఫూర్తిదాయక గీతాల ఘన ఆవిష్కరణ..

శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి.. : ఉదయించే సూర్యుడు మన ఉదయ్ కిరణ్ అన్న రా... రేవంత్ అన్న, జగదీశ్ అన్న అండగా ఉండేరా" మరియు "నిస్వార్థ సేవకు నిలువెత్తు రూపం మన అన్న ఉదయ్ కిరణ్" అనే స్ఫూర్తిదాయక గీతాలను ప్రజాసేవకు అంకితమైన యువ నాయకుడు యలమంచి ఉదయ్ కిరణ్ గారిపై రూపొందించగా, వాటిని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్ ఘనంగా ఆవిష్కరించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ యువ నాయకుడు, మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు అయిన యలమంచి ఉదయ్ కిరణ్ గారి సేవా నిబద్ధత, నాయకత్వ ప్రతిభ, ప్రజల పట్ల అంకితభావాన్ని ప్రతిబింబించేలా ఈ గీతాలు రూపొందించబడ్డాయి. ఈ పాటలను టీమ్ యలమంచి ఉదయ్ కిరణ్ మరియు గోకినేపల్లి రమేష్ జన్మదిన సందర్భంగా ప్రేమతో అంకితం చేశారు. హన్మకొండకు చెందిన ప్రముఖ రచయిత శ్రీకాంత్ రచించిన ఈ గీతాలు యువతలో చైతన్యం నింపేలా, నాయకత్వ విలువలను ప్రతిఫలించేలా రూపుదిద్దుకున్నాయి. యలమంచి ఉదయ్ కిరణ్ విశేష సేవా కార్యక్రమాలు సమాజంలోని అన్ని వర్గాల శ్రేయస్సే లక్ష్యంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, జియోమెట్రీ బాక్సుల పంపిణీ, వృద్ధాశ్రమాలు--అనాథాశ్రమాలకు అన్నదానం, ఫలాల పంపిణీ, వికలాంగులకు సహాయక పరికరాల అందజేత, ఉచిత మెడికల్ క్యాంపులు, కంటి పరీక్షలు, మందుల పంపిణీ, జి హెచ్ ఎం సి



కార్మికులకు అన్నదాన కార్యక్రమాలు, మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు సన్మానం, యువత కోసం స్పోర్ట్స్ కిట్ల పంపిణీ, పోటీలు నిర్వహణ, పేద విద్యార్థులకు ఫీజు సహాయం, గ్రేస్ ఆర్ఫనేజ్‌కు అన్నదానం వంటి అనేక కార్యక్రమాలు ప్రజల్లో విశేష ఆదరణ పొందాయి.రాజకీయ రంగంలో చురుకైన ప్రజాసేవ కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో సేవలందిస్తూ ప్రజలకు ప్రభుత్వ పథకాలు చేరేలా నిరంతరం కృషి చేస్తున్నారు. గణతంత్ర వేడుకలు, రైతు రుణమాఫీ వార్షికోత్సవాలు, సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు, కార్యకర్తల సన్మానాలు, రోడ్ల అభివృద్ధి, ట్రాఫిక్ సమస్యలపై చర్యలు, దేవాలయ కార్యక్రమాలు, వినాయక మండపాల సందర్శనలు, అన్నదాన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించారు.

#### ముఖ్య అతిథుల ప్రశంసలు..

పాటల ఆవిష్కరణ సందర్భంగా మాట్లాడిన ముఖ్య అతిథులు యలమంచి ఉదయ్ కిరణ్ గారు యువతకు ఆదర్శప్రాయ నాయకుడని, ప్రజాసేవనే జీవిత లక్ష్యంగా ముందుకు సాగుతున్న వ్యక్తిత్వమున్న నాయకుడిగా ప్రశంసించారు. ఆయన నాయకత్వం భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్టేట్ జాయింట్ యాక్షన్ కమిటీ ఎకనమికల్ వికర్ సెక్షన్ వైస్ ప్రెసిడెంట్ , శేరిలింగంపల్లి ప్రెసిడెంట్ వినోద్ రావు ,జి వి రెడ్డి,యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు,టీమ్ యలమంచితో పాటు రాచమల్ల భాస్కర్ గౌడ్,బండి రామకృష్ణ గౌడ్, కుమార్ యాదవ్,రాధాకృష్ణ,గోకినేపల్లి రమేష్, కామినేని శ్రీనివాసు,రత్నాచారి,సతీష్,నాగ సాయి,బొబ్బా సాయి తదితరులు పాల్గొన్నారు..

## ఆర్మూర్,భీంగల్ లో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 29 నేటి శుభోదయ: ఆర్మూర్,భీంగల్ మున్సిపల్ పట్టణాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం సందర్శించారు.నామపత్రాల స్వీకరణ నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేశారా,వార్డు స్థానాలకు ఎన్ని నామినేషన్లు దాఖలు అయ్యాయి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.నామపత్రాలు తెలుగు,ఆంగ్లం,హిందీ భాషలలో అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు.ఆర్మూర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న నామినేషన్ల స్వీకరణ కేంద్రంలో పలు లోపాలను గమనించిన కలెక్టర్ సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఏవైనా సందేహాలు ఉంటే పై అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని,అనవసర తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఎక్కడైనా రీపోలింగ్ కు అవకాశం కల్పిస్తే,సంబంధిత మున్సిపల్ కమిషనర్లను బాధ్యులుగా పరిగణిస్తామని అన్నారు.నామినేషన్ల పరిశీలన (స్క్రూటినీ) ప్రక్రియలో నిబంధనలను తు.చ తప్పక పాటిస్తూ,జాగ్రత్తగా నిర్వహించాలన్నారు.చివరి రోజైన శుక్రవారం అధిక సంఖ్యలో నామినేషన్లు దాఖలు అయ్యే అవకాశాలు ఉన్నందున,ఎలాంటి గందరగోళానికి తావు లేకుండా అప్రమత్తతతో విధులు నిర్వహించాలని హితవు పలికారు.కాగా,ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని,ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికలు జరిగేందుకు అందరూ సహకరించాలని కలెక్టర్ కోరారు.అభ్యర్థులు,అన్ని పార్టీల వారు ఎన్నికల నియమావళిని తు.చ



తప్పక పాటించాలని అన్నారు.ఆయా పార్టీల అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేస్తున్న వారు,నిర్ణీత గడువు లోపు బీ.ఫారం సమర్పించాలని,లేని పక్షంలో వారిని స్వతంత్ర అభ్యర్థులుగా పరిగణించడం జరుగుతుందని తెలిపారు.కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ,ఆర్మూర్,భీంగల్ మున్సిపల్ కమిషనర్లు ఉమా మహేశ్వర్,గంగాధర్,స్థానిక అధికారులు ఉన్నారు.

## నూతనోత్సాహంతో ముందుకు సాగుదాం

### కొత్తూరు మండలాన్ని బి జె పి పార్టీని కంచుకోటగా మలుచుకుందాం
### కొత్తూరు మండల బిజెపి అధ్యక్షులు అత్తాపురం మహేందర్ రెడ్డి
### మండల అధ్యక్షులుగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మహేందర్ రెడ్డిని సన్మానించిన బిజెపి కార్యకర్తలు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 29 : షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులుగా ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా అధ్యక్షులు అత్తాపురం మహేందర్ రెడ్డి గారిని శాలువలతో సన్మానించిన కొత్తూరు మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు. ఈ సందర్భంగా అత్తాపురం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలోని కొత్తూరు మండలము లోని భారతీయ జనతా పార్టీకి తిరుగులేని శక్తిగా తయారు చేద్దామని గ్రామ గ్రామాన కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విరివిగా తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతాప్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి,మాణిక్యం, జి గణేష్, వి శ్రీనివాస్,వి జంగయ్య, విక్రమ్ రెడ్డి,మల్లారెడ్డి, శ్రీధర్ చారి, ఎర్రోళ్ల యాదయ్య, జైపాల్ రెడ్డి, హనుమంతు నాయక్, లింగం నాయక్, రాఘవేందర్ గుప్తా, వరుణ్ గౌడ్, పాముల మురళి, వంశి చారి, కొండల్ చారి, రాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ గారికి నోటీసులు ఇవ్వడం రేవంత్ రెడ్డి దుర్మార్గపు పాలనకు నిదర్శనం

### కేసీఆర్ చేసిన అభివృద్ధి తెలంగాణ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర




### ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 29 :తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కి సిట్ నోటీసులు ఇవ్వటం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దుర్మార్గపు పాలనకు నిదర్శనమని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.కేసీఆర్ గారు ప్రారంభించిన పథకాలు అమలు చేయలేక ఈ ప్రభుత్వం ఇలా డ్రామాలకి తెరలేపారని,తెలంగాణ కోసం తన ప్రాణాలను సైతం లెక్క చేయని వ్యక్తి కేసీఆర్ గారని అలాంటి వ్యక్తిని మీ రాజకీయ లబ్ధి కోసం,చిల్లర ప్రయోజనాల కోసం ఆయన వ్యక్తిత్వాన్ని ఆయన స్థాయిని పలుచన చేస్తాం అంటే మీ తరం కాదని,కేసీఆర్ చేసిన అభివృద్ధి తెలంగాణ ప్రజల గుండెల్లో చెరగని ముద్రని,ఈ రేవంత్ రెడ్డి దుర్మార్గ పాలనను తెలంగాణ సమాజం గమనిస్తుందని ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేరోజు వస్తుందని ఎమ్మెల్సి నవీన్ రెడ్డి అన్నారు..

## శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



పులిచెర్ల, జనవరి 29,(నేటి శుభోదయ) :చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం. కల్లూరు శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో గురువారం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కల్లూరుకు చెందిన లక్ష్మీ దేవమ్మ శేషాద్రి మనవరాలు నామకరణ సందర్భంగా స్వామివారికి అభిషేకం విశేష అలంకరణ జరిపారు మృత్యుంజయ హోమం నిర్వహించి. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు స్వామివారికి మహా మంగళహారతి గావించి తీర్థప్రసాదాలు స్వీకరించారు ఆలయ ప్రధాన అర్చకులు రాజశేఖర్ దీక్షితులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అటవీ శాఖ అధికారి సుబ్రహ్మణ్యం స్వామి వారిని దర్శించుకున్నారు.

## వందేమాతరం కేవలం గేయం కాదు భారతీయుల భావోద్వేగాల స్ఫూర్తి

**- తెలంగాణ వర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి యాదగిరిరావు**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 29 నేటి శుభోదయ: తెలంగాణ విశ్వవిద్యాలయంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ వారి సౌజన్యంతో 150 వసంతాల వందేమాతర ఛాయాచిత్ర ప్రదర్శనను విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి.యాదగిరిరావు సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ సహాయ సంచాలకులు కోటేశ్వరరావు,యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ అపర్ణ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ.. వందేమాతరం కేవలం గేయం మాత్రమే కాదని అది భారతీయుల నూతనత్వాన్ని,ఐకమత్యాన్ని,త్యాగాన్ని ప్రతిబింబించే భావోద్వేగాల సమ్మేళనమని పేర్కొన్నారు.వందేమాతర గేయం భారత స్వాతంత్రోద్య సమయంలో ఉద్యమకారులలో శక్తిని నింపిందని గుర్తు చేశారు.ఈ గేయం సమగ్రతను పెంపొందించడంలో ఒక మంత్రంగా పని చేసిందని, హేతుబద్ధతను నేర్పించిందని ఉద్ఘాటించారు.ఈ సందర్భంగా వందేమాతర గేయాన్ని ఆలపించకుండా ఆదేశించిన నిజాం పాలకులను ప్రశ్నించిన ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థుల ఉపాధ్యాయుల ధైర్య సాహసాలను కొనియాడారు.మహిళా సాధికారత భారతదేశనికి కొత్త కాదని భారత రాజ్యాంగ రచనలో భారతీయ మహిళలు పాల్గొనడాన్ని దేశ మహిళా సాధికారతగా చూడాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ వికాసిత్ భారత్ 2047 ను చేరుకోవడానికి నేటి యువతరం నాటి మహనీయుల స్ఫూర్తిని బాటలుగా వేసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వ్యాసరచన పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి వైస్ ఛాన్సలర్ బహుమతి ప్రధానం చేశారు.కళాంతర్ పోటీలో విజేతగా నిలిచిన స్థానిక నిశిత డిగ్రీ,పీజీ కళాశాల విద్యార్థి సోయల్ అహ్మద్ ను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ అపర్ణ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ హలీంఖాన్ డాక్టర్ స్వప్న డాక్టర్ స్రవంతి డాక్టర్ ఎన్ స్వామి యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రాంబాబు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ హారతి హాస్టల్స్ చీఫ్ వార్డెన్ ప్రొఫెసర్ రవీందర్ రెడ్డి వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్తూరు మండలం లో ఉత్సాహంగా ముఖ్యమంత్రి కప్-2026 క్రీడా పోటీలు




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 29 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ముఖ్యమంత్రి కప్ (జవీ జఖూ) - 2025-26' లో భాగంగా కొత్తూరు మండల స్థాయి క్రీడా పోటీలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. కొత్తూరు మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు మున్సిపల్ చైర్మన్ లావణ్య దేవేందర్ యాదవ్,కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొంగళ్ళ హరినాథ్ రెడ్డి మున్సిపాలిటీ అధ్యక్షులు జె సుదర్శన్ గౌడ్ ?కౌన్సిలర్ హేమ దేవేందర్, ఎంపిడిఓ అరుంధతి, ఎంఆర్ఓ రవీందర్ రెడ్డి, మరియు ఎంఈఓ వెంకట్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు,

### వీరితో పాటు రాజకీయ ప్రముఖులు

గూడూరు సర్పంచ్ దయానంద్ గుప్తా,?మల్లాపూర్ సర్పంచ్ నర్సింహా రెడ్డి,?మక్తగూడ సర్పంచ్ శ్రీరాములు, కోడిచర్ల సర్పంచ్ నర్సమ్మ, మరియు రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు, పల్లె నుండి ప్రపంచ స్థాయి విజేతల వరకు అనే నినాదంతో గ్రామీణ క్రీడాకారులలోని నైపుణ్యాన్ని వెలికితీయడమే లక్ష్యంగా ఈ పోటీలు నిర్వహించారు,వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరిచి ట్రోఫీలు మరియు మెడల్స్ సాధించిన విద్యార్థులను, క్రీడాకారులను అతిథులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు మున్సిపాలిటీ మరియు మండల పరిధిలోని వివిధ పాఠశాలల పిటి (ాజు) లు, వ్యాయామ ఉపాధ్యాయులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. క్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా క్రమశిక్షణకు ఎంతో తోడ్పడతాయని ఈ సందర్భంగా కొనియాడారు, మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు తదుపరి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికవుతారని అధికారులు వెల్లడించారు.

## డిస్ట్రిక్ట్ డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో 1592 కేజీల నిషేధిత గంజాయి దహనం

**7 కోట్ల 96 లక్షల రూపాయల విలువ చేసే నిషేధిత గంజాయిన దహనం**



కొత్తగూడెం, నేటి శుభోదయ ::: జిల్లాలోని 08 పోలీస్ స్టేషన్లలో నమోదైన 13 కేసుల్లో వివిధ సందర్భాల్లో నిందితుల వద్ద నుండి సీజ్ చేసిన 1592 కేజీల నిషేధిత గంజాయిని బుధ, గురువారాల్లో రెండు రోజుల పాటు తల్లాడ మండలం గోపాలపేట లోని బయో డిస్పోజల్ ప్లాంట్ పర్యావరణ కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటిస్తూ జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో దహనం చేయడం జరిగింది. దహనం చేసిన నిషేధిత గంజాయి విలువ సుమారుగా 7 కోట్ల 96 లక్షల రూపాయలు ఉంటుంది.జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ అయిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచనలతో సభ్యులైన పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో కోర్టు వారి అనుమతి తీసుకుని ఈ నిషేధిత గంజాయిని గురువారం ఉదయం నుండి సాయంత్రం వరకు దశల వారీగా విభజించి దహనం చేయడం జరిగింది. ఎన్ డిపిఎస్ యాక్ట్ లోని నియమ నిబంధనల ప్రకారం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నిల్వ ఉన్న గంజాయిని దహనం చేయడం జరిగిందని ఎస్పీ తెలియజేసారు.కొందరు అక్రమార్జనలో భాగంగా గంజాయిని విక్రయిస్తూ పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రలోభాలకు గురి చేస్తూ మత్తులోకి దించుతున్నారని,ఈ విధంగా ఆసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారిని అరికట్టడం కోసం జిల్లా వ్యాప్తంగా రహస్య బృందాల్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఎవరైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మత్తుకు బానిసలై గంజాయి లాంటి మత్తు పదార్థాలను సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## మరొక్కసారి ప్రతిభ చాటి బంగారు పతకాన్నీ కౌవసం

**మణికొండ బాల్ బ్యాట్మెంటన్ ముఖ్య సలహాదారుడు అందె లక్ష్మణ్ రావు.**




రాజేంద్ర నగర్,జనవరి29(నేటి శుభోదయ):మణికొండ బాల్ బ్యాట్మెంటన్ అధ్యక్షుడు గాలి రామ్ మోహన్ రావు ఇప్పటి వరకూ సాధించిన విజయాలకు తోడుగా తన ప్రతిభను మరొక్కసారి చాటుకుని బంగారు పతకాన్నీ సాధించడం జరిగిందని మణికొండ బాల్ బ్యాట్మెంటన్ ముఖ్య సలహాదారుడు అందె లక్ష్మణ్ రావు తెలిపారు.మహారాష్ట్రలోనీ నాసిక్ సిటీలో జనవరి 27 నుండి 31వరకు ప్రతిష్టాత్మకముగా జరుగుతున్న నేషనల్ మాస్టర్స్ గేమ్స్ 2026లో అంతర్భాగమైన జవాలిన్ త్రో లొ ఇట్టి గోల్డ్ మెడల్ సాధించడం జరిగినదనీ మణికొండ బాల్ బ్యాట్మెంటన్ ముఖ్య సలహాదారుడు అందె లక్ష్మణ్ రావు తెలిపారు.

# క్రీడా స్ఫూర్తిని చాటుతూ ముందుకు సాగండి : చక్రాధర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: క్రీడా స్ఫూర్తిని చాటుతూ ముందుకు సాగాలని సీపన చక్రధర్ ఫౌండేషన్ ఎక్స్లెన్స్ పార్క్ రోబోటిక్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డ్రోన్ టెక్నాలజీ స్టీమ్ ఆటోమేషన్ అధినేత చక్రాధర్ అన్నారు. ఇందిరాగాంధీ 5వ సీనియర్ మహిళా టి 20 క్రికెట్ ఛాంపియన్షిప్ టోర్నమెంట్ నిర్వాహకులు, ఖమ్మం ఖమ్మం క్రికెటర్ అసోసియేషన్ కన్వీనర్ మహమ్మద్ మతిన్, ఏ డబ్ల్యు టి సి ఏ డైరెక్టర్ సందీప్ ఆర్య లను వారు ప్రత్యేకంగా అభినందించారు. నేటి ఈ సమాజంలో విద్యతోపాటు క్రీడ కూడా ఎంతో ప్రధానమని మనకు ఈ రెండు అంశాలు రెండు నేత్రాలు లాంటివని ఆయన అన్నారు. మహిళలలో క్రికెట్ క్రీడను ప్రోత్సహించడంలో పేరెంట్స్ మరింత ముందుకు రావాలని మహిళా క్రీడాకారులు కూడా తాత్కాలిక క్రీడ ప్రదర్శన కోసం కాకుండా ఒక లక్ష్యంతో క్రీడని ఎంచుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఏవిధంగా కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు ఈశ్వర్ , యశ్వంత్, నిర్వాహకులు ఖమ్మం క్రికెట్ అసోసియేషన్ కన్వీనర్ మహమ్మద్ మతీన్, ఏ డబ్ల్యుటిసిఏ డైరెక్టర్ సందీప్ ఆర్య, క్రీడాకారులకు భోజన వసతి సౌకర్యం కల్పించిన రాజస్థాన్ మార్బుల్స్ అధినేత బావర్జి, క్రీడాకారులకు మౌలిక వసతులు కల్పించిన ప్రముఖ అడ్వకేట్ స్వామి రమేష్, చక్రధర్, ఉమేష్ , సీనియర్ జర్నలిస్టు కవి రచయిత మంత్రి ప్రగడ శ్రీనివాసరావు, ప్రముఖ ప్రముఖ వైద్యులు ప్రవీణ్ కుమార్, బస్సు సౌకర్యం కల్పించిన విద్య సంస్థల అధినేతలు ఆర్ జె సి కృష్ణ , కొండ శ్రీధర్ రావు, క్రీడాకారులకు క్రీడ మైదానాన్ని మైదాన వసతి కల్పించిన ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపల్, సీనియర్ జర్నలిస్ట్ జానిపాషా, జర్నలిస్ట్ లు గణేష్, డిఎన్బి మాధవ్, పవన్, యాసిన్ పాషా, నలుగురు కెమెరామెన్లు, ఐ ఎన్ టీ యూ సి సీరం శెట్టి వేణులకు నిర్వాహకులు మహమ్మద్ మతిన్ కృతజ్ఞతలు తెలిపారు.



### క్రీడా పోటీల వివరాలు

ఢిల్లీ వర్సెస్ మహారాష్ట్ర జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో ఢిల్లీ జట్టు విజయం సాధించి, మొదటిగా బ్యాటింగ్ మహారాష్ట్ర 20 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి 161 పరుగులు చేయగా ఢిల్లీ జట్టు రెండు వికెట్లు కోల్పోయి 162పరుగులు చేసి విజయం సాధించింది, ప్రియాన్ పాండే 58 బంతులలో 78 పరుగులు చేసి ఉమెన్ ఆఫ్ ద మ్యాచ్ గా ఎంపికైంది, షేర్యా 52 పరుగులు, ఢిల్లీ బోలర్ యస్తిక నాలుగు ఓవర్లలో 15 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు తీసుకున్నారు,మహారాష్ట్ర జట్టు లో సానియా ఒక్కరే 46 పరుగులు చేశారు, మధ్యాహ్నం మ్యాచ్ ఉత్తరఖండ్ వర్సెస్ తమిళనాడు ఉత్తరాఖండ్ 228 పరుగులు చేశారు రూపాలి 113 పరుగులు చేసి అవుట్ అయినారు. తమిళనాడుజట్టు పై సునాయా సంగా ఉత్తర్ఖండ్ విజయం సాధించింది, 3వ మ్యాచ్ లో తెలంగాణ జట్టుపై ఉత్తరప్రదేశ్ జట్టు విజయం సాధించింది, ఉత్తర ఖండ్ క్రీడాకారిణి 63 బంతులలో 113 పరుగులు చేశారు.

# ఫిర్యాదుల కొరకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు.

## కలెక్టర్ నారాయణ రెడ్డి వెల్లడి.

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 29: ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు.మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలలో కంట్రోల్ రూములను ఏర్పాటు చేయడం జరిగినదని,ఎన్నికలకు సంబంధించిన సమాచారం,ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని, ఈ కంట్రోల్ రూమ్ లో (24) గంటలు సిబ్బంది అందుబాటులో ఉంటారని, పిర్యాదులను రికార్డ్ చేస్తూ నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ప్రజలు మున్సిపల్ ఎన్నికలు-2026కు సంబంధించి ఫిర్యాదులకై ఈ



టోల్ ఫ్రీ నెంబర్లను సంప్రదించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

వివరాలు.

1. ఆమన్ గల్ కంట్రోల్ రూమ్ నెంబర్ : 9032305567
2. చేవెళ్ళ కంట్రోల్ రూమ్ నెంబర్ : 9493321468
3. ఇబ్రహీంపట్నం కంట్రోల్ రూమ్ నెంబర్ : 9032123653
4. మొయినాబాద్ కంట్రోల్ రూమ్ నెంబర్ : 7661097839
5. షాద్ నగర్ కంట్రోల్ రూమ్ నెంబర్ : 9182403236
6. శంకర్ పల్లి కంట్రోల్ రూమ్ నెంబర్ : 7386755646..


## ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం ఉన్న పార్టీ బిజెపి

**రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మన ఇందూరు**

**మన మేయర్ నినాదంతో ముందుకెళ్దాం**

**22వ డివిజన్ నుండి బిజెపిలోకి భారీగా చేరికలు**

**బిజెపి అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 29 నేటి శుభోదయ: నరేంద్ర మోడీ వరుసగా గత మూడు ధపాలుగా ప్రధానిగా దేశాన్ని పరిపాలిస్తూ ఏమాత్రం అవినీతి లేని దేశంగా భారతదేశాన్ని ప్రపంచంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతున్నారని ఇందూరు ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు.గురువారం బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులచారి అధ్యక్షతన అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ సమక్షంలో నగరంలోని 22వ డివిజన్ నుండి మాజీ కార్పొరేటర్ పోతుల పురుషోత్తం అదే డివిజన్ నుండి తాటికొండ రాము,ఆకుల శ్రీనివాస్,రాజ్ కుమార్,గౌత ఆనంద్,కుందన్ శ్రీనివాస్ లతో పాటు సుమారు 200 మంది డివిజన్ వాసులు బిజెపి పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మన ఇందూర్ మన మేయర్ అనే నినాదంతో బిజెపి శ్రేణులు ప్రతి డివిజన్ లో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు.బిజెపి పార్టీ అంటేనే అభివృద్ధి అని అభివృద్ధి అంటేనే బిజెపి పార్టీ అని ఆయన కొనియాడారు.ముఖ్యంగా ఎంపీ అరవింద్ జిల్లాలో చేస్తున్న విస్తృత అభివృద్ధి పనులకు ఆకర్షితులై,మున్సిపల్ ఎన్నికలకు ముందు బిజెపి పార్టీలో చేరడం శుభపరిణామం అని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.ఉజ్వల్ యోజన కింద గ్యాస్ సిలిండర్లు తక్కువ ధరకే అందివ్వడం,అలాగే చిరు వ్యాపారులకు ముద్ర లోన్ పథకం కింద లక్ష రూపాయల వరకు రుణ సదుపాయాలు అందివ్వడం,వాటి ద్వారా చిన్న,మధ్య తరగతి ప్రజలు స్వతహాగా వ్యాపారాలు నిర్వహించుకునేందుకు ఈ రుణాలు ఎంతగానో దోహదపడుతున్నాయని ఆయన అన్నారు.అదేవిధంగా కేవలం 14 రూపాయలతో దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోడీ రెండు లక్షల జీవిత బీమా కల్పించడం ప్రపంచంలో ఎక్కడా లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఇక రాబోయే రోజుల్లో కచ్చితంగా మున్సిపల్ కార్పొరేషన్ పై బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమని ఈ చేరికల ద్వారా తనకు పూర్తి నమ్మకం కలుగుతుందని ఆయన దీమా వ్యక్తం చేశారు.ఇదిలా ఉండగా 22వ డివిజన్ మహిళా మణులు రాబోయే రోజుల్లో బిజెపి వైపే తాముంటామని ఎమ్మెల్యేకి భరోసా కల్పించారు.

# పట్టుమని పాతిక..

**రెండు రోజుల నామినేషన్లు ఇవే..**

**26 నామినేషన్లు.. 25 మంది అభ్యర్థులు**

**చివరి రోజున పెరిగే అవకాశం..**

**రెండవ రోజు 16 వరకు నామినేషన్లు నిల్**




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 29: మున్సిపాలిటీలో నామినేషన్ల ప్రక్రియ మందగొండిగా కొనసాగుతుంది. మొదటిరోజు కేవలం 5 మంది అభ్యర్థులు ఆరు నామినేషన్లు వేయగా, రెండవ రోజు కూడా ఈ సంఖ్య స్వల్పంగానే ఉంది. గురువారం రోజు వివిధ పార్టీల నుంచి కేవలం 20 మంది నామినేషన్లు వేశారు. ఇక శుక్రవారం చివరి రోజు కావడంతో నామినేషన్ల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. గురువారం వేసిన నామినేషన్లలో బీఆర్ఎస్ నుంచి పదిమంది, కాంగ్రెస్ నుంచి ఐదు మంది, బిజెపి నుంచి నలుగురు, బీఎస్పీ నుంచి ఒక్కరు చొప్పున నామినేషన్లు వేశారు. 28 వార్డులు ఉండగా కేవలం 25 నామినేషన్లు మాత్రమే ఉండడం గమనార్హం. కొన్ని వార్డుల నుంచి ఇప్పటిదాకా ఒక్క నామినేషన్ కూడా నమోదు కాలేదు. అగ్ర పార్టీలు బీఫాముల విషయాన్ని ఎటు తేల్చకపోవడంతో ఆశావాహులు గందరగోళంలో పడ్డారు. నామినేషన్ వేయాలా వద్దా అన్న మీమాంసలో కనిపిస్తున్నారు. మరి రేపటికైనా పరిస్థితిలో ఏదైనా మార్పు వస్తుందా.. అన్నది వేచి చూడాలి..

## వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా బిజెపి నాయకులు రొట్టెల శ్రీనివాస్ నామినేషన్



గజ్వేల్ నియోజకవర్గం 29 జనవరి 2026 : నేటి శుభోదయ: గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 4వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థిగా రొట్టెల శ్రీనివాస్ ఈ రోజు తన నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధి కేవలం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంతోనే సాధ్యమని ప్రజలందరికీ తెలుసనన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి కోసం బిజెపి అభ్యర్థిగా కమలం గుర్తు పై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని, ఆయన 4వ వార్డు ప్రజలను కోరారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్, గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు మనోహర్ యాదవ్, సీనియర్ నాయకులు గాడిపల్లి భాస్కర్ ఆశీస్సులతో తాను ప్రజల ముందుకు వస్తున్నానని శ్రీనివాస్ పేర్కొన్నారు. వార్డు సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని, ప్రజలందరూ తన గెలుపుకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ సీనియర్ నాయకులు దేవేందర్, ఎల్లేష్, కృష్ణ, వెంకటయ్య, మల్లేశం, రాజు, కార్తిక్, మధు, బాబు, వినయ్, కార్యకర్తలు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు కుటుంబానికి టీడబ్ల్యూజేఎఫ్ మద్దతు

**రోడ్డు ప్రమాదంలో గాయపడిన టిబిజేఏ అధ్యక్షుడు సామ్రాట్ గుప్తా కుమారుడు**

**పరామర్శించిన రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య**



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్ నాగోల్ రాక్టౌన్ కాలనీలోని పవన్ సాయి ఆర్థోపెడిక్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్, టీబీజేఏ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు సామ్రాట్ గుప్తా కుమారుడు హర్షిత్ తేజను ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య గురువారం పరామర్శించారు. సిద్ధిపేట జిల్లాలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న హర్షిత్ తేజ తన మామయ్యతో కలిసి కారులో ప్రయాణిస్తుండగా లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ తీవ్ర ప్రమాదంలో అతనికి కుడికాలు, కుడిచేయి విరిగాయి. ప్రస్తుతం పవన్ సాయి ఆర్థోపెడిక్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ, నేడు శస్త్రచికిత్స నిర్వహించ నున్నట్లు వైద్యుడు డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య తర్షిత్ తేజ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, సామ్రాట్ గుప్తా కుటుంబానికి ధైర్యం చెప్పారు. అలాగే వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5,000 ఆర్థిక సహాయం అందజేసి, టీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టు కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.



## కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన పద్మాబాయి నర్సింగరావు




గజ్వేల్ నియోజకవర్గం 29 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు కౌన్సిలర్ గా భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థిగా కళ్యాణ్ కర్ పద్మాబాయి - నర్సింగరావు గురువారం నాడు గజ్వేల్ పట్టణ కేంద్రంలోని ఐఓసి కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 17వ వార్డు ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, వార్డును గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ లోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీని కెసిఆర్ వందల కోట్లతో అభివృద్ధి చేశారని, ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టే విధంగా మొగ్గు చూపుతున్నారని, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పై బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని భీమా వ్యక్తం చేశారు. వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసుకునే భాగ్యం కల్పించాలని, 17వ ప్రజలు ఆశీర్వదించి, కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిద్ధులూర్ లో నూతన సర్పంచ్ తొలి సమావేశం

## సర్పంచ్ మాల శ్రీనివాస్,



నేటి శుభోదయ వికారాబాద్ 29 జనవరి : వికారాబాద్ మండలం సిద్దులూర్ గ్రామంలో గురువారం నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు గ్రామస్థాయి అధికారులతో తొలి గ్రామ సభ సమావేశం నిర్వహించారు. గ్రామ అభివృద్ధి, ప్రజలకు అందాల్సిన సేవలు సక్రమంగా అమలయ్యే విధంగా చేస్తున్నాడు. సర్పంచ్ మాల శ్రీనివాస్



మాట్లాడుతూ, ఆరోగ్యం, విద్యుత్ స్తంభాలు వేయడం , వ్యవసాయం, విద్య, అంగన్వాడి షేడ్ 10 లక్షలు, మంజురు, మహిళ సమైక్య సంఘం భవనం 10 లక్షల రూపాయలు మంజూరు, దాత సాయం తో మినరల్ వాటర్ మిషన్, విషయంలో అందరు గ్రామస్తులు బాధ్యతగా వ్యవహరించాలని, గ్రామాభివృద్ధే లక్ష్యంగా కలిసి పనిచేయాలని, ప్రజలకు సంబంధించిన పనులు ఆలస్యం కాకుండా సకాలంలో పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటయ్య గౌడ్,, సెక్రటరీ ప్రసన్న కుమార్ , అంగన్వాడీలు , విజయలక్ష్మి, ఏఎన్ఎం శంకరమ్మ వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్ ఎర్ర అశోక్, కారోబార్ మల్లేశం, అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ బీఆర్ఎస్వి నియోజకవర్గం అధ్యక్షుడు కట్టెలమండి గౌతమ్ ని ప్రివెన్షన్ అరెస్ట్ చేసిన పోలీసులు



రాజేంద్రనగర్,జనవరి 29(నేటి శుభోదయ):పోలీసులు రాజేంద్రనగర్ బీఆర్ఎస్వి నియోజకవర్గం అధ్యక్షుడు కట్టెలమండి గౌతమ్ ని ప్రివెన్షన్ అరెస్ట్ చేయడం జరిగిందన్నారు.కేసీఆర్ కు సిట్ నోటీసులు జారీ చేయడం వల్ల ఎక్కడ రోడ్డుపైకి వచ్చి నిరసన కార్యక్రమాలు చేపడతారాని పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.

# అత్యంత వైభవంగా సత్యనారాయణస్వామి వ్రతాలు



గుడివాడ, జనవరి 29 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) సత్యనారాయణస్వామి కళ్యాణాన్ని పురస్కరించుకుని గురువారం సత్యనారాయణస్వామి వ్రతాలు అత్యంత వైభవంగా జరిగాయి.స్థానిక ఎన్. టి. ఆర్.కాలనీ లోని గణేష్ నగర్ లోని త్రిశక్తి త్రిమూర్త స్వరూప శ్రీసిద్ధి వినాయక స్వామి దేవస్థానం ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మూడు రోజులపాటు



హరిగే కార్యక్రమాలల్లో భాగంగా ముగింపురోజు శతాధిక ప్రతిష్టాచార్య శ్రీమాన్ చలమచజరిగాయి.



ర్ల మురళీకృషమా చార్యులు ఆధ్వర్యంలో సత్యనారాయణస్వామి వ్రతాలు అత్యంత వైభంగా జరిగాయి. సత్యనారాయస్వామి వ్రతం లో 108 దంపతులు పాల్గొని వ్రతాలు చేసుకున్నారు. వ్రతానికి ఏర్పాటు చేసిన దేవతామూర్తుల విగ్రహాలు కన్నులవిండుగా అలంకరణ చేయడం భక్తులను ఆకర్షించాయి.ఆహ్లాదకర వాతావరణంలో స్వామి కథను శ్రవణానందకరంగా మురళీకృష్ణమాచార్యులు జరిపించగా భక్తులు పారవశంలో స్వామిని కొనియాడారు. అనంతరం 10వేల మందికి అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# మున్సిపల్ పీఠంపై టీఆర్పీ జెండా ఎగరవేస్తాం

## టీఆర్పి కౌన్సిలర్ అభ్యర్థి నాగమణి నర్సింగ్

### 1వ వార్డు కౌన్సిలర్ గా నామినేషన్ దాఖలు చేసిన నాగమణి - నర్సింగ్




నేటి శుభోదయ : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 1వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరపున నాగమణి నర్సింగ్ గురువారం నాడు గజ్వేల్ పట్టణ కేంద్రంలోని ఐఓసి కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజనులకు రాజ్యాధికారం కల్పించాలనే ఉద్దేశంతో తీన్మార్ మల్లన్న తెలంగాణ రాజ్యాధికార పార్టీని స్థాపించడం జరిగిందని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు అందరూ ఏకమై బహుజనులకు రాజ్యాధికారం దిశగా ముందుకు సాగాలని తెలిపారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికలలో ఇతర పార్టీలో ఉన్న వారు ఎవరైనా పార్టీ బి ఫామ్ లు రాకపోతే టీఆర్పి బీఫాంలు ఇచ్చి వారిని పార్టీలోకి ఆహ్వానిస్తుందని తెలిపారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పీఠంపై టీఆర్పి జెండా ఎగరవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తుప్పతి బిక్షపతి, జిల్లా ఉపాధ్యక్షులు పి నర్సింగ్, మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ బాబా, జిల్లా యూత్ అధ్యక్షులు పేర్ల కిషన్,జిల్లా మహిళా అధ్యక్షురాలు తుప్పతి శ్వేత, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు మౌనిక, జిల్లా రైతు సమితి అధ్యక్షులు పుట్ట రమేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం వెంకటేష్, మైస ప్రభుదాస్, బుడిగే ప్రవీణ్, సంగపురం శేఖర్, దయ్యాల రవి, మైస ప్రవీణ్, దయ్యాల వినయ్, తుడుం శ్రీకాంత్, పోతగల్ల శివకుమార్, ఎర్రవల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి పోటీలకు విజ్ఞాన్ విద్యార్థి

## నెట్ బాల్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన పెత్తుల విద్యార్థి

### అమ్మాయిలు అన్ని రంగాలలో రాణించాలి విజ్ఞాన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ రుద్రాణి



ఇబ్రహీంపట్నం(నేటి శుభోదయ) ప్రతినిధి జనవరి 29: ఇబ్రహింపట్నం పరిధిలోని ఎస్ జి ఎఫ్ నెట్ బాల్ లో జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి లో ఉత్తమ ప్రతిభ కనబరిచి పెత్తుల గ్రామానికి చెందిన చిలుకల సత్తయ్య కుమార్తె లిఖిత విజ్ఞాన్ హైస్కూల్ లో చదువుతూ క్రీడలలో రాణించడం వల్ల జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఈనెల 28 నుండి 31 వరకు మహారాష్ట్రలో జరిగే జాతీయస్థాయి యు/17 నెట్





బాల్ పోటీలలో తెలంగాణ రాష్ట్ర టీం కి ప్రాతినిధ్యం వహించనుంది. ఈ సందర్భంగా విజ్ఞాన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ రుద్రాణి మాట్లాడుతూ, అమ్మాయిలు చదువులతో పాటు అన్ని రంగాలలో రాణించేటట్లు విద్యార్థులను ప్రోత్సహించాల్సిన బాధ్యత మనందరిపైన ఉంది అని తెలిపినారు. మా విజ్ఞాన్ హై స్కూల్లో విద్యార్థులలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి ప్రోత్సహించడం జరుగుతుంది. క్రీడలలో విద్యార్థులకు నైపుణ్యాన్ని ప్రదర్శించేటట్లు చేస్తున్న పీఈటి రాజశేఖర్ ని అభినందించడం జరిగింది.

# రాయలసీమ సస్యశ్యామలం కావాలి

## దత్త పీఠం ఆధ్వర్యంలో భారీగా వన మహోత్సవం

## బొమ్మపర్తి జయలక్ష్మి పురంలో చెట్లు నాటిన శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ శ్రీ శ్రీ శ్రీ విజయానంద తీర్థ స్వామీజీ

## దత్త క్రియా యోగాతో ఆరోగ్యం జయలక్ష్మి పురంలో దత్త క్రియాయోగ తరగతులు ప్రారంభం



అనంతపురం, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, "నేటి శుభోదయ" ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: రాయలసీమను సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా దత్తపీఠం అనంతపురం జిల్లాలోని రాప్తాడు మండలంలో గల జయలక్ష్మి పురం బొమ్మపర్తి నందు దత్త వనమొత్సవాన్ని నిర్వహించడం జరుగుతున్నదని దీని ద్వారా వర్షాలు పెద్ద ఎత్తున కురుస్తాయని దత్త పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు. రాప్తాడు మండలం బొమ్మపర్తి జయలక్ష్మి పురం గ్రామంలో దత్త వనమొత్సవం కార్యక్రమం దత్తవనం చెట్లు నాటే కార్యక్రమాన్ని దత్తపీఠం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మైసూరు దత్త పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ, దత్తపీఠం ఉత్తరాధికారి శ్రీ శ్రీ విజయానంద తీర్థ స్వామీజీ పాల్గొని చెట్లు నాటారు. అనంతపురం జిల్లా కరువు నుంచి కాపాడాలన్నదే లక్ష్యం అని, ఈ ప్రాంతంలో వర్షాలు కురిసి రైతుల ఆనందంగా ఉండాలన్నదే దత్తపీఠం లక్ష్యం అని జయలక్ష్మి పురం బొమ్మ పరిధిలో 100 ఎకరాల్లో చెట్లు నాటే కార్యక్రమం నిర్వహిస్తున్నామని దీని ద్వారా ఇక్కడ ప్రజలకు వర్షాలు కురవడంతో పాటు ఆరోగ్యంగా ఉండాలన్నదే తమ ధ్యేయమని తన సొంత గ్రామంలో ఇది చేయాలని సంకల్పించామనిశ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు. అనంతపురం జిల్లా జిల్లాలో ప్రతి ఒక్కరూ చెట్లు నాటాలని చెట్లు సంరక్షించాల్సిన బాధ్యత కూడా ప్రతి ఒక్కరిపై ఉందని నేటి యువత ముఖ్యంగా మన రాయలసీమలో పెద్ద ఎత్తున చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించడం ద్వారా రాయలసీమలో మంచి వర్షాలు కురిసే అవకాశం ఉందని శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు. అదేవిధంగా ఈరోజు జయలక్ష్మి పురంలో దత్త క్రియాయోగ తరగతులను ప్రారంభించామని దీని ద్వారా ఆరోగ్యం సిద్ధిస్తుందని నేటి ప్రపంచంలో యోగా ప్రతి మానవుడు ఒక భాగస్వామిగా కావాల్సిన అవసరం ఉందని యోగా ద్వారా అన్ని ఆరోగ్యానికి శక్తిని ఇస్తుందని శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు. దత్తపీఠం ఉత్తరాధికారి శ్రీశ్రీశ్రీ



విజయానంద తీర్థ స్వామీజీ మాట్లాడుతూ దత్తపీఠం ఆధ్వర్యంలో జయలక్ష్మి పురం బొమ్మ పరిధిలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా దత్త క్రియాయోగ తరగతులను జయలక్ష్మి పురంలో నిర్వహించడం జరిగిందని, రాష్ట్రవ్యాప్తంగా అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 500 మందికి ఈ కార్యక్రమంలో దత్త క్రియ యోగ తరగతులు నిర్వహిస్తున్నామని వారు అయా ప్రాంతాల్లో ఆయా జిల్లాలలో దత్త పీఠం ఆధ్వర్యంలో యోగ నిర్వహించి ప్రజలందరికీ ఆరోగ్యం ఇవ్వాలన్నదే దత్తపీఠం లక్ష్యమని శ్రీశ్రీశ్రీ విజయానంద తీర్థ స్వామీజీ అన్నారు. అనంతరం స్వామీజీ భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. సాయంత్రం దత్త భక్తులకు స్వామీజీ దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రత్యక్ష దైవం శిరిడి సాయి సినిమా షిరిడి సాయిబాబా పాత్రధారి మచ్చ రామలింగారెడ్డి కుటుంబ సమేతంగా స్వామీజీని దర్శించుకుని ఆశీస్సులు తీసుకున్నారు. మైసూరు దత్తపీఠం నుంచి శ్రీనాథ్ స్వామీజీ ట్రస్ట్ సభ్యులు ట్రస్టు సభ్యులు నారాయణ శర్మ నాయుడు తదితరులు పాల్గొన్నారు. స్వామీజీ మూడు రోజులపాటు జయలక్ష్మి పురంలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. జయలక్ష్మి మాత ఆరాధోత్సవం ఫిబ్రవరి ఒకటో తారీఖున ఆదివారం పెద్ద ఎత్తున నిర్వహించడానికి దత్త పీఠం ఏర్పాట్లు చేస్తుంది. శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ ప్రతిరోజు ఉదయం సాయంత్రం భక్తులకు దర్శనమిచ్చి భక్తులను ఉద్దేశించి మాట్లాడుతారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలకు ప్రజలే బుద్ధి చెబుతారు

## మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్

## కక్షపూరితంగా ఫోన్ టాపింగ్ పేరుతో వేధింపులు : మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు

## రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో టిఆర్ఎస్ గెలుపు తథ్యం : ఎమ్మెల్సీ తాత మధుసూదన్ రావు

వైరా, నేటి శుభోదయ ::: కాంగ్రెస్ మోసపూరిత హామీలకు ప్రజలే బుద్ధి చెబుతారని తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో టిఆర్ఎస్ సిపిఎం కైవసం చేసుకొనేందుకు ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాల కార్డును ఆయన ఆవిష్కరించారు. గురువారం వైరా మున్సిపాలిటీ బిఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడ్డ మహాలక్ష్మి, కళ్యాణ లక్ష్మి, నిరుద్యోగ బృతి, విద్యార్థులకు స్కూటీలు వంటి ఉత్త హామీలు ఇచ్చి హామీలు నెరవేర్చటంలో పూర్తిగా విఫలమైందని 25 నెలల కాలంలో ఇచ్చిన 6 గ్యారంటీల్ని పక్క ఉచిత బస్సు తప్ప మిగతా హామీలు ఒకటి కూడా నెరవేర్చడం లేదని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని ఇంటింటికి బాకీ కార్డు ఇచ్చి ప్రచార నిర్వహించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతుందని అభివృద్ధిలో శూన్యమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ఇప్పటికీ నిర్వహిస్తున్నారని అంతకుమించి రాష్ట్ర అభివృద్ధిలో ఏమాత్రం ముందుకు పోవడం లేదని అన్నారు.అనంతరం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ కేసీఆర్ హయాంలోనే తెలంగాణ లోని ప్రతి మున్సిపాలిటీ అభివృద్ధి



పదంలో ఉందని. అవి అభివృద్ధి పనులు నిర్వహిస్తుందని 100 కోట్ల అభివృద్ధి నిధులతో వైరా మున్సిపాలిటీని సుందర మున్సిపాలిటీగా ఏర్పాటు చేసేందుకు కేసిఆర్ బాటలు వేశారని అన్నారు. ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేత కేసిఆర్ పై తిట్ల పురాణం సిగ్గుచేటని స్థాయిని మించి మాట్లాడటం తగదని అన్నారు. వైరా మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగరవేసేందుకు ప్రతి ఒక్కరూ సమిష్టిగా పనిచేయాలని కోరారు.ఎమ్మెల్సీ తాత మసూదన్ రావు మాట్లాడుతూ అభివృద్ధి అంటేనే టిఆర్ఎస్ అని టిఆర్ఎస్ కు సిపిఎం కు ఓటు వేసి వైరా మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా మాజీ శాసనసభ్యురాలు డాక్టర్ భానోత్ చంద్రావతి, మంజుల మదన్ లాల్, లకావతగిరి బాబు, బచ్చు విజయకుమార్, పగడాల నాగరాజు, వనమా విశ్వేశ్వరరావు, కట్ట కృష్ణార్జునరావ్, బాణాల వెంకటేశ్వర్లు, మద్దెల రవి, కామినేని శ్రీనివాసరావు, కట్ట స్వరూప రాణి, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, నియోజకవర్గ కార్యదర్శి భూక్య వీరభద్రం, సుంకర సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# పాలే లేకుండా నెయ్యి తయారీ... జగన్మోహన్ రెడ్డి పని గోవింద..

మచిలీపట్నం, జనవరి 29 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) పాలు లేకుండా నెయ్యి తయారీ జరిగినట్లు సిట్ నివేదిక ఇవ్వడంతో జగన్మోహన్ రెడ్డి పని ఇక గోవిందా అని గౌడ కార్పొరేషన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా అధ్యక్షుడు, వీరంకి గురుమూర్తి, ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ అన్నారు.గత వైసిపి ప్రభుత్వంలో కల్తీ లడ్డు వ్యవహారంలో దోషులను శిక్షించాలని డిమాండ్ చేస్తూ గురువారం కోనేరు సెంటర్ నుండి రేవతి సెంటర్ భద్రాద్రి రామాలయం వరకు ర్యాలీగా కూటమి నాయకులు, కార్యకర్తలు వచ్చి, భద్రాద్రి రామాలయంలో తిరుమల లో జరిగిన లడ్డు కల్తీ అపచారాన్ని క్షమించాలని కోరుతూ దేవాలయంలో సంప్రోక్షణ కార్యక్రమం కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించి, గౌడ కార్పొరేషన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు, వీరంకి గురుమూర్తి విలేకరులతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి తిరుమల లడ్డు ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యిని వాడాడు. మహా పాపం, అపరాధం, మహాపచారం బహుశా ప్రపంచం మొత్తంలో ఎక్కడ కూడా దేవుడికి ఇలాంటి మహాపచారం చేసి ఉండరేమో అన్నారు. చుక్క పాలు లేకుండా 60 లక్షల లీటర్లు నెయ్యి కొనుగోలు చేసి డబ్బులు కొట్టేశారు అన్నారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో దేవుడితో ఆటలాడారు అని మండిపడ్డారు. నిజం ఎప్పటికైనా గెలుస్తుందని కల్తీ నెయ్యి జరిగిన మాట వాస్తవమేనని సిట్ విచారణలో తేలడం జరిగింది అన్నారు. గతంలో అక్రమాస్తుల కేసులో ఏ 6 ముద్దాయిగా ఉండి, హౌసింగ్ బోర్డు భూముల కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొన్న వైవి సుబ్బారెడ్డి, తన



నేరపూరిత అనుభవంతో చేసిన కుట్రలో భాగమే హిందువులు పవిత్రంగా భావించే లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి అన్నారు. హిందువుల మనోభావాలతో ఆటలాడుకున్న వైసీపీ నేతలకు పుట్టగతులు ఉండవు అన్నారు. తిరుమల వంటి మహా పవిత్ర క్షేత్రంలో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం అత్యంత దురదృష్టకరం అన్నారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి పారదర్శక దర్యాప్తు జరిపి, బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కూటమి ప్రభుత్వాన్ని కోరుతున్నాము అన్నారు. భక్తుల విశ్వాసాన్ని కాపాడటం ప్రభుత్వాల మొదటి బాధ్యత అని, దేవాలయాల పవిత్రతను దెబ్బతీసే వారిపై చట్టపరమైన చర్యలు కచ్చితంగా తీసుకోవాలి అని అన్నారు. తిరుమల లో కల్తీ లడ్డు ప్రసాదం ద్వారా కోట్లాదిమంది హిందువులు అభద్రతాభావంతో ఉన్నారని, దోషులు ఎంతటి వారైనా కచ్చితంగా శిక్షించాలని వెంకటేశ్వర స్వామి భక్తులందరి తరపున డిమాండ్ చేస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మోటమర్రి బాబా ప్రసాద్, జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు తలసిల స్వర్ణలత, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ టీవీ ఫణి కుమార్, రాష్ట్ర డైరెక్టర్ బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్, మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె నాని, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, జిల్లా సెక్రటరీ వసంత, మచిలీపట్నం టౌన్ అధ్యక్షులు లోగిశెట్టి నరసింహ, జనసేన పార్టీ టౌన్ అధ్యక్షులు గడ్డం నాగరాజు, కార్పొరేటర్ సుధాకర్, కార్పొరేటర్ మరకని సమత కీర్తి, కార్పొరేటర్ రాళ్ల కొట్టు రాము, కార్పొరేటర్ అనిత, రూరల్ పార్టీ అధ్యక్షులు కాగిత వెంకటేశ్వరరావు, పార్టీ ముఖ్య నాయకులందరూ పాల్గొన్నారు

# సుల్తాన్ పల్లి గ్రామంలో ఈద్ గా సమీపంలో శుభ్రం చేయించిన సర్పంచ్ ఎల్గని ప్రభాకర్ గౌడ్



రాజేంద్ర నగర్,జనవరి29(నేటి శుభోదయ): సుల్తాన్ పల్లి గ్రామంలో రంజాన్ పండుగను పురస్కరించుకోన్ని ఈద్ గా సమీపంలో శుభ్రం చేయించిన గ్రామ సర్పంచ్ ఎల్గని ప్రభాకర్ గౌడ్ ఈ సందర్భాన ఉప సర్పంచ్ దండు శివ కుమార్,వార్డు సభ్యులు మనీషా జనార్ధన్, నర్సింగ్ ముదిరాజ్,నాయకులు మల్లికార్జున్ మరియు ఇక్బాల్,అబ్బు,షబీర్,మేకల హరీష్ సయ్యద్,మేకల రాకేష్, ఇటుకపల్లి రవి కావాలి సత్తయ్య,మైలారం సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# సుల్తాన్ పల్లి గ్రామంలో హనుమాన్ గుడి ప్రహరీ గోడ పనులను పరిశీలంచిన ఉప సర్పంచ్ దండు శివ కుమార్



రాజేంద్ర నగర్, జనవరి29(నేటి శుభోదయ):సుల్తాన్ పల్లి గ్రామంలో హనుమాన్ గుడి ప్రహరీ గోడ పనులను పరిశీలంచిన ఉప సర్పంచ్ దండు శివ కుమార్,వార్డు సభ్యులు నర్సింగ్ ముదిరాజ్, నాయకులు జనార్దన్ పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీ లో రెండవ రోజు 60 నామినేషన్లు



వైరా, నేటి శుభోదయ ::: వైరా మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించిన రెండు రోజు నామినేషన్లు పర్వం కొనసాగింది. వివిధపార్టీ నుంచి ఆశవాహులందరూ నామినేషన్లను ముందుగా సమర్పించారు బిఆర్ఎస్, సిపిఎం కాంగ్రెస్ పార్టీ నుండి కౌన్సిలర్ అభ్యర్థులుగా 60 మంది నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్లు కేంద్రాలను



మున్సిపల్ ఎన్నికల రాష్ట్ర పరిశీలకులు పవన్ పరిశీలించారు. నామినేషన్ల కేంద్రాల వద్ద ఎలాంటి ఘర్షణలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీల్లో కౌన్సిలర్లుగా పోటీ చేసేందుకు ఆశావాహులు ఎక్కువగా కావడంతో ఎవరికి వారు ఒంటరిగా నామినేషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఇంకా ఎవరికీ బి ఫారంలు అధిష్టానం ప్రకటించక పోవడంతో కాంగ్రెస్ పార్టీ నుండి ఒక్కో వార్డుకి ముగ్గురు చొప్పున నామినేషన్లు దాఖలు చేసేందుకు సిద్ధమయ్యారు. బిఆర్ఎస్ కౌన్సిలర్స్ నామినేషన్స్ కార్యక్రమానికి రాష్ట్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ హాజరయ్యారు. బీఆర్ఎస్ పార్టీ మొదటి విడతలో కొంతమంది అభ్యర్థులకు బి ఫారం లు కేటాయించారు. టిఆర్ఎస్ పొత్తులో సిపిఎం పార్టీకి కొన్ని వార్డులు కేటాయించడంతో సిపిఎం పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. మొత్తంగా నామినేషన్ కేంద్రాల వద్ద ఎన్నికల కోలాహలం ఏర్పడింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటన పోలీసులు 144 సెక్షన్ విధించారు.

# యాడికి మండలం కోనలో గంజాయి బ్యాచ్ కలకలం

## పోలీసుల అదుపులో ఇద్దరు వ్యక్తులు



యాడికి జనవరి 29 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక: మండలంలోని కోన గ్రామంలో మద్యం మత్తులో ఉన్న గుత్తి పట్టణానికి చెందిన రౌడీ షీటర్ అజయ్ తన కారును రోడ్డుకు అడ్డంగా నిలిపి అటుగా వెళ్తున్న వాహనదారులను అసభ్య పదజాలంతో దూషిస్తూ, తీవ్రంగా బెదిరించాడు. అజయ్ వాహనం పై గుంతకల్ టీడీపీ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాంకు సంబంధించిన ఎమ్మెల్యే స్టిక్కర్ వుంది.సమాచారం అందుకున్న యాడికి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకోగా, అజయ్ కారులో పారిపోయే ప్రయత్నం చేశాడు. పోలీసులు అతడిని వెంబడించి చాకచక్యంగా పట్టుకున్నారు.ఆ సమయంలో అతను తన వద్ద ఉన్న గంజాయి ప్యాకెట్లను బయట పడేయడానికి ప్రయత్నించాడు అని సోషల్ మీడియాలో వార్తలు హల్చల్ చేశాయి. పోలీసులు అరెస్టు చేసిన వారిలో గుత్తి కి చెందిన అజయ్ రాజ్, ఆదిత్య వర్మ గా పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



నిందితులు వాడిన కారు

# మంచిర్యాల జిజిహెచ్ లో సెక్యూరిటీ సిబ్బందిపై దాడి

## ఆసుపత్రిలో ఉద్రిక్తత... సిబ్బంది నిరసన




మంచిర్యాల జనవరి 29, నేటి శుభోదయ స్టేట్ బ్యూరో: మంచిర్యాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి జిజిహెచ్ క్యాజువాలిటీ విభాగంలో విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ సిబ్బందిపై రోగుల బంధువులు దాడి చేసిన ఘటన తీవ్ర కలకలం రేపింది. బుధవారం చోటుచేసుకున్న ఈ ఘటనతో ఆసుపత్రి ప్రాంగణం మొత్తం ఉద్రిక్తంగా మారింది. దాడిని తీవ్రంగా ఖండిస్తూ సెక్యూరిటీ సిబ్బంది, వైద్యులు మరియు ఇతర ఉద్యోగులు గురువారం నిరసన వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేసి తెలంగాణ మెడికేర్ సర్వీస్ పర్సన్స్ ఆక్ట్ కింద కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. క్యాజువాలిటీ విభాగంలో నిరంతర పోలీసు బందోబస్తు లేదా టి.ఎస్.ఎస్.పి.ఎఫ్ ఏర్పాటు చేయాలని, ఆసుపత్రి ప్రాంగణంలో సీసీటీవీ నిఘా మరింత పెంచి అనవసర వ్యక్తుల ప్రవేశాన్ని నియంత్రించాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిపై దాడులు చేయడాన్ని సహించబోమని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# గుట్టపై గుడికి నూతన కాంతులు...

# బ్రహ్మోత్సవాలకు శోభాయమానం



కేశంపేట- నేటి శుభోదయ: పోమాల్-- కొండారెడ్డి పల్లి గ్రామ శివారులో గుట్టపై వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల వేళ భక్తి శోభతో ముస్తాబవుతోంది. త్వరలో ప్రారంభం కానున్న వార్షిక జాతర, బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆలయాన్ని అందంగా తీర్చిదిద్దే పనులు వేగంగా కొనసాగుతున్నాయి.గ్రామ సర్పంచ్ పల్లె ఆనంద్ కుమార్, మాజీ సర్పంచ్ పల్లె స్వాతి, బాలేశ్వర్ తమ స్వంత నిధులతో దేవాలయానికి కొత్తగా రంగులు వేయించి, గుడి ప్రాంగణాన్ని శుభ్రంగా అలంకరించారు. గుట్టపై ఉన్న ఆలయం నూతన కాంతులతో మెరిసిపోతూ భక్తులను ఆకర్షిస్తోంది. గ్రామస్థులు మాట్లాడుతూ, బ్రహ్మోత్సవాలకు ముందు ఆలయాన్ని శుభ్రపరచి రంగులు వేయించడం ఎంతో శుభప్రదమని, పల్లె సోదరులు చూపిన భక్తి భావం, సేవా తత్వం అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు.బ్రహ్మోత్సవాల సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు తరలిరానున్న నేపథ్యంలో ఆలయ పరిసరాలను మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన సహకారం అందిస్తామని గ్రామ పెద్దలు తెలిపారు.

# ఆటో బోల్తా..బాలుడు మృతి



నేటిశుభోదయ:తలకొండపల్లి : తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ శివారు జగబోయిన్ పల్లి గేటు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.మిడ్జిల్ నుండి మాదాయిపల్లి కి తలకొండపల్లి మండలం మాదాయిపల్లి గ్రామానికి చెందిన బయ్యా రమేష్ (25) తన భార్య బయ్యా సుజాత (20) కొడుకు అభినవ్(3) తో ముగ్గురు వెళ్తున్న ఆటో అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఈ దుర్ఘటనలో బయ్యా రమేష్ కొడుకు అభినవ్ (3) అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరి కి గాయాలు కావడంతో స్థానికులు వెంటనే మిడ్జిల్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

# మంథని మున్సిపల్ లో నామినేషన్ లు



మంథని, జనవరి -29, నేటిశుభోదయ : మంథని మున్సిపల్ పరిధిలో పలు వార్డులలో గురువారం కౌన్సిలర్ అభ్యర్థులు నామినేషన్ వేశారు. 5 వ వార్డ్ నక్క నాగేంద్ర - శంకర్, ఐటి మినిస్టర్ శ్రీధర్ బాబు ఆశీస్సులతో , 11 వ వార్డ్ పుప్పాల భాగ్యలక్ష్మి - తిరుపతి , 1 వ వార్డ్ ఎస్టీ జనరల్ కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్తిగా కుర్ర లింగయ్య, 5 వ వార్డ్ బిఆరెఎస్ పార్టీ అభ్యర్ధి గా అంబటి నర్సింగ్ దంపతులు, 12 వ వార్డ్ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి గా పూదరి లావణ్య - విద్యాసాగర్ లతో పాటు మరీ కొన్ని వార్డ్ లలో వివిధ పార్టీ ల నుండి కౌన్సిలర్ అభ్యర్థులు గా నామినేషన్ వేశారు.మంథని మున్సిపల్ పరిధిలో 13 వార్డులకు గురువారం 56 నామినేషన్లు దాఖలు అయినట్లు అధికారులు తెలిపారు.



# అర్హులైన వారికి సిఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఫారసు మేరకు 44 వ డివిజన్ లో కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ ఆధ్వర్యంలో గురువారం సిఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. సిఎం ఆర్ ఎఫ్ 6 చెక్కులను లబ్ధిదారులకు స్వయంగా వాళ్ళ ఇళ్లకు వెళ్లి అంద జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చతిస్గడ్ లో ఎదురు కాల్పులు ఇద్దరు మావోయిస్టుల మృతి


## రెండు ఆయుధాలు స్వాధీనం

## మృతుల్లో ఏరియా కమాండర్ ప్రదీప్ మృతి



హైదరాబాద్ , నేటి శుభోదయ ::: చతిస్గడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా పామేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని కౌరుగట్ట- గుండ్రాజ్ గూడెం గ్రామాల సరిహద్దుల్లో ఉన్న అటవీ ప్రాంతంలో గురువారం ఉదయం జరిగాయి. బీజాపూర్ జిల్లా ఎస్పీ జితేంద్రకుమార్ యాదవ్ కదనం ప్రకారం కవురు గట్ట - గుండ్రాజ్ గూడెం సమీపం లోని అడవుల్లో మావోయిస్టులు వున్నారని తెలుసుకున్న అనంతరం బుధవారం నుండే గాలింపు చర్యలు ముమ్మరంగా చేపట్టామని తెలిపారు. గురువారం కౌరుగట్ట- గుండ్రాజ్ గూడెం అటవీ ప్రాంతంలో భద్రతా దళాలు గాలింపు చర్యలు చేపడుతూ ఉండటంతో మావోయిస్టులు తారసపడటంతో పరస్పర ఎదురుకాల్పులు జరిగాయని ఈ ఎదురుకాల్పుల్లో 5 లక్షల రివార్డు కలిగిన పామేడు ఏరియా కమిటీ కమాండర్ ప్రదీప్ ఎలియాస్ జోగా, మరో రెండు లక్షల రివార్డుగలిగిన ఏరియా కమిటీ మెంబర్ భీమ మృతి చెందినట్లు తెలిపారు. వీరి వద్దనున్న ఏకే 47, నైన్ ఎం ఎం పిస్టల్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ ఎన్కౌంటర్ గురించి బస్తర్ ఐజి సుందర్ రాజ్ మాట్లాడుతూ మృతి చెందిన మావోయిస్టులకు వివిధ హింసాత్మక సంఘటనలతో సంబంధం ఉందని, ఇటీవల కవురుగట్ట మాజీ సర్పంచ్ మడకం బీమా ను హత్య చేసింది వీరేనని తెలిపారు. ఇప్పటికైనా లొంగిపోయే మావోయిస్టులకు ప్రభుత్వం పునరావాసచర్యలు చేపడుతుందని, లొంగిపోయిన వారికి ప్రభుత్వం నుంచి రావలసిన అన్ని సౌకర్యాలు అందజేయబడతాయని, నిరంతరం మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు చేపడుతూనే ఉంటామని తెలిపారు.





# విశ్వహిందూ ధర్మ పరిషత్తు రామసేన అధ్యక్షులు 'కంబాల శ్రీనివాసరావు' సహకారంతో వెలుగొందుతున్న కోరుకొండ శ్రీలక్ష్మీ పద్మావతి ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి ఆలయం..!!

## స్వామివారి వార్షిక కళ్యాణ మహోత్సవాలు..


## శాంతి హోమాలు, అన్నదానాలతో విస్తృత ప్రచారం..!

## ఆలయ ధూప దీప నైవేద్యాలకు,

## అర్చకుని జీతాలకు ఆర్థిక సాయం అందిస్తున్న 'కంబాల'



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి( ఏ.కె) : తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ దేవుని కోనేరు వద్ద వెలసిన శ్రీ లక్ష్మీ పద్మావతి ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి ఆలయం ఇటీవల కాలంగా భక్తుల తాకిడి.. నిత్య పూజలతో విరాజుల్లుతోంది. స్వామివారి వార్షిక కళ్యాణ మహోత్సవాలు, శాంతి హోమాలు, అన్నదాన కార్యక్రమాలు భారీ స్థాయిలో నిర్వహించారు. అది మొదలుకొని ఇక్కడ స్వామివారి ఆలయం నిత్య పూజలు, వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు, భక్తుల తాకిడితో వెలుగొందుతొందని గ్రామస్తులు, భక్తులు ఆనందా హర్షాతిరేఖలు వ్యక్తం చేస్తున్నారు. విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ 'రామసేన' అధ్యక్షులు, బిజెపి నాయకులు కంబాల శ్రీనివాసరావు సహకారంతో ఆలయం దినదిన పురోభివృద్ధి సాధిస్తుందని స్థానికులు కొనియాడుతున్నారు. ఆలయంలో నిత్య ధూప దీప నైవేద్యాలకు, అర్చకుని జీతభత్యాలు, ఆలయ నిర్వహణ ఖర్చులకు కంబాల శ్రీనివాసరావు ప్రతినెల ఆర్థిక సాయం అందిస్తుండడంతో ఆలయం అభివృద్ధి చెందుతుందని నిర్వాహకుడు పలకం శెట్టి శ్రీనివాస్ తెలియజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు ఇరగవరపు రఘునాథ ఆచార్యులు సారథ్యంలో ఇటీవల ఆలయం వద్ద శ్రీ సుదర్శన లక్ష్మి నరసింహ ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి హటరీమం నిర్వహించారు. అలాగే స్వామివారికి ప్రత్యేక పూజలు, వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిపారు. దీంతో భక్తుల సందర్శకుల రద్దీ రోజురోజుకు పెరుగుతోందని తెలిపారు. కాగా హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బిజెపి నాయకులు కంబాల శ్రీనివాసరావు సహకారం కారణంగానే ఈ ఆలయంతో పాటు ఏజెన్సీతో పాటు ఈ ప్రాంతంలోనూ ఎన్నో ఆలయాలు అభివృద్ధి చెందుతూ.. హిందూ ధర్మ పరిరక్షణ సనాతన ధర్మ ప్రభావం విశేషంగా ప్రభలుతోందని భక్తులు పేర్కొన్నారు. గురువారం భీష్మ ఏకాదశి పురస్కరించుకుని శ్రీలక్ష్మీ పద్మావతి ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి ఆలయంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు రఘునాథ ఆచార్యులు, కమిటీ నిర్వాహకులు తెలిపారు.






# బిఎస్ఎన్ఎల్ నిర్లక్ష్యం రిటైర్డ్ ఉద్యోగికి శాపం

## అగ్రిమెంట్ ముగిసి ఏడాదిన్నరైనా రెంట్ ఇవ్వకుండా

## ఇల్లు ఖాళీ చేయని బిఎస్ఎన్ఎల్ అధికారులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: తన ఇంటిని బిఎస్ఎన్ఎల్ సంస్థకు అద్దెకు ఇవ్వడం రిటైర్డ్ ఉద్యోగికి శాపంగా మారింది. అగ్రిమెంట్ ముగిసి ఏడాదిన్నరైనా రెంట్ ఇవ్వకుండా , ఇల్లు ఖాళీ చేయకుండా రిటైర్డ్ ఉద్యోగికి ఇబ్బందులు కలుగ చేస్తున్నారు. బిఎస్ఎన్ఎల్ సామాగ్రిని తొలగించకుండా ఏడాదికాలంగా అంతే ఉంచడంతో మరొకరికి తమ ఇంటిని అద్దెకు ఇవ్వకుండా ఆర్థికంగా రిటైర్డ్ ఉద్యోగి నష్టపోతున్న దుస్థితి దాపురించింది. బిఎస్ఎన్ఎల్ కు సంబంధించిన 30 కెవిఎ జనరేటర్ ను ఇంట్లో ఏడాదికాలంగా అంతే ఉంచడంతో ఇంటి గోడలు సైతం ధ్వంసం అవుతున్న పరిస్థితి ఏర్పడింది. ముదిగొండ మండలం వల్లభి గ్రామంలో రిటైర్డ్ ఉద్యోగి వంగూరి వెంకటేశ్వర్లు ఇంటిని బిఎస్ఎన్ఎల్ సంస్థ అద్దె కు తీసుకొని తమ కార్యకలాపాలను నిర్వహించారు. కాగా ఈ సంస్థ తమ కార్యకలాపాలను నిర్వహించుకోవడానికి వేరే ప్రాంతానికి మార్చడం జరిగింది. అయితే రిటైర్డ్ ఉద్యోగి ఇంట్లో 30 కెవిఎ జనరేటర్ ను మాత్రం గత సంవత్సన్నర కాలంగా అంతే ఉంచారు. ఈ జనరేటర్ ఉండడంతో గోడలు సైతం ధ్వంసం అవుతున్నాయి. ఈ జనరేటర్ను తొలగించాలని , ఇప్పటివరకు అద్దె చెల్లించాలని రిటైర్డ్ ఉద్యోగి వెంకటేశ్వర్లు ఖమ్మం కేంద్రంలోని బిఎస్ఎన్ఎల్ సంస్థ అధికారులకు ఎన్నోసార్లు తెలియజేశారు. అంతేకాకుండా సంస్థ జనరల్ మేనేజర్ కూ పలుసార్లు తెలియజేశారు. అయినా కూడా బిఎస్ఎన్ఎల్ అధికారులకు కొంచెం కూడా చలనం లేకుండా పోయింది. అద్దె చెల్లించకుండా, ఖాళీ చేయకుండా బిఎస్ఎన్ఎల్ అధికారులు తమ ఇంటిని ఉపయోగించుకోవడం పట్ల రిటైర్డ్ ఉద్యోగి వెంకటేశ్వర్లు మనోవేదనకు గురి అవుతున్నారు. ఇంటిలోని జనరేటర్ సామాగ్రిని తీసుకు వెళ్లకుండా , ఇంటి అద్దె సంవత్సరనర కాలంగా ఇంటి అద్దె చెల్లించకుండా ఇంటి డామేజ్ చార్జీలు కూడా ఇవ్వకుండా బిఎస్ఎన్ఎల్ అధికారుల నిర్వాకం పట్ల నిరసన వ్యక్తం అవుతుంది . అతి ఖరీదైన 30 కే వి ఏ జనరేటర్ సంవత్సరంన్నర కాలంగా ఉపయోగించకపోవడంతో జనరేటర్ అంతా తుప్పు పట్టి పోతున్న పరిస్థితి నెలకొంది. ఇంటి ఖాళీ స్థలంలో ఉంచిన బిఎస్ఎన్ఎల్ టవర్ ను గతంలో ఇనుప సామాన్లకు అమ్ముకొని , దీనిలోని కాపర్ వైర్ ను బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు వేరే వారికి అమ్ముకోవడం జరిగింది. బిఎస్ఎన్ఎల్ జిఎం, డీజీఎం వెంటనే స్పందించి తమ ఇంటిని వెంటనే ఖాళీ చేయాలని రిటైర్డ్ ఉద్యోగి వెంకటేశ్వర్లు కోరుతున్నారు.

# డిసెంబర్ 5,6 తేదీ లలో బాలల ప్రపంచ తెలుగు మహా సభలు

## మహాసభల నిర్వాహకులు డాక్టర్ గజల్ శ్రీనివాస్




ఖమ్మం, నేటి శుభోదయ ::: డిసెంబర్ 5, 6 తేదీలలో బాలల ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహిస్తున్నట్లు మహాసభల నిర్వాహకులు, ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్ తెలిపారు. ఆంధ్ర సారస్వత పరిషత్తు, బాల బాలికలలో తెలుగు భాష పట్ల అవగాహన, అనురాగం, స్వాభిమానం, బాధ్యత పెంపొందించాలనే లక్ష్యంతో బాలల ప్రపంచ తెలుగు మహా సభలు -- 2026 నిర్వహించడానికి సంకల్పించింది. 16 ఏళ్ల లోపు బాల బాలికలలో మాతృభాషపై అవగాహన, ప్రేరణ, అనురాగం, బాధ్యతను పెంపొందించేందుకు, తెలుగు భాషను ఒక స్వాభిమాన ప్రతీకగా వారు భావించేలా తీర్చిదిద్ది, ప్రతిభావంతులైన బాల బాలికలను గుర్తించి శాస్త్రీయ శిక్షణ అందించి, సంప్రదాయ కళలు , ఆధునిక సాంకేతికతల సమ్మేళనంగా తెలుగు వికాసాన్ని బాల బాలికల చేత ప్రదర్శింప జేయడమే ధ్యేయంగా డిసెంబర్ 5,6 తేదీలలో ఎంతో ప్రతిష్టాత్మకంగా బాలల ప్రపంచ తెలుగు మహా సభలు నెక్స్ట్ జన్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంగణం, ఒంగోలు లో నిర్వహిస్తామని, సుమారు 50 దేశాల నుండి బాల బాలికలు పాల్గొంటారని డా.గజల్ శ్రీనివాస్ తెలిపారు.నెక్స్ట్ జన్ స్కూల్ ప్రాంగణం ఒంగోలు లో నిర్వహించిన బాలలే మాతృ భాషకు భవిత సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఏపి రాష్ట వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్ బాలల ప్రపంచ మహా సభల లోగోను ఆవిష్కరించారు. వేలాది మంది బాల బాలికలు ఆ మహా సభలలో అష్టావధానం, పద్య నాటకం, పద్య రచన, కథా, కవితా , గేయ రచన, హరికథ, బుర్రకథ, శాస్త్రీయ , లలిత , చలన చిత్ర సంగీత గాన కార్యక్రమాల్లో పాల్గొనడం, వేయి మందికి పైగా బాల బాలికలు కవి సమ్మేళనంలో పాల్గొనడం, కూచిపూడి, జానపద నృత్య, కోలాట, కత్తి సాము వంటి ప్రదర్శనలలో పాలు పంచుకోవడం వల్ల తెలుగు భాష వికాసం కోసం ఒక కొత్త తరం సిద్ధం కావడం ఆనందంగా వుందని, డా.గజల్ శ్రీనివాస్ బాలల కోసం తెలుగు మహా సభలు తీర్చి దిద్దడం స్ఫూర్తి దాయకమని ఏపి మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రశంసించారు. డా. కె.మురళీ ధర్ రెడ్డి , కోగంటి శ్రీకాంత్ లకు ఈ సభల ముఖ్య సమన్వయ కర్తలుగా నియమిస్తూ నియామక పత్రాలను సత్య కుమార్ చేతుల మీదుగా డా.గజల్ శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు.

# ప్రకృతి వ్యవసాయ విస్తరణకు ట్రైయినీ ఐసీఆర్పీల కు ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభం

కడప, జనవరి 29 : జిల్లా రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో, జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ (ఎన్ ఎమ్ ఎన్ ఎఫ్ ) పరిధిలో ప్రకృతి వ్యవసాయం అమలు కాని గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించాలనే లక్ష్యంతో ట్రెయినీ ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ (టి -ఐసీర్పీఎస్ )కు ఐదు రోజుల రెసిడెన్షియల్ శిక్షణా కార్యక్రమం సింధూర్ ఫంక్షన్ హాల్, రాయచోటి రోడ్డులో ప్రారంభమైంది. ఈ శిక్షణా కార్యక్రమం మొదటి రోజు ప్రకృతి వ్యవసాయ ప్రాధాన్యతను తెలియజేస్తూ ప్రార్థనతో ప్రారంభమైంది. అనంతరం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ ప్రవీణ్ కుమార్ శిక్షణార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు ప్రకృతి వ్యవసాయం అంటే ఏమిటి, దాని ద్వారా రైతులకు కలిగే లాభాలు, రసాయన వ్యవసాయం వల్ల ఎదురయ్యే నష్టాలు, ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన మూల సూత్రాలపై విస్తృతంగా వివరించారు. అలాగే ఇందులో సిబ్బందిగా కొనసాగాలి అంటే ప్రతి ఒక్కరు తప్పక ప్రకృతి వ్యవసాయం చెయ్యాలి అన్ని మోడల్స్ ను పాటిస్తూ తమ పరిధిలో వున్న రైతులతో ప్రకృతి వ్యవసాయం చేయించాలి అని వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా గ్రామస్థాయిలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెరిగి, రైతులు స్థిరమైన సాగు విధానాలను అనుసరించేలా ప్రోత్సాహం లభిస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్యూనికేషన్ థీమాటిక్ లీడ్ శ్రీ సురేష్ బాబు ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన సిబ్బంది పాల్గొన్నారు.

# రేపు ఉద్యోగుల సమస్యల పరిష్కార కార్యక్రమం

## జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి గణియా

నంద్యాల,జనవరి 29 :- రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రేపు (జనవరి 30) ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జరుగుతుందన్నారు. జిల్లా స్థాయిలో పరిష్కరించగల సమస్యలకు అర్జీలు స్వీకరించి, 15 రోజుల్లోగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర స్థాయి అంశాలను సంబంధిత అధికారులకు వివరిస్తామన్నారు. వార్షిక ఇంక్రిమెంట్లు, స్పెషల్ గ్రేడ్ ఇంక్రిమెంట్లు, కార్యాలయాల మౌలిక సదుపాయాలు, మహిళా ఉద్యోగుల సమస్యలు తదితర అంశాలపై అర్జీలు స్వీకరిస్తామని వివరించారు. అలాగే, క్రమశిక్షణారాహిత్య కేసులు పెండింగ్‌లో ఉండటంతో పదోన్నతులు, ఇంక్రిమెంట్లు నిలిచిపోయిన అర్జీలను కూడా పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పక హాజరు కావాలని ఆదేశించారు.

# ఇళ్ల నిర్మాణాలను గడువులోపల పూర్తి చేయాలి

## నిర్మాణ పనుల్లో వేగాన్ని పెంచండి

నంద్యాల, , జనవరి 29:- జిల్లాలో నిర్దేశించిన ఇళ్ల నిర్మాణాల పనులను గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి మున్సిపల్ కమిషనర్లు, డీఎల్‌డివోలు, ఎంపీడీవోలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఉగాది నాటికి 10,178 ఇళ్లు పూర్తి చేయాలని నిర్దేశించిన లక్ష్యంలో భాగంగా వారపు లక్ష్యాలు కూడా నిర్దేశించుకుని పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బేస్‌మెంట్ లెవల్ లో ఉన్న 6,905 లెంటల్ లెవల్ లో ఉన్న 2,794, రూఫ్ లెవల్‌లో ఉన్న 479 ఇళ్లన్నీ ఉగాది నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్) 2.0 పథకం కింద మంజూరైన 2,348 ఇళ్లలో 409 ఇళ్లు గ్రౌండింగ్ అయ్యాయని మిగిలిన 1,939 ఇళ్లను కూడా ఫిబ్రవరి 5 నాటికి వంద శాతం గ్రౌండింగ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. చెంచు కాలనీల్లో నిర్మించే పీఎమ్ జన్మన్ కింద మంజూరైన 556 గృహాలలో 282 ఇళ్లు గ్రౌండింగ్ అయ్యాయని మిగిలిన 334 ఇళ్లను కూడా గ్రౌండింగ్ చేయాలన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లకు సంబంధించి మంజూరైన 26,609 యూనిట్లలో 12,394 పూర్తి అయ్యాయని బేస్మెంట్ స్థాయిలో ఉన్న 3,312 వ్యక్తిగత మరుగుదొడ్లతోపాటు పెండింగ్ లో ఉన్న టాయిలెట్లను కూడా గ్రౌండింగ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (ఆల్ ప్లస్) కార్యక్రమానికి సంబంధించి పెండింగ్లో ఉన్న డేటాను తక్షణమే పూర్తి చేయాలన్నారు. పేదల ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్న అంశాన్ని ప్రతి అధికారి దృష్టిలో పెట్టుకొని పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# ప్రజలు సంతృప్తి చెందేలా ప్రభుత్వ సేవలు అందించాలి..!!

## - జిల్లా జేసీ డా. నిధి మీనా



కడప, జనవరి 29 : ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని కార్యక్రమాలపై ప్రజల నుండి సంతృని వ్యక్తం చేసేలా.. ప్రభుత్వ సేవలను పారదర్శకంగా, బాధ్యతాయుతంగా నిర్వహించాలని జిల్లా జేసీ డా. నిధి మీనా అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం నుండి సానుకూల ప్రజా దృక్పథం, పీఆర్‌డఆర్‌డి, పంచాయతీ సేవలు, సివిల్ సప్లైస్, ఆర్‌డబి - ఏపీఎస్‌ఆర్టీసీ, రెవెన్యూ - రిజిస్ట్రేషన్ సేవలు, నీటిపారుదల - నీటిపారుదల నీటి సరఫరా, జీఎస్‌డబ్ల్యూఎస్ - జీఎస్‌డబ్ల్యూఎస్ సేవలు తదితర అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా జేసీ డా. నిధి మీనా హాజరయ్యారు. సిఎస్ వీసీ ముగిసిన అనంతరం సంబందిత అధికారులతో జేసీ మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్య కార్యదర్శి సూచనల మేరకు జిల్లాలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, ప్రత్యేక అమలు కార్యక్రమాలతో పాటు.. ప్రధానంగా పారదర్శకంగా పిజిఆర్ఎస్ అమలు, సజావుగా గ్యాస్ సరఫరా చర్యలు, ప్రజా రవాణా వ్యవస్థలో ప్రయాణీకులకు సంతృప్తికరమైన సేవలు అందించడం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అలాగే.. ప్రజారోగ్యం, పారిశుద్ధ్యం, సీజనల్ వ్యాధులపై దృష్టి, మాధకద్రవ్యాల నిరోధం, గ్రామవార్డు సచివాలయాల్లో సేవల మెరుగు.. తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షించాలన్నారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై క్రమం తప్పకుండా మీటింగ్స్ నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో సీపీవో హజరతయ్య, సంబందిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన అజిత్ పవార్ అంత్యక్రియలు



బారామతి : మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎన్సీపీ నేత అజిత్ పవార్ అంత్యక్రియలు బారామతిలోని విద్యా ప్రతిష్ఠాన్ గ్రౌండ్‌లో ప్రభుత్వ లాంఛనాలతో పూర్తయ్యాయి. గురువారం ఉదయం ప్రారంభమైన అంతిమ యాత్రలో వేల మంది అభిమానులు పాల్గొన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, ఎపి మంత్రి నారా లోకేష్ సహా చాలా మంది ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొని నివాళు లర్పించారు. నిన్న బారామతి విమానాశ్రయం దగ్గర జరిగిన విమాన ప్రమాదంలో అజిత్ పవార్ (66) మరణించారు. ఈ దుర్ఘటనలో మరో నలుగురు కూడా ప్రాణాలు కోల్పోయారు. అజిత్ పవార్ మృతదేహాన్ని మంగళవారం రాత్రి పుణ్యశ్లోక అహిల్యాదేవి ఆస్పత్రి నుంచి.. కాటేవాడిలోని ఇంటికి తరలించారు. ఇవాళ ఉదయం 9 గంటలకు విద్యా ప్రతిష్ఠాన్ క్యాంపస్ నుంచి అంతిమ యాత్ర మొదలైంది. పూలతో అలంకరించిన రథంలో మృతదేహాన్ని తీసుకెళ్లారు. నగరంలోని ప్రధాన రోడ్ల గుండా ఈ యాత్ర సాగింది. "అజిత్ దాదా అమర్ రహే" అంటూ అభిమానులు నినాదాలు చేశారు. తర్వాత మృతదేహాన్ని విద్యా ప్రతిష్ఠాన్ గ్రౌండ్‌కు చేర్చారు. అక్కడ రాష్ట్ర లాంఛనాలతో అంతిమ సంస్కారాలు జరిగాయి. అజిత్ పవార్ కుమారులు చివరి క్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, శరద్ పవార్, సుప్రియా సూలే సహా అన్ని పార్టీల నేతలూ పాల్గొన్నారు. అజిత్ పవార్ మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోడి, ఇతర ప్రముఖులు సంతాపం ప్రకటించారు. మరోవైపు విమాన ప్రమాదంపై డీజీసీఏ, ఏఏఐబీ దర్యాప్తు మొదలైంది. బ్లాక్‌బాక్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. దట్టమైన పొగమంచు, విజిబులిటీ తక్కువగా ఉండటమే ప్రమాదానికి కారణమని ప్రాథమిక సమాచారం. ఐతే.. దర్యాప్తు తర్వాత పూర్తి నివేదిక వస్తుంది. అందులో ఏం చెబుతారన్నది తేలాల్సిన అంశం. అజిత్ పవార్ మరణంతో మహారాష్ట్రలో మూడు రోజుల రాష్ట్ర సంతాప దినాలు ప్రకటించారు. ఆయనది ప్రమాద మరణమా, లేక కుట్ర పూరిత హత్యా అనే సందేహాలు ఉన్నాయి. దీనిపై పూర్తి రిపోర్ట్ రావల్సి ఉంది.

# ఈయుతో ట్రేడ్ డీల్ శుభసూచికం : ప్రధానమంత్రి మోడి



న్యూఢిల్లీ : ఈయు (ఐరోపా సమాఖ్య) తో కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ట్రేడ్ డీల్) శుభసూచికం అని ప్రధానమంత్రి మోడి అన్నారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ... గురువారం పార్లమెంట్ వద్ద ప్రధాని మీడియాతో మాట్లాడుతూ .... ఐరోపా సమాఖ్య (ఇయు) తో కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం శు భసూచికమని హర్షం వ్యక్తం చేశారు. దీనివల్ల ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న పనులకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు. రాష్ట్రపతి ప్రసంగం ప్రజల ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబించిందన్నారు. ప్రపంచానికి భారత్ ఆశాకిరణం అని, అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా భారత్ దూసుకెళుతోందని తెలిపారు. వికసిత్ భారత్ కోసం ఎంపి లు కృషి చేయాలని మోడి కోరారు. ప్రస్తుతం భారత్ రీఫార్మ్ ఎక్స్‌ప్రెస్‌లో ముందుకెళ్తోందని, ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు పరిష్కారం లభిస్తోందని చెప్పారు. అలాగే సాంకేతికత మనుషులకు ప్రత్యామ్నాయం కాదని మోడి అన్నారు. పెండింగ్ సమస్యలకు పరిష్కారాలు లభిస్తుండటంతో భారత్‌ను సుస్థిర దేశంగా ప్రపంచం చూస్తోందన్నారు. ట్రేడ్‌డీల్‌తో కొత్త మార్కెట్ అవకాశాలు అందుబాటులోకి వస్తాయనీ, వాటినుంచి తయారీదారులు లబ్ధి పొందాలని కోరుతున్నానన్నారు. ఈయూలోని 27 దేశాలకు నాణ్యమైన ఉత్పత్తులు అందించాలని చెప్పారు. "మనం టెక్నాలజీతో పోటీపడతాం. దానిని అందిపుచ్చుకుంటాం. దాని సామర్థ్యాన్ని అంగీకరిస్తాం. అయితే అది మనుషులను భర్తీ చేయలేదు" అని మోడి స్పష్టం చేశారు.

# '90 నిమిషాలు ఏం మాట్లాడుకున్నారో'..



ఢిల్లీ: ఆపరేషన్ సింధూర్‌తో పాటు పలు అంశాలపై ప్రధాని మోదీని ప్రశంసిస్తూ కాంగ్రెస్ సీనియర్ నేత,ఎంపీ శశి థరూర్ ఇటీవల వ్యాఖ్యలు చేశారు. దీంతో ఆయనకు కాంగ్రెస్ పార్టీకి మధ్య దూరం పెరుగుతోందనే ప్రచారం ఊపందుకుంది. అయితే ఆ ప్రచారానికి శశి థరూర్ చెక్ పెట్టారు. పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో ఆయన కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గేలతో సుమారు 90 నిమిషాల పాటు ఏకాంతంగా సమావేశమయ్యారు. ఈ భేటీలో కేరళలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు, ఇతర వ్యక్తిగత అంశాల గురించి చర్చించినట్లు తెలుస్తోంది. ఈ భేటీ ద్వారా పార్టీతో తన అనుబంధం బలంగా ఉందని, విభేదాల ఊహాగానాలకు తావు లేదని థరూర్ స్పష్టంచేశారు. శశి థరూర్ ఇటీవల కేరళలో జరిగిన ఓ కార్యక్రమంలో కీలక వ్యాఖ్యలు చేశారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత దాయాది దేశం పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పేలా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను సమర్థించినట్లు చెప్పారు.ఆ తర్వాత పలు పత్రికల్లోని గెస్ట్ కాలమ్స్‌లో ఆపరేషన్ సిందూర్‌ను కీర్తించారు.దీంతో పార్టీ అధినాయకత్వం ఆయనపై అసంతృప్తి వ్యక్తి చేసినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్‌లో విభేదాలు మరింత పెరిగాయని, ముఖ్యంగా కేరళ యూనిట్‌లో అసమ్మతి ఉందని ఊహాగానాలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీలో ఆయన రాహుల్, ఖర్గేలను కలవడం ద్వారా పార్టీ లోపల ఉన్న అసంతృప్తిని తగ్గించే ప్రయత్నం జరుగుతోందని విశ్లేషకులు అంటున్నారు. సమావేశం అనంతరం థరూర్ మీడియాతో మాట్లాడుతూ.. పార్టీ లోపల ఎలాంటి విభేదాలు లేవని, తాను ఎప్పటికీ కాంగ్రెస్ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీతో తనకు ఎలాంటి వ్యక్తిగత సమస్యలు లేవని, పార్టీ బలోపేతం కోసం కలిసి పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు. ఇక కాంగ్రెస్ వర్గాలు కూడా ఈ భేటీని సానుకూలంగా చూస్తున్నాయి. రాహుల్ గాంధీ, ఖర్గేలు థరూర్‌తో చర్చలు జరిపి, పార్టీ ఐక్యతను కాపాడుకోవడం అత్యవసరమని స్పష్టం చేసినట్లు సమాచారం. ముఖ్యంగా కేరళలలో జరగబోయే ఎన్నికల దృష్ట్యా, కాంగ్రెస్‌లోని అన్ని వర్గాలు ఒకే దిశగా కదలాలని ఈ సమావేశం సంకేతం ఇస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# కెసిఆర్‌కు సిట్ నోటీసులు

తెలంగాణ : ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసుకు సంబంధించి ... బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌కు సిట్ అధికారులు గురువారం ఉదయం బంజారాహిల్స్ నందినగర్‌లోని కెసిఆర్ నివాసానికి వెళ్లి ఆయన కుటుంబసభ్యులకు నోటీసులు అందజేశారు. సీఆర్‌పీసీ సెక్షన్ 160 కింద నోటీసులిచ్చారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో రేపు (శుక్రవారం) విచారణకు హాజరు కావాలని ఆ నోటీసులలో కోరారు. రేపు మధ్యాహ్నం 3 గంటలకు సిట్ అధికారులు కెసిఆర్‌ను విచారించనున్నారు. విచారణకు సిద్ధంగా ఉండాలని సూచించారు. వయసు రీత్యా విచారణ కోసం పోలీస్‌స్టేషన్‌కు రావాల్సిన అవసరం లేదని, వారు కోరిన చోటే విచారిస్తామని కెసిఆర్‌కు తెలిపారు. ఈ కేసులో ఇటీవల మాజీ మంత్రులు హరీష్ రావు, కెటిఆర్‌తో పాటు మాజీ ఎంపి సంతోష్‌రావును సిట్ విచారించిన సంగతి విదితమే.

# ఇక చిన్న నోట్ల ఏటీఎంలు!

**రూ.10, రూ.20, రూ.50 నోట్లు**
**అందుబాటులో ఉంచడంపై కేంద్రం దృష్టి**
**ముంబైలో ఇప్పటికే పైలట్ ప్రాజెక్టు ..**
**దేశవ్యాప్తంగా ఏర్పాటు చేయడంపై**
**త్వరలో నిర్ణయం**




డిజిటల్ పేమెంట్స్ ఎప్పటికప్పుడు కొత్త రికార్డులను నమోదు చేస్తున్నా.. ఇప్పటికీ నగదు లావాదేవీలు భారతీయుల దైనందిన జీవితంలో భాగంగానే ఉన్నాయి. చిన్న నోట్లతోముడిపడిన లావాదేవీలు ఎక్కువగానే జరుగుతున్నాయి. అయితే మార్కెట్లో చిన్న నోట్ల కొరత తీవ్రంగా ఉంది. ఇందుకు పరిష్కారంగా రూ.10, రూ.20 నాణేలను విరివిగా ప్రవేశపెట్టిన జనం నుంచి వీటికి స్పందన అంతంతే ఉంది. ఈ నేపథ్యంలో తక్కువ విలువ కలిగిన కరెన్సీ నోట్లను మరింత విస్తృతంగాఅందుబాటులోకి తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం పలు మార్గాలను అన్వేషిస్తోంది.

## ఇళ్లకే పరిమితం అవుతున్న నాణేలు!

తక్కువ విలువ కలిగే కరెన్సీ నోట్ల కొరతకు చెక్ పెట్టేందుకు, అలాగే మన్నికగా ఉంటాయన్న భావనతో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కొన్నేళ్లుగా రూ.10, రూ.20 కాయిన్స్ వైపు మొగ్గు చూపుతోంది. నోట్లకు అలవాటు పడిన జనం ఈ కాయిన్స్‌ను తీసుకుంటున్నా అవి తిరిగి చలామణి వ్యవస్థలోకి రావడం లేదు. చాలావరకు ఇళ్లకే పరిమితం అవుతున్నాయని ఓ బ్యాంక్ ఉన్నతాధికారి సాక్షికి తెలిపారు. కాగా ఈ నేపథ్యంలోనే కేంద్రం ఈ సమస్యపై దృష్టి సారించింది. రూ.10, రూ.20, రూ.50 నోట్లను జారీ చేయడానికి కొత్త రకమైన ఏటీఎంలను అందుబాటులోకి తేవాలని నిర్ణయించింది. డిమాండ్‌ను తీర్చడానికి చిన్న కరెన్సీ నోట్లను పెద్ద ఎత్తున ముద్రించాల్సిందిగా ఆర్‌బీఐని కోరాలని భావిస్తోంది. అలాగే పెద్ద నోట్లను డిపాజిట్ చేస్తే చిన్న నోట్లు, నాణేలను ఇచ్చే హైబ్రిడ్ ఏటీఎంలను కూడా ప్రవేశపెట్టనుంది.

## పరిశీలనలో హైబ్రిడ్ ఏటీఎం పనితీరు

తక్కువ విలువ కలిగిన కరెన్సీ నోట్లను పంపిణీ చేసే నమూనా యంత్రాలను ప్రస్తుతం ముంబైలో పైలట్ ప్రాజెక్టు కింద పరీక్షిస్తున్నారు. ఈ ఏటీఎంలకు ఆమోదముద్ర పడితే వీటిని దేశవ్యాప్తంగా ఉపయోగించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు, మార్కెట్లు, ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాల వంటి జనం ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో వీటిని ఏర్పాటు చేస్తారు. మరోవైపు బ్యాంక్ ఆఫ్ బరోడాకు చెందిన ముంబై శాఖలో హైబ్రిడ్ ఏటీఎం పనితీరును ఆర్‌బీఐ పరిశీలించింది. ముంబై పైలట్ ఫలితాలను సమీక్షించడంతో పాటు ఆర్‌బీఐ అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకున్న తర్వాత ఈ ఏటీఎంలను బ్యాంకుల ద్వారా విస్తృతంగా అందుబాటులోకి తెచ్చే అంశంపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని అధికారవర్గాలుచెబుతున్నాయి.

' ఆర్‌బీఐ గణాంకాల ప్రకారంప్రస్తుతం దేశవ్యాప్తంగాచలామణిలో ఉన్న కరెన్సీలోపరిమాణం పరంగా 41.2% వాటా రూ.500 నోట్లదే. విలువలో 86% వాటాతో ఈ పెద్ద నోటు ఆధిపత్యం చెలాయిస్తోంది.

' రూ.2, రూ.5, రూ.10, రూ.20, రూ.50 నోట్లు మొత్తం కరెన్సీలో పరిమాణం పరంగా 38% వాటాఉంటాయి. విలువలో 3.1% మాత్రమే.

' 2016 నవంబర్ 4 నాటికి చలామణిలో ఉన్న కరెన్సీ విలువ రూ.17.97 లక్షల కోట్లు. కాగా 2026జనవరి 9 నాటికి ఇది రూ.39.27 లక్షల కోట్లకు చేరింది

# చిరకాల ఆకాంక్ష



ఆలోచనకూ, అది సాకారం కావటానికీ మధ్య ఇరవై రెండేళ్ల సుదీర్ఘకాలం పట్టిందంటే కొంత ఆశ్చర్యం కలుగుతుంది. భారత్, యూరోపియన్ యూనియన్(ఈయూ)ల మధ్య మంగళవారం సంతకాలైన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం(ఎఫ్‌టీఏ) వెనక ఇలాంటి ఆశ్చర్య పోయే సంగతులు చాలానే ఉన్నాయి. బహుశా 'నియమాల ఆధారిత' అంతర్జాతీయ క్రమాన్ని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ధ్వంసించటం మొదలెట్టకపోతే ఈ ఎఫ్‌టీఏకు మరికొంత సమయం పట్టేదేమో! ఈయూతో ఒప్పందమంటే ఆర్థిక స్థోమత పుష్కలంగా ఉన్న 27 యూరోప్ దేశాలతో బహువిధ రంగాల్లో ప్రగాఢమైన అనుబంధం ఏర్పడటమే! అందుకే ఈ ఒప్పందాన్ని 'సకల ఒప్పందాలకూ తల్లిలాంటిద'ని చెప్పటంతో పాటు, దీన్ని కేవలం వాణిజ్య ఒప్పందంగా కాక, ఉమ్మడి శ్రేయస్సు కోసం రూపొందించిన 'బ్లూ ప్రింట్'గా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. భారత్, ఈయూలు రెండూ ప్రపంచ జీడీపీలో 25 శాతం, వాణిజ్యంలో మూడోవంతు వాటా కలిగివున్న రెండు ప్రధాన ఆర్థికవ్యవస్థలు. విడిగా చూస్తే మన దేశం ప్రపంచంలో నాలుగో అతి పెద్ద ఆర్థికవ్యవస్థ. కూటమిగా ఈయూ రెండో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ. ఉక్రెయిన్ యుద్ధం వంటి ఆటుపోట్లు... అమెరికా, చైనాల నుంచి తీవ్రమైన పోటీ ఉన్నా ఈయూ ఆర్థిక వ్యవస్థ నిలబడగలుగుతోంది. మన డెయిరీ రంగానికి ఎఫ్‌టీఏలో మినహాయింపు ఇచ్చేందుకు ఈయూ అంగీకరించింది. అయితే చిన్న, మధ్యతరహా సంస్థల ప్రవేశానికీ, సర్వీసుల రంగానికీ మన దేశం వెసులుబాటు నిచ్చింది. కార్ల దిగుమతిపై ఉన్న 110 శాతం సుంకాలు పది శాతానికి పడిపోతాయి. ఎన్నడో 2004లో ఒక ఆలోచనగా బయల్దేరిన ఎఫ్‌టీఏ జాప్యం కావటంలో ఈయూ మొండి వైఖరే ప్రధాన కారణం. అసలు దానిపై చర్చల ప్రారంభానికే మూడేళ్లు పట్టింది. అప్పట్లో ఈయూకు చైనాయే ఇష్టసఖి. అందుకే భారత్‌ను పెద్దగా పట్టించుకున్న పాపాన పోలేదు. కానీ అమెరికాతో మనకు కుదిరిన పౌర అణు ఒప్పందం '123' దాని కళ్లు తెరిపించింది. 2013లో ఎఫ్‌టీఏ కోసం ఈయూ విధించిన షరతులు లీకైనప్పుడు నిరస నలు వెల్లువెత్తాయి. మేధాసంపత్తి హక్కుల పేరిట తన ఫార్మా రంగాన్ని రక్షించుకోవ టానికి ఎఫ్‌టీఏలో ఈయూ పెట్టిన నిబంధన మన ప్రజారోగ్య రంగానికి చేటు తెస్తుందని, జెనెరిక్ మందుల ఉత్పత్తి నిలిచిపోతుందని ఆక్స్‌ఫామ్ వంటి సంస్థలు హెచ్చరించాయి. సాగు రంగంపై అది చూపగల ప్రభావంపైనా భయాందోళనలు వ్యక్తమ య్యాయి. ఇవి గాక అనంతర కాలంలో కశ్మీర్‌కు స్వయంప్రతిపత్తినిచ్చే 370వ అధికరణం రద్దు, పౌరసత్వ సవరణ చట్టం వగైరాలు ఈయూకు అభ్యంతరకరం అనిపించాయి. ఈమధ్య పలు దేశాలతో మనకు ఎఫ్‌టీఏలు కుదిరాయి. ఆస్ట్రేలియా, బ్రిటన్, న్యూజిలాండ్, ఒమన్, మారిషస్, యూఏఈలతోపాటు ఐస్‌ల్యాండ్, లిచెన్‌స్టీన్, నార్వే, స్విట్జర్లాండ్‌లతో కూడిన యూరోపియన్ స్వేచ్ఛా వాణిజ్య సంఘం(ఈఎఫ్‌టీఏ)తో సైతం ఎఫ్‌టీఏలపై సంతకాలు చేసింది. ఈయూతో సంబంధంలేని కూటమి ఈఎఫ్‌టీఏ. ఉభయపక్షాల ద్వైపాక్షిక వాణిజ్యం విలువ నిరుడు మార్చి ఆఖరునాటికి 13,600 కోట్ల డాలర్లు. ఈయూ సరుకుల ఎగుమతుల జాబితాలో భారత్‌ది అగ్రస్థానం. అయితే తాజా ఎఫ్‌టీఏ అమల్లోకి రావటానికి కొన్ని అవరోధాలున్నాయి. ఈ నెల 1 నుంచి కార్బన్ బోర్డర్ అడ్జెస్ట్‌మెంట్ మెకానిజం(సీబీఏఎం) పేరిట ఈయూ అమల్లోకి తెచ్చిన 'పర్యా వరణ పన్ను' ప్రధాన అవరోధం. ఉక్కు, సిమెంట్, అల్యూమినియం, ఎరువుల వంటివి చవగ్గా ఉత్పత్తి చేయటానికి కర్బన ఉద్గారాల ముప్పును భారత్ పట్టించుకోవటం లేదని, అందుకే ఇది అవసరమని ఈయూ వాదన. దీన్ని మన దేశం ఖండిస్తోంది. కేవలం తమ ఉత్పత్తుల్ని రక్షించుకోవటానికి ఇదొక సాకు మాత్రమేనన్నది మన వాదన. సీబీఏఎం నుంచి భారత్‌కు మినహాయింపు ఇస్తుందా, అసలు దాని అమలునే ఈయూ వాయిదా వేస్తుందా అన్నది చూడాలి. ఇవిగాక ఆరోగ్యం, భద్రత ప్రమాణాలు... కార్మిక హక్కులు, పర్యావరణ పరిరక్షణ, లింగ సమానత్వం వంటివి కూడా ఉన్నాయి. కానీ ట్రంప్ దూకుడు నుంచి కాపాడుకోవాలంటే ఇలాంటి సాకులు వదులుకోక తప్పదు. మొత్తానికి 27 యూరోప్ దేశాల చట్టసభలతోపాటు ఈయూ పార్లమెంటు, మన పార్లమెంట్ ధ్రువీకరించాక ఎఫ్‌టీఏ అమలు మొదలవుతుంది. దానికెంత కాలం పడుతుందో చూడాలి.

# వివక్ష వద్దంటే ఆందోళనా!




ఉన్నత విద్యాసంస్థల్లో కుల వివక్ష అంతం కావటానికీ, సమానత్వం సిద్ధించటానికీ అనుసరించాల్సిన విధానాలను సూచిస్తూ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) విడుదల చేసిన మార్గదర్శకాలను నిరసిస్తూ ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, ఢిల్లీల్లో విద్యార్థుల ఆందోళనలు సాగుతున్నాయి. ఉత్తరప్రదేశ్‌లో బరేలీ మేజిస్ట్రేట్ అలంకార్ అగ్నిహోత్రి కొలువుకు రాజీనామా చేయగా, దాన్ని నిరాకరించిన ప్రభుత్వం ఆయనను సస్పెండ్ చేసింది. బీజేపీ నాయకులు ఒకరిద్దరు యూజీసీ తీరును నిరసిస్తూ పార్టీకి రాజీనామా చేశారు. విద్యార్థుల ఆందోళనకు ఆధిపత్య కుల సంఘాలు మద్దతు పలుకుతున్నాయి. కేంద్ర విద్యామంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని యూజీసీ (ఖ+జ) ఇటువంటి మార్గదర్శకాలు జారీచేయటాన్ని బీజేపీలోని ఆధిపత్య కులాల నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. పైగా ఎస్సీ, ఎస్టీలతోపాటు ఓబీసీ వర్గాలను సైతం ఈ పరిధిలోకి తీసుకురావటం వారికి ఆగ్రహం కలిగిస్తోంది. స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని దశాబ్దాలవుతున్నా కులాన్ని అంతం చేయటం సంగతలా ఉంచి, కుల వివక్షను రూపుమాపేందుకు జరిగే ప్రయత్నాలకు సైతం వ్యతిరేకత ఎదురు కావటం వర్తమాన స్థితిగతులకు అద్దం పడుతుంది. వివక్ష ఎంతగా బాధిస్తుందో, పర్యవసానాలెలా ఉంటాయో దాన్ని అనుభవించేవారికి తప్ప అన్యులకు తెలిసే అవకాశం లేదు. అందుకే కుల వివక్షయినా, లింగ వివక్షయినా అవేమంత పెద్ద విషయాలు కాదన్నట్టు వాదించేవారు కనబడతారు. చదువు సంస్కారాన్ని నేర్పుతుందనీ, జ్ఞానం పరిధి విస్తరించేకొద్దీ అందరూ కుల, మతాల పరిమితులు అధిగమిస్తారనీ సంస్కర్తలు ఆశించారు. విజ్ఞాన కేంద్రాలుగా భాసిల్లవలసిన ఉన్నత విద్యాసంస్థల్లో కులవివక్ష రూపుమాపటం సంగతలా ఉంచి, దాన్ని ప్రోత్సహించే ధోరణులు కనబడటం చేదు నిజం. యూజీసీ విడుదల చేసిన గణాంకాల ప్రకారమే ఇటీవలి కాలంలో క్యాంపస్‌లలో కుల వివక్ష పెరిగింది. మొత్తంగా అయిదేళ్లలో 704 విశ్వవిద్యాలయాల నుంచి, 1,553 కళాశాలల నుంచి 1,160 ఫిర్యాదులు అందాయి. మొత్తంగా అంతక్రితం సంవత్సరాలతో పోలిస్తే అయిదేళ్లలో ఇలాంటి ఫిర్యాదుల శాతం 118.4 శాతం పెరిగింది. విద్యాసంస్థలు మాత్రమే కాదు, ఉద్యోగాలు, ప్రమోషన్ల విషయంలో అన్యాయం జరుగుతోందని ఓబీసీ ఉద్యోగ సంఘాలు ఆరోపించటం కనబడుతూనే ఉంది. పరిస్థితి ఇలా ఉన్నప్పుడు కుల వివక్ష అవాస్తవమని వాదించటం ఆత్మవంచన. యూజీసీ తనకు తానుగా ఈ మార్గదర్శకాలు రూపొందించలేదు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో 2016 జనవరిలో ఆత్మహత్య చేసుకున్న యువ దళిత విద్యార్థి రోహిత్ వేముల తల్లి రాధిక, 2019లో ముంబైలో పీజీ చేస్తూ ప్రాణం తీసుకున్న డాక్టర్ పాయల్ తాడ్వీ అనే ఆదివాసీ యువతి తల్లి అబేదా దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలతో ఇవి వెలువడ్డాయి. వాస్తవానికి 2012లోనే ఇలాంటివి రూపొందినా, అవి సలహాపూర్వకమైనవి మాత్రమే! ఉల్లంఘనలకు ఎటువంటి చర్యలుండాలో అందులో లేదు. వివక్ష, వేధింపులకు దీటుగా శిక్ష ఉండాలని ఆ తల్లులిద్దరూ పిటిషన్‌లో అభ్యర్థించారు. తాజా మార్గదర్శకాలు పాటించని సంస్థలను యూజీసీ ప్రోగ్రాంల నుంచి దూరం పెట్టడం, కేంద్ర గ్రాంట్లు నిలిపేయటం వంటి చర్యలున్నాయి. ఫిర్యాదుల విషయంలో ఎలా వ్యవహరించాలో నిర్దేశించారు. వివిధ స్థాయుల్లో కమిటీల ఏర్పాటును సూచించారు. ఫిర్యాదులపై వెనువెంటనే దర్యాప్తు చేయటం తప్పనిసరి చేశారు. ఈ మార్గదర్శకాల వల్ల జనరల్ క్యాటగిరీ విద్యార్థులు వేధింపులకు గురవుతారన్నది ఆందోళన చేస్తున్నవారి వాదన. బహుశా దీన్ని దృష్టిలో పెట్టుకునే కావొచ్చు... ఆర్థికంగా బలహీన వర్గాలకూ, అంగవైకల్యం ఉన్నవారికీ కూడా వివక్ష, వేధింపుల నుంచి రక్షణ కల్పించారు. ఈ మార్గదర్శకాలపై ఉన్న అపోహల్ని తొలగిస్తామనీ, ఇవి దుర్వినియోగమయ్యే అవకాశమే లేదనీ కేంద్రం చెబుతోంది. ఏదేమైనా కుల, మత, లింగ వివక్షలు ఉండరాదంటున్న రాజ్యాంగ అధికరణం 15కు ఈ మార్గదర్శకాలు అనుగుణంగానే ఉన్నాయి. వివక్ష, దాని ఆధారంగా వేధింపులు కళ్లెదుట కనబడుతుండగా ఇలాంటి నిబంధనల్ని వ్యతిరేకించటం, దుర్వినియోగమవుతుందన్న సాకు చెప్పటం ధర్మం కాదు. ఆచరణలో లోటుపాట్లుంటే చక్కదిద్దటానికి ఎప్పుడూ అవకాశం ఉంటుంది.

# నాలుగోది చేజారె...

## వైజాగ్ టి20లో భారత్ పరాజయం
## 50 పరుగులతో న్యూజిలాండ్ గెలుపు
## శివమ్ దూబే మెరుపులు వృథా
## తిరువనంతపురంలో శనివారం చివరి టి20

టి20 సిరీస్‌లో వరుసగా మూడు అద్భుత ప్రదర్శనల తర్వాత భారత జట్టు విశాఖ తీరంలో న్యూజిలాండ్ ముందు తలవంచింది. 216 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో తొలి బంతికే అభిషేక్ శర్మ అవుట్‌తో మొదలైన ఇన్నింగ్స్ చివరకు ఓటమితో ముగిసింది. 15 బంతుల అర్థ సెంచరీతో శివమ్ దూబే పోరాడినా... దురదృష్టవశాత్తూ అతని నిష్క్రమణతో ఓటమి ఖాయమైంది. సీఫెర్ట్, కాన్వే, సాంట్నర్‌ల మెరుగైన ప్రదర్శనతో ఎట్టకేలకు సిరీస్‌లో తొలి గెలుపుతో కివీస్‌కు కాస్త ఊరట దక్కింది.

విశాఖపట్నం: న్యూజిలాండ్‌తో టి20 సిరీస్‌లో టీమిండియాకు తొలి పరాజయం ఎదురైంది. సిరీస్ గెలుచుకున్న తర్వాత బుధవారం డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి ఏసీఏ--వీడీసీఏ స్టేడియంలో జరిగిన నాలుగో మ్యాచ్‌లో కివీస్ 50 పరుగుల తేడాతో భారత్‌పై ఘన విజయం సాధించింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 215 పరుగులు చేసింది. టిమ్ సీఫెర్ట్ (36 బంతుల్లో 62; 7 ఫోర్లు, 3 సిక్స్‌లు), డెవాన్ కాన్వే (23 బంతుల్లో 44; 4 ఫోర్లు, 3 సిక్స్‌లు) తొలి వికెట్‌కు 50 బంతుల్లోనే 100 పరుగులు జోడించగా... చివర్లో డరైల్ మిచెల్ (18 బంతుల్లో 39 నాటౌట్; 2 ఫోర్లు, 3 సిక్స్‌లు) ధాటిని ప్రదర్శించాడు. అనంతరం భారత్ 18.4 ఓవర్లలో 165 పరుగులకు ఆలౌటైంది. శివమ్ దూబే (23 బంతుల్లో 65; 3 ఫోర్లు, 7 సిక్స్‌లు) హాఫ్ సెంచరీతో చెలరేగాడు. రింకూ సింగ్ (39; 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించాడు. సిరీస్‌లో భారత్ 3--1తో ఆధిక్యంలో ఉండగా, చివరి పోరు శనివారం తిరువనంతపురంలో జరుగుతుంది.

### ఓపెనర్ల దూకుడు...

అర్ష్ దీప్ వేసిన తొలి ఓవర్లో వరుసగా మూడు ఫోర్లు కొట్టి కివీస్ ఇన్నింగ్స్‌ను జోరుగా మొదలు పెట్టిన సీఫెర్ట్... హర్షిత్ వేసిన తర్వాతి ఓవర్లో సిక్స్, ఫోర్ బాదాడు. అతడి మరుసటి ఓవర్లో కూడా ఓపెనర్లిద్దరు కలిసి 15 పరుగులు రాబట్టగా... రవి బిష్ణోయ్ తొలి ఓవర్లో కాన్వే 2 ఫోర్లు, సిక్స్ కొట్టడంతో పవర్‌ప్లే ముగిసేసరికి స్కోరు 71 పరుగులకు చేరింది. 25 బంతుల్లో సీఫెర్ట్ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అయితే శతక భాగస్వామ్యం తర్వాత కివీస్ 35 బంతుల వ్యవధిలో 37 పరుగులు మాత్రమే చేసి నాలుగు వికెట్లు చేజార్చుకుంది. గ్లెన్ ఫిలిప్స్ (16 బంతుల్లో 24; 3 ఫోర్లు, 1 సిక్స్) కొంత దూకుడుగా ఆడగా, చివరి 3 ఓవర్లలో 47 పరుగులు రాబట్టి న్యూజిలాండ్ మెరుగైన స్కోరును అందుకుంది. బుమ్రా వేసిన 19వ ఓవర్లో మిచెల్, హెన్రీ (6 నాటౌట్) కలిసి 2 ఫోర్లు, సిక్స్ సహా మొత్తం 19 పరుగులు సాధించారు.



### దూబే సిక్సర్ల జోరు...

భారీ లక్ష్య ఛేదనలో అభిషేక్ శర్మ (0) ఇన్నింగ్స్ తొలి బంతికే వెనుదిరగ్గా... కెపట?టన్ సూర్యకుమార్ యాదవ్ (8) కూడా విఫలమయ్యాడు. సామ్సన్ (15 బంతుల్లో 24; 3 ఫోర్లు, 1 సిక్స్) కూడా భారీ స్కోరు చేయడంలో మళ్లీ విఫలం కాగా, హార్దిక్ పాండ్యా (2) ప్రభావం చూపలేదు. వరుసగా రెండు సిక్సర్లతో తన స్కోరును మొదలు పెట్టిన రింకూ ఆ తర్వాతా కొన్ని చక్కటి షాట్లు ఆడాడు. రింకూ అవుటైన తర్వాత దూబే మెరుపు షాట్లతో జట్టు విజయంపై ఆశలు రేపాడు. తొలి బంతికే సిక్స్‌తో ఖాతా తెరిచిన దూబే... సోధి ఓవర్లో వరుసగా 2, 4, (వైడ్), 6, 4, 6, 6 బాదడంతో మొత్తం 29 పరుగులు లభించాయి. డఫీ వేసిన తర్వాతి ఓవర్లో కూడా అతను మరో 2 సిక్స్‌లు కొట్టి 15 బంతుల్లోనే అర్ధ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. అయితే దురదృష్టవశాత్తూ అతను రనౌటయ్యాడు. 31 బంతుల్లో 71 పరుగులు చేయాల్సిన స్థితిలో హర్షిత్ కొట్టిన షాట్ బౌలర్ హెన్రీ చేతికి తగిలి నాన్‌స్ట్రయికింగ్ ఎండ్‌లో స్టంప్స్‌కు తగిలింది. దాంతో దూబే అవుట్ కావడంతో పాటు భారత్ గెలుపు ఆశలు ముగిశాయి. 4 రెండేళ్ల క్రితం టి20 ప్రపంచకప్ సాధించిన తర్వాత భారత జట్టు 40 అంతర్జాతీయ టి20 మ్యాచ్‌లు ఆడింది. కేవలం నాలుగుసార్లు మాత్రమే టీమిండియా ఆలౌటైంది. భారత్‌ను ఆలౌట్ చేసిన జట్లలో జింబాబ్వే, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ ఉన్నాయి. 2 అంతర్జాతీయ టి20ల్లో 'గోల్డెన్ డక్'గా వెనుదిరగడం అభిషేక్ శర్మకిది రెండోసారి. ఈ భారత క్రికెటర్ల జాబితాలో రోహిత్ శర్మ (3 సార్లు) తొలి స్థానంలో ఉన్నాడు. కేఎల్ రాహుల్, సంజు సామ్సన్, అభిషేక్ శర్మ (2 సార్లు చొప్పున) ఉమ్మడిగా రెండో స్థానంలో ఉన్నారు. 3 అంతర్జాతీయ టి20ల్లో వేగవంతమైన అర్ధ సెంచరీ చేసిన మూడో భారతీయ బ్యాటర్‌గా శివమ్ దూబే (15 బంతుల్లో) నిలిచాడు. తొలి రెండు స్థానాల్లో యువరాజ్ సింగ్ (12 బంతుల్లో), అభిషేక్ శర్మ (14 బంతుల్లో) ఉన్నారు. 4 రింకూ సింగ్ ఈ మ్యాచ్‌లో ఫీల్డర్‌గా 4 క్యాచ్‌లు అందుకొని భారత్ తరపున అత్యధిక క్యాచ్‌లు పట్టిన అజింక్య రహానే రికార్డు (4)ను సమం చేశాడు.

### స్కోరు వివరాలు

న్యూజిలాండ్ ఇన్నింగ్స్: కాన్వే (సి) రింకూ (బి) కుల్దీప్ 44; సీఫెర్ట్ (సి) రింకూ (బి) అర్ష్ దీప్ 62; రచిన్ (సి అండ్ బి) బుమ్రా 2; ఫిలిప్స్ (సి) రింకూ (బి) కుల్దీప్ 24; చాప్‌మన్ (సి) హర్షిత్ (బి) బిష్ణోయ్ 9; మిచెల్ (నాటౌట్) 39; సాంట్నర్ (రనౌట్) 11; ఫోక్స్ (సి) రింకూ (బి) అర్ష్ దీప్ 13; హెన్రీ (నాటౌట్) 6; ఎక్స్‌ట్రాలు 5; మొత్తం (20 ఓవర్లలో 7 వికెట్లకు) 215. వికెట్ల పతనం: 1-100, 2-103, 3-126, 4-137, 5-152, 6-163, 7-182. బౌలింగ్: అర్ష్ దీప్ 4-0-33-2, హర్షిత్ 4-0-54-0, బుమ్రా 4-0-38-1, రవి బిష్ణోయ్ 4-0-49-1, కుల్దీప్ యాదవ్ 4-0-39-2.

భారత్ ఇన్నింగ్స్: అభిషేక్ శర్మ (సి) కాన్వే (బి) హెన్రీ 0; సామ్సన్ (బి) సాంట్నర్ 24; సూర్యకుమార్ (సి అండ్ బి) డఫీ 8; రింకూ (ఎల్బీ) (బి) ఫోక్స్ 39; పాండ్యా (సి) ఫోక్స్ (బి) సాంట్నర్ 2; దూబే (రనౌట్) 65; హర్షిత్ (సి) రచిన్ (బి) సోధి 9; రవి బిష్ణోయ్ (నాటౌట్) 10; అర్ష్ దీప్ (సి) సాంట్నర్ (బి) సోధి 0; బుమ్రా (సి) సోధి (బి) సాంట్నర్ 4; కుల్దీప్ (సి) సీఫెర్ట్ (బి) డఫీ 1; ఎక్స్‌ట్రాలు 3; మొత్తం (18.4 ఓవర్లలో ఆలౌట్) 165. వికెట్ల పతనం: 1-0, 2-9, 3-55, 4-63, 5-82, 6-145, 7-157, 8-157, 9-162, 10-165. బౌలింగ్: హెన్రీ 3-0-24-1, డఫీ 3.4-0- 33-2, ఫోక్స్ 3-0-29-1, సోధి 4-0-46-2, సాంట్నర్ 4-0-26-3, ఫిలిప్స్ 1-0-7-0.

# నాకౌట్ బెర్త్ లక్ష్యంగా...

## నాగాలాండ్‌తో ఆంధ్ర చివరి మ్యాచ్
## గెలిస్తే నేరుగా రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్‌కు అర్హత

న్యూఢిల్లీ: దేశవాళీ ప్రతిష్టాత్మక టోర్నమెంట్ రంజీ ట్రోఫీలో చివరి దశ పోటీలకు రంగం సిద్ధమైంది. నాకౌట్ దశకు ముందు జరగనున్న చివరి గ్రూప్ మ్యాచ్‌లు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. గ్రూప్ 'ఎ'లో నాగాలాండ్ జట్టుతో ఆంధ్ర తలపడనుంది. గత నాలుగు మ్యాచ్‌ల్లోనూ విజయాలు సాధించి ఫుల్ జోష్‌లో ఉన్న రికీ భుయ్ సారథ్యంలోని ఆంధ్ర జట్టు... ఈ మ్యాచ్‌లో గెలిస్తే నేరుగా నాకౌట్ దశకు అర్హత సాధించనుంది. నాగాలాండ్‌లోని సోవిమా వేదికగా జరగనున్న ఈ మ్యాచ్‌లో సమష్టి ప్రదర్శనతో సత్తా చాటాలని ఆంధ్ర జట్టు భావిస్తోంది. గత మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ విదర్భపై చక్కటి విజయం సాధించిన ఆంధ్ర జట్టు ప్రస్తుతం 28 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. జార్ఖండ్, విదర్భ చెరో 25 పాయింట్లతో వరుసగా రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి. కెప్టెన్ రికీ భుయ్‌తో పాటు శ్రీకర్ భరత్, షేక్ రషీద్, టీమిండియా పేస్ ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి, అభిషేక్ రెడ్డి, కరణ్ షిండేలతో ఆంధ్ర జట్టు బ్యాటింగ్‌లో పటిష్టంగా ఉంది. ఈ సీజన్‌లో ఏ ఒక్కరి ప్రతిభ మీదో ఆధారపడకుండా... ఆంధ్ర జట్టు సమష్టి ప్రదర్శనతో సత్తా చాటింది. ఈ మ్యాచ్‌లోనూ అదే మంత్రం జపించాలని చూస్తోంది. బౌలింగ్‌లో విజయ్, సాయితేజ, సౌరభ్ కుమార్, కేవీఎన్ రాజు, శశికాంత్ కీలకం కానున్నారు. మరోవైపు తాజా సీజన్‌లో ఆడిన ఆరు మ్యాచ్‌ల్లో ఆరింట ఓడి... ఒక మ్యాచ్ 'డ్రా' చేసుకొని ఒకే పాయింట్‌తో పట్టిక అట్టడుగున ఉన్న నాగాలాండ్ జట్టు... ఆంధ్ర టీమ్‌కు ఏమేరకు పోటీనిస్తుందో చూడాలి.



### ఛత్తీస్‌గఢ్‌తో హైదరాబాద్ 'ఢీ'

మరోవైపు గ్రూప్ 'డి'లో పడుతూ లేస్తూ సాగుతున్న హైదరాబాద్ జట్టు తమ చివరి మ్యాచ్‌లో ఛత్తీస్‌గఢ్‌తో తలపడనుంది. సికింద్రాబాద్‌లోని జింఖానా మైదానంలో ఈ మ్యాచ్ జరుగుతుంది. 13 పాయింట్లతో ఐదో స్థానంలో ఉన్న హైదరాబాద్ నాకౌట్‌కు దూరమైంది. రెగ్యులర్ కెప్టెన్ తిలక్ వర్మ అందుబాటులో లేకపోగా... టీమిండియా పేసర్ మొహమ్మద్ సిరాజ్ జట్టుకు సారథ్యం వహిస్తున్నాడు. బ్యాటింగ్‌లో అభిరత్ రెడ్డి, అమన్ రావు, రాహుల్ సింగ్, హిమతేజ, రాహుల్ రాధేశ్, రోహిత్ రాయుడు, నితీశ్ రెడ్డి చామా మిలింద్ కలిసికట్టుగా రాణించాల్సిన అవసరముంది. బౌలింగ్ సిరాజ్‌తో పాటు రక్షణ్ రెడ్డి, నితిన్ సాయి యాదవ్ కీలకం కానున్నారు. ఇతర కీలక మ్యాచ్‌ల్లో ఒడిశాతో జార్ఖండ్... ఉత్తరప్రదేశ్‌తో విదర్భ... బరోడాతో తమిళనాడు... మధ్యప్రదేశ్‌తో మహారాష్ట్ర... పంజాబ్‌తో కర్ణాటక... ముంబైతో ఢిల్లీ తలపడనున్నాయి.

# శివాలెత్తిన శివమ్ దూబే..
# రోహిత్ శర్మ రికార్డు సమం




వైజాగ్ వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన నాలుగో టీ20లో టీమిండియా ఓటమి పాలైనప్పటికి.. ఆల్‌రౌండర్ శివమ్ దూబే మాత్రం తన అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. 216 పరుగుల భారీ లక్ష్య చేధనలో భారత జట్టుకు ఆరంభం నుంచే కష్టాలు ఎదురయ్యాయి. మెన్ ఇన్ బ్లూ 60 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ సమయంలో క్రీజులోకి వచ్చిన శివమ్ దూబే ప్రత్యర్థి బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. ఓవైపు క్రమం తప్పకొండా వికెట్లు పడుతున్నప్పటికి ఈ ముంబై స్టార్ మాత్రం తన విధ్వంసకర బ్యాటింగ్‌ను కొనసాగించాడు. భారత ఇన్నింగ్స్ 12వ ఓవర్ వేసిన స్పిన్నర్ ఇష్ సోధీకి దూబే చుక్కలు చూపించాడు. ఆ ఓవర్‌లో దూబే ఏకంగా 28 పరుగులు పిండుకున్నాడు. తొలి బంతికి రెండు పరుగులు తీసిన దూబే.. ఆ తర్వాత వరుసగా 4,6,4,6,6 బాదాడు. ఈ క్రమంలో ఒకే అత్యధిక పరుగులు సాధించిన మూడో భారత బ్యాటర్‌గా రోహిత్ శర్మ రికార్డును దూబే సమం చేశాడు. ఈ జాబితాలో యువరాజ్ సింగ్(36), సంజూ శాంసన్(30) తొలి రెండు స్థానాల్లో ఉన్నాడు. అయితే ఓ దశలో మ్యాచ్‌ను గెలిపించేలా కన్పించిన దూబే.. దురదృష్టవశాత్తు రనౌట్‌గా వెనుదిరిగాడు. మొత్తంగా కేవలం 23 బంతుల్లో మాత్రమే ఎదుర్కొన్న దూబే 7 ఫోర్లు, 3 సిక్స్‌లతో 65 పరుగులు చేశాడు. దూబేతో పాటు రింకూ సింగ్(39) రాణించాడు. మిగితా ప్లేయర్లంతా దారుణంగా విఫలమయ్యారు. కాగా ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను భారత్ ఇప్పటికే 3-1 తేడాతో సొంతం చేసుకుంది.

# అందుకే రిటైర్మెంట్ ప్రకటించాను
# యువీ షాకింగ్ కామెంట్స్

టీమిండియా అత్యుత్తమ క్రికెటర్లలో యువరాజ్ సింగ్ ఒకడు. ముఖ్యంగా పరిమిత ఓవర్ల క్రికెట్‌లో అతడు అందించిన సేవలు మరువలేనివి. టీ20 ప్రపంచకప్- 2007, 2011లో వన్డే వరల్డ్‌కప్ టైటిళ్లను భారత్ గెలవడంలో ఈ ఆల్‌రౌండర్‌ది కీలక పాత్ర. ఇక 2007 ప్రపంచకప్ టోర్నీలో ఇంగ్లండ్‌తో మ్యాచ్‌లో 12 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించి యువీ ?బజతీుయ ాఱఅస్త్రష్ట్ర) తన పేరిట అరుదైన రికార్డు నెలకొల్పాడు. వన్డే వరల్డ్‌కప్-2011లో 362 పరుగులు చేయడంతో పాటు 15 వికెట్లు కూల్చి సత్తా చాటాడు. తద్వారా 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్' అవార్డు అందుకున్నాడు.

### క్యాన్సర్ బారిన పడి..

అయితే, యువీ జీవితం నల్లేరు మీద నడకేమీకాదు. చిన్ననాడు తండ్రి యోగ్‌రాజ్ సింగ్ శిక్షణలో ఎన్నో కష్టాలు అనుభవించిన యువీ.. ఆ తర్వాత తల్లిదండ్రులు విడిపోగా.. తల్లి సమక్షంలో ఉన్నాడు. అవరోధాలను అధిగమించి క్రికెటర్‌గా ఉన్నత శిఖరాలకు చేరిన వేళ క్యాన్సర్ మహమ్మారి బారినపడ్డాడు. వన్డే వరల్డ్‌కప్ గెలిచిన తర్వాత అతడికి క్యాన్సర్ ఉన్నట్లు తేలింది.

### పడిలేచిన కెరటం

ఛాతిలో నొప్పి, రక్తపు వాంతులు తదితర లక్షణాలతో ఆస్పత్రికి వెళ్లిన యువీకి.. ఊపిరి తిత్తులు, గుండె మధ్య భాగంలో ట్యూమర్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఈ క్రమంలో అమెరికాకు వెళ్లి చికిత్స తీసుకున్న యువరాజ్ సింగ్. కీమోథెరపీ చేయించుకున్నాడు. క్రమక్రమంగా కోలుకుని 2012 సెప్టెంబరులో క్రికెటర్‌గా రీఎంట్రీ ఇచ్చాడు. ఆ తర్వాత టీమిండియా తరపున 2014, 2016 టీ20 ప్రపంచకప్ టోర్నీల్లో పాల్గొన్న యువీ.. 2017 చాంపియన్స్ ట్రోఫీలోనూ భాగమయ్యాడు. అయితే, వరుస వైఫల్యాలతో ఇబ్బంది పడ్డ యువీ 2019లో అధికారికంగా రిటైర్మెంట్ ప్రకటించాడు. ఈ నేపథ్యంలో తన కుమారుడిని అప్పటి కెప్టెన్లు మహేంద్ర సింగ్ ధోని, విరాట్ కోహ్లి తొక్కేసారంటూ యోగ్‌రాజ్ సింగ్ గతంలో ఎన్నోసార్లు ఆరోపణలు చేశాడు. తాజాగా తన రిటైర్మెంట్ గురించి స్పందిస్తూ యువరాజ్ సింగ్ సైతం పరోక్షంగా తండ్రి వ్యాఖ్యలకు మద్దతు పలికినట్లు సంకేతాలు ఇచ్చాడు. భారత టెన్నిస్ దిగ్గజం సానియా మీర్జా యూట్యూబ్ షోలో మాట్లాడుతూ..

### గౌరవం దక్కడం లేదనే భావన

"కెరీర్ భారంగా మారిపోయింది. నా ఆటను ఆస్వాదించలేకపోతున్నాని అప్పుడు స్పష్టంగా తెలిసింది. నా ఆటకు.. రిటైర్మెంట్‌కు నడుమ సన్నని గీత. అసలు ఆటను ఆస్వాదించలేనపుడు ఆడటం ఎందుకన్న ప్రశ్న. నాకెవరూ మద్దతుగా లేరనిపించింది. నాకు గౌరవం దక్కడం లేదనే భావన కలిగింది. నాలో సత్తా లేకున్నా ఆడటం ఎందుకనే ప్రశ్న తలెత్తింది. ఆట నాకెంతో ఇచ్చింది. అందుకు ప్రతిగా నేనూ అత్యుత్తమ ప్రదర్శనలు ఇచ్చాను.

### ఇంకా నేనేమీ నిరూపించుకోవాలి?

మరి అలాంటి ఆటను నేనెందుకు ఆస్వాదించలేకపోతున్నానని బాధగా అనిపించింది. నేను ఆడాల్సిన అవసరం ఇక లేదనిపించింది. ఇంకా నేనేమీ నిరూపించుకోవాలి? శారీరకంగా, మానసికంగా ఇంతకంటే నేను ఏమీ చేయలేను. ఏదో తెలియని బాధ. కాబట్టి ఆటను ఇక ఆపివేయాలనే నిర్ణయానికి వచ్చాను. ఎప్పుడైతే ఇక ఆడకూడదని నిర్ణయించుకున్నానో.. అప్పుడే మళ్లీ నన్ను నేను.. అసలైన నన్ను చేరుకోగలిగాను" అంటూ తాను పడిన మానసిక వేదన, ఒత్తిడిని గుర్తు చేసుకుంటూ యువీ ఒకింత ఉద్వేగానికి లోనయ్యాడు.

